గురువారం 10 ఆగస్టు 2023

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

నాపై హత్యాయత్నం చేసి... తిరిగి నాపైనే హత్యాయత్నం కేసు పెట్టారు. ఇదెక్కడి దుర్మార్గమో నాకు అర్థం కావట్లేదు. ఎన్ఎస్‌జి, మీడియా, ప్రజల సాక్షిగా నాపై దాడి జరిగింది. ఘటనాస్థలిలో లేని వారిపైనా కేసులు నమోదు చేశారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన పోలీసులు సైతం అమానుషంగా వ్యవహరించారు. దాటి ఘటనపై సమగ్ర విచారణ చేయాలి. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం పాదయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2391.6 కి.మీ.**

9-8-2023 నడిచిన దూరం: **17.9 కి.మీ.**

## నన్ను చంపాలని ప్రయత్నం చేసి..

# నాపైనే హత్యాయత్నం కేసా?

- మంత్రి పెద్దిరెడ్డి స్క్రిప్ట్ ప్రకారమే నాపై హత్యాయత్నం
- నాపై దాడి జరుగుతుంటే ఎన్.ఎస్.జీ కాపాడింది నిజం కాదా?
- జగన్ అధికారం పిచ్చోడి చేతిలో రాయిలా మారింది
- నన్ను కట్టడి చేసి దొంగ ఓట్లతో గెలవాలనే కుట్ర
- అందర్నీ చంపేసి రాష్ట్రాన్ని శ్మశానం చేస్తారా?
- భయపడను.. ప్రజలకోసం పోరాటం కొనసాగిస్తా
- అంగళ్లు, పుంగనూరు వద్ద తనపై జరిగిన దాడుల క్రమాన్ని వివరించిన చంద్రబాబు
- సీబీఐ విచారణకు డిమాండ్



అంగళ్లలో చంద్రబాబుపై వైసీపీ మూకల దాడి సమయంలో బుల్లెట్ ప్రూఫ్ షీల్డ్‌లతో రక్షణగా నిలిచిన ఎన్ఎస్‌జీ సిబ్బంది

సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి యాత్ర ఉమ్మడి చిత్తూరు జిల్లాలోకి ప్రవేశించినప్పుడు గత శుక్ర వారం నాడు తనపై జరిగిన దాడులు, హత్యాప్రయత్నానికి సంబంధించిన ఘటనలను తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిన్న విజయనగరంలో విలేకరుల సమావేశంలో, ఆ ఘటనల తాలూకా వీడియోల ఆధారంతో పూసగుచ్చినట్టు వివరించారు.

మంత్రి పెద్దిరెడ్డి స్క్రిప్ట్ ప్రకారం అంగళ్లు, పుంగనూరు బైపాస్ వద్ద తనపై దాడులు, హత్యాయత్నం జరిగితే నిన్న తనపై రెండు ఎఫ్.ఐ.ఆర్ లు రిజిస్టర్ చేయడంపై స్పందిస్తూ, ఈ కుట్ర కారణాలను చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్‌రెడ్డి సాగునీటి ప్రాజెక్టులను నాశనంచేసిన తీరుని వివరించేందుకు 2,500 కిలోమీటర్ల మేరకు తనయాత్ర జరుగుతున్నప్పుడు... ఇందులో భాగంగా కాంట్రాక్టర్ మంత్రి పెద్దిరెడ్డి దోపిడీని వెల్లడించినందున తనపై దాడులకు తల పడ్డారని ఆయన తెలిపారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో జరుగుతు న్న నేరాలు ఘోరాల్లో పోలీసుల్ని భాగస్తుల్ని చేస్తోందని దుయ్యబట్టారు.

- మిగతా 2లో..

### మంత్రి పెద్దిరెడ్డి సోదరుల కుట్ర

గాలేరు-నగరి కాలువ నుంచి హంద్రీనీవా కాలువకు సమాంతరంగా కాలువతవ్వే పనిని మంత్రి రామచంద్రారెడ్డికి చెందిన పీ.ఎల్.ఆర్ కంపెనీకి అప్పగించారు. వారుతీసుకున్న కాంట్రాక్ట్ తాలూకా పనుల్ని పరిశీలించడానికి వెళ్లినప్పుడు స్థానిక రైతులు నాకు ఫిర్యాదుచేశారు. ఆర్ అండ్ ఆర్ ఇవ్వకుండా, ల్యాండ్ అక్విజేషన్ చేయకుండా, అధికారులు.. పోలీసుల సాయంతో మా భూములు లాక్కున్నారని చెప్పారు. వారికి ధైర్యం చెప్పి, తిరిగి నేను వస్తుండగా అంగళ్లలో అప్పటికే కాపుకాచి ఉన్న వైసీపీ మూకలు, నన్ను ముందుకు వెళ్లనీయకుండా అడ్డగించి, నాపై హత్యా ప్రయత్నానికి ఒడిగట్టారు. మా సీ.ఎస్.వో అప్పటికే జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి సమాచారం అందించినా పోలీసులు నా రక్షణకు తగు చర్యలు చేపట్టలేదని చంద్రబాబు తెలిపారు.

## డేట్ మారుతుంది కానీ పోలవరం ఫేట్ మారటం లేదు



7

- కాంబాబుకు శృంగారంపై ఉన్న శ్రద్ధ ప్రాజెక్టులపై లేదు
- చిరంజీవి నిజం మాట్లాడితే వైసీపీ గ్యాంగ్‌కు కోపం
- విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు టీడీపీ సంపూర్ణ మద్దతు
- నోటిదూల కాంబాబుకు పగలు వాగుడు... రాత్రి గోకుడు
- మండలానికో బ్రోకర్‌ను పెట్టి అడ్డగోలుగా దోచేస్తున్నాడు
- చౌటపాపాయపాలెం బహిరంగసభలో నారా లోకేష్

**లోపలి పేజీల్లో..**

ఉత్తరాంధ్రపై నాకు ప్రత్యేక ప్రేమ : చంద్రబాబు — 4

అమరావతి, పోలవరం... రెండు కళ్లను జగన్ పొడిచేశారు: చంద్రబాబు — 5

అవిశ్వాసంపై లోక్ సభలో వాడి వేడి చర్చ

రుణమాఫీ మా విధానం కాదు: అమిత్ షా — 9

అధినేతపై కేసులు పెట్టడంతో భగ్గుమన్న టీడీపీ నేతలు — 11

### తప్పుడు కేసులతో టీడీపీని అడ్డుకోలేరు

- కార్యకర్తలు చిందించిన ప్రతి రక్తపు బొట్టుకూ సమాధానం చెబుతాం
- నేటి చర్యకు రేపు ప్రతిచర్య ఉంటుందని అచ్చెన్నాయుడు హెచ్చరిక

9

### అంగళ్లు, పుంగనూరు ఘటనలపై జుడీషియల్ విచారణ జరిపించాలి

- టీడీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులపై కేంద్ర హోం సెక్రటరీకి వర్ల రామయ్య లేఖ

### పై కోర్టులు నిరంతరం పనిచేయాలి

జడ్జీలు విడతలవారీగా సెలవులు తీసుకోవాలి

2

# నన్ను చంపాలని ప్రయత్నం చేసి.. నాపైనే హత్యాయత్నం కేసా?




### ఎన్.ఎస్.జీ వారే నన్ను రక్షించడం ప్రజలు చూశారు

నాపై దాడికి రంగం సిద్ధమైన పరిస్థితులను గమనించిన ఎన్.ఎస్.జీ సిబ్బంది వెంటనే అప్రమత్తమై వారివద్ద ఉన్న బుల్లెట్ ప్రూఫ్ షీట్ ను ఓపెన్ చేసి, నాకు రక్షణగా నిలబడ్డారు. దీంతోపాటు దాడి కొనసాగడాన్ని ప్రజలు టీవీల్లో చూశారు. వైసీపీ మూకలు రాళ్లువేస్తుంటే పోలీసులు మాత్రం చూస్తూ నిలబడ్డారు. నన్ను అడ్డుకొని నా మీదనే దాడిచేసి,తిరిగి నేనుకుట్రపన్ని వారిని చంపడానికి వచ్చానని కేసుపెడతారా? నా కార్యక్రమానికి మీరు అడ్డుతగిలారా... లేక మీకార్యక్రమాన్ని అడ్డుకోవడానికి నేను వచ్చానా? సమాధానం చెప్పండి. తప్పు వారుచేసి నాపైనే హత్యాయత్నం కేసు పెట్టే వరకు వచ్చారంటే, ఎంత బరి తెగించారో అర్థమవుతుంది.మనుషుల్ని చంపేయడం.. తిరిగి చనిపోయిన వారి మనుషులపై కేసులు పెట్టడం వీళ్లకు నిత్యకృత్యమైందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అంగళ్లులోనే కాదు.. గతంలో యర్రగొండపాలెంలో ఇలాగే నాపై రాళ్లదాడి చేశారు. నందిగామలో దాడిచేసినప్పుడు మా సీ.ఎస్.వో తలకు గాయాలయ్యాయి. ఇలా ఒక పథకం ప్రకారం నాపై దాడిచేసి, పోలీసుల్ని నిర్వీర్యంచేసి, ఇష్టానుసారంగా లేనిపోని బెదిరింపులకు పాల్పడుతూ,నన్ను అడ్డుకోవాలని చూస్తారా? పుంగనూరులో నా టూర్ ఉండదని తెలిసి పోలీసులు బైపాస్ వద్దకు ఎందుకొచ్చారు? రోడ్డుపైకి వచ్చిన వైసీపీవాళ్లు, కిరాయిమూకల్ని పోలీసులు ఎందుకు అడ్డుకోలేదు? వాళ్లు రాళ్లేస్తుంటే పోలీసులు చోద్యంచూస్తూ ఎందుకు నిలబడ్డారు? ఎవరి ఆదేశాలతో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు.

### నాపై దాడివార్త తెలిసి మా కార్యకర్తలు, ప్రజలు రోడ్డుపైకి వచ్చారు

నాపై దాడిచేస్తున్నారని తెలిశాకే మా పార్టీ కార్యకర్తలు, నేతలు రోడ్డుపైకి వచ్చారు. అంగళ్లులో దాడిజరిగిన తర్వాత సాధారణ ప్రజలు కూడా వచ్చారు. ఆ సమయంలో నేను చెప్పాను. పుంగనూరులోకి వెళ్లడంలేదని, నేరుగా పూతల పట్టు వెళ్తానని చెప్పాను. అయినా వినలేదు. జరిగిన దారుణంపై జిల్లా ఎస్పీని ప్రశ్నించాను... సమాధానం లేదు. జరిగిన ఘటనపై తప్పుడు కేసులు పెట్టమని మొలకలచెరువు సీఐని బలవంతం చేశారు. అతను ఒప్పుకోలే దని వీ.ఆర్ కు పంపారు. ఎవరైనా కచ్చితంగా డ్యూటీచేస్తే వారిని వీఆర్ కు పంప దం.. తప్పుడు పోలీసుల్ని అడ్డంపెట్టుకొని ఇలాంటి తప్పుడు పనులు చేయడం వీళ్లకు అలవాటుగా మారిందని చంద్రబాబు స్పష్టం చేశారు.

### రాష్ట్రాన్ని శ్మశానం చేస్తారా? అవినీతిమంత్రికి పోలీసుల అండ

గతంలో కూడా నాపై చాలాసార్లు దాడికి యత్నించారు. ఎక్కడా వీళ్ల ఆటలు సాగలేదు. ఎవడైతే ప్రజల ఆస్తులు.. భూములు లూటీచేశాడో, ఎవడైతే కాంట్రాక్టర్‌గా ఉంటూ మంత్రి అయ్యాడో, ఎవడైతే పుంగనూరులో అరాచకాలు చేస్తున్నాడో అతని అధ్వర్యంలో నాపై హత్యాప్రయత్నం జరిగితే, పోలీసులు ఏంచేశారు? మావాళు ఎస్పీకి ఫిర్యాదుచేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో చెప్పారు. అయినా వైసీపీమూకలు, కిరాయివ్యక్తులు రోడ్డుపైకి ఎలావచ్చారు? ప్రస్తుత చిత్తూరు ఎస్పీ గతంలో నర్సీపట్నంలో అడిషనల్ ఎస్పీగా పనిచేసినప్పుడు ఒక తన్ని చితకబాది ఆత్మహత్యాప్రయత్నానికి పాల్పడేలా చేశాడు. ఆ ఘటనపై హ్యూమన్ రైట్స్ కమిషన్ సీరియస్‌గా స్పందించింది. అప్పుడు అతనిపై హత్యాయత్నం కేసుపెట్టాలని చెప్పింది. అలాంటి వ్యక్తిని చిత్తూరులో నియమించి,మీ ఇష్టమొచ్చినట్లు చేసి నాపై కేసులు పెట్టిస్తారా? అందర్నీ చంపేసి రాష్ట్రాన్ని శ్మశానం చేయాలనుకుంటున్నారా? మీ ఆటలు సాగనివ్వం.. మీరు అనుకునేది జరగనివ్వం. పిచ్చివాడి చేతిలో రాజ్యాధికారం ఉంటే ఇలానే ఉంటుంది. అందుకే ఈ ప్రభుత్వ వైఖరిపై ఏం చేయాలో ఆలోచిస్తాం. సిగ్గు లజ్జ లేకుండా మీరు వ్యవహరించి, మాపై రాళ్లు విసిరి, కార్యకర్తల తలలు పగలగొట్టి తిరిగి మాపైనే కేసులు పెడతారా? గతంలో కూడా స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో తెలుగుదేశం తరుపున పుంగనూరులో ఎవరినీ పోటీ చేయనివ్వలేదు. నామినేషన్లు వేస్తే చంపేస్తామని బెదిరించారు. ఏమిటిది... పుంగనూరు ప్రత్యేకరాజ్యమా? అక్కడ చట్టం... న్యాయం పనిచేయవా? పాలరైతులు కూడా వీళ్లు చెప్పిన ధరకే పాలు పోయాల్సిన పరిస్థితి అని మంత్రిపెద్దిరెడ్డి అరాచకాలను చంద్రబాబు వివరించారు.

### పెద్దిరెడ్డి దెబ్బకు నష్టపోయిన రైతులు న్యాయం కోరితే తప్పా?

ల్యాండ్ అక్విజేషన్‌కు సంబంధించిన నిబంధనలకు విరుద్ధంగా, ఆర్అండ్ఆర్ ఇవ్వకుండా రైతుల్ని బెదిరించి బలవంతంగా భూములు లాక్కొని, ఇష్టమొచ్చినట్లు కాలువలు తవ్వితే దానిపై రైతులు ఎన్.జీ.టీని ఆశ్రయించారు. ఎన్.జీ.టీ రైతుల పక్షాన నిలిచి ప్రభుత్వానికి రూ.100కోట్ల జరిమానా విధించింది. సిగ్గు లేకుండా వీళ్లు ఎన్.జీ.టీ తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్తే,అత్యున్నత న్యాయస్థానం కూడా వీళ్లను చీవాట్లుపెట్టి, ముందు రూ.25కోట్లు ఎన్.జీ.టీకి కట్టండి...తరువాత వాదనలు వింటామని చెప్పింది. ఎన్.జీ.టీ తప్పుపట్టిన పనుల్ని నేను అడ్డుకున్నానంటారా? నష్టపోయినరైతులు న్యాయస్థానాలను, ఎన్.జీ.టీని ఆశ్రయించకూడదా అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు.

### బయట నుంచి వచ్చిన కానిస్టేబుల్ 60 మందిని గుర్తించగలడా?

రూ.8 వేల కోట్ల రూపాయల పనుల్ని మంత్రి కంపెనీకి అప్పగించారు. అతను మంత్రా..లేక కాంట్రాక్టరా?కాంట్రాక్ట్ చేసుకోవాలనుకుంటే మంత్రిపదవికి రాజీనామా చేయ్. మంత్రిగా ఉండాలనుకుంటే సక్రమంగా ప్రజలకోసం పనిచేయ్. రూ.8వేల కోట్ల పనుల్ని నిబంధనలకు విరుద్ధంగా మంత్రి సంస్థకు అప్పగిస్తే మేం ప్రశ్నించకూడదా? సిగ్గు లేకుండా మదమెక్కి నాపై హత్యాయత్నం చేసి, నాపైన... మావాళ్లపైన కేసులు పెడతారా?ఎన్.ఎస్.జీ భద్రతా సిబ్బంది నాకు రక్షణగా నిలవాలా.. మీరు దాడిచేసి నాపైహత్యాయత్నం కేసులుపెడితే నేను భయపడాలా? నాతోపాటు ఎవరుంటే వారిపై కేసులు పెట్టారు. ఒక కానిస్టేబుల్ 50, 60మందిని గుర్తించాడట.. అతని స్టేట్‌మెంట్ ఆధారంగా కేసులు పెట్టారట! కానిస్టేబుల్ పేరుతోనే కేసులన్నీ పెట్టారు. ఎక్కడినుంచో డ్యూటీ చేయడానికి వచ్చిన కానిస్టేబుల్ అక్కడున్న వారిని గుర్తుపట్టగలడా అని ప్రశ్నించి, పోలీసులు నమోదు చేస్తున్న ఎఫ్.ఐ.ఆర్ లలోని డొల్లతనాన్ని చంద్రబాబు ఎత్తిచూపారు.

### ప్రశ్నించే వారిపై దాడుల దుర్మార్గం - మీడియాపై కూడా

మేం కేసులు పెడితే తీసుకోరు. తిరిగి మాపైనే కేసులు పెట్టి, పోలీసుల్ని బెదిరించి బలవంతంగా ఎఫ్.ఐ.ఆర్‌లు నమోదుచేస్తున్నారు. పిచ్చితనానికి కూడా హద్దులు ఉంటాయి. నావెంట ఎవరొస్తే వాళ్లను అరెస్ట్‌గా చేర్చి కేసులుపెట్టడం దుర్మార్గం కాదా? అంగళ్లులోనేకాదు..విశాఖ విమానాశ్రయంలో నన్నుఅడ్డుకున్నారు.నందిగామలో అడ్డుకున్నారు.. తిరుపతిలో అలానేచేశారు. నా ఇంటిపైకి దాడికివచ్చారు. గంజాయి,మాదకద్రవ్యాలపై మాట్లాడామని మాపార్టీ కార్యాలయంపై దాడిచేశారు. ఇలా ఎన్ని ఉన్నాయో. రాష్ట్రంలో కేసులు లేనిది ఎవరిపై చెప్పండి. ఈనాడు, ఆంధ్రజ్యోతిపై, టీవీ5పై, గిట్టని మీడియాసంస్థలపై, వాటి యాజమాన్యాలపై కేసులుపెట్టారు. చిరంజీవి ఏదో అన్నాడని ఆయనపై మాటల దాడికి దిగజారారన్నారు. ప్రజలు తిరగ బడితే ఈ దుర్మార్గులు అందరూ పారిపోతారని, ఎన్ని కేసులు పెట్టినా తాను భయపడనని.. ప్రజల కోసం ప్రజాస్వామ్యం కోసం తన పోరాటం కొనసాగిస్తానని చంద్రబాబు స్పష్టంచేశారు.

### నాపై జరిగిన దాడులన్నింటిపై సీబీఐ విచారణ జరిపించాలి

పట్టపగలు నడిరోడ్డుపై ఎన్.ఎస్.జీ, ప్రజలు, మీడియా సమక్షంలో నాపై దాడి చేశారు. జరిగింది ఆషామాషీ ఘటన కాదు.దీనిపై వెంటనే సీబీఐ విచారణ జరగాలి. అక్కడేం జరిగింది. ఎవరు చేయించారు? ఈ హత్యాయత్నంలో ఎవరి పాత్ర ఉంది.ఎవరి ఆదేశాలతో చేశారనే మొత్తం వివ రాలు తెలియాలంటే సీబీఐ విచారణే సరైన మార్గం. నాపైనే కాదు.. ప్రజలపై దాడులు చేస్తున్నారు. తప్పుడు కేసులతో భయపెడు తున్నారు. గట్టిగా ప్రశ్నించేవారిని చంపేస్తున్నారు. ప్రజల ఆస్తులు, భూములు లాక్కుంటున్నారు అడ్డొచ్చిన వారిపై కేసులుపెడుతూ, అధికారమదంతో విర్రవీగుతున్నారు.

ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన దారుణాలపై సమగ్రమైన విచారణ జరగాలి. అప్పుడే నాకైనా, ప్రజలకైనా ఒక నమ్మకం ఏర్పడుతుంది. సైకో, దుర్మార్గుడు, మూర్ఖుడు, పిచ్చివాడు ముఖ్యమంత్రిగా ఉంటే ఎన్నిఆస్తులు పోతాయి.. ప్రజలకు ఎంత నష్టం జరుగుతుంది. రాష్ట్ర, ప్రజల భవిష్యత్ ఎలా అంధకారమవుతుందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ. నేరస్తుల్ని కట్టడి చేయాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. అంతవరకు ఈ పోరాటం ఆగదు.. వీళ్లను వదిలి పెట్టను. ఈ దాడులపై రాష్ట్రపతికి, ప్రధానమంత్రికి, కేంద్ర హోం మంత్రికి, రాష్ట్ర గవర్నర్‌కు లేఖలు రాస్తాను అని చంద్రబాబు తెలిపారు.

ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనుకుంటున్న తనప్రయత్నాలకు అడ్డుకట్ట వేసి, తనను కట్టడిచేసి దొంగఓట్లతో అధికారం నిలబెట్టుకోవాలన్నదే జగన్ శిబిరం పన్నాగమని, వారి కుట్రలను అడ్డుకుంటామని ఆయన స్పష్టంచేశారు.

---

# పై కోర్టులు నిరంతరం పనిచేయాలి

## జడ్జీలు విడతలవారీగా సెలవులు తీసుకోవాలి

- ఆందోళన కలిగిస్తున్న పెండింగ్ కేసులు
- హైకోర్టులు, సుప్రీంకోర్టుల్లో 70లక్షల కేసుల పెండింగ్
- నెలలపాటు కోర్టులు మూతపడితే కక్షిదారులకు చాలా ఇబ్బంది
- కోర్టుల పనితీరుపై ఆందోళన వ్యక్తం చేసిన పార్లమెంటరీ కమిటీ

దీర్ఘకాలిక సెలవుల పేరిట దేశంలోని హైకోర్టులు, సుప్రీంకోర్టు సంవత్సరంలో దాదాపు 5నెలలు విరామం తీసుకోవడంపై శాసన, న్యాయ వ్యవహారాలను పరిశీలించే పార్లమెంటరీ స్థాయీ సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రోజురోజుకీ పెరిగిపోతున్న కేసుల నేపథ్యంలో వేసవి, చలికాలం, ఇతర సెలవుల పేరిట ఉన్నత న్యాయస్థానాలు దీర్ఘకాలం పనిచేయక పోవడం సరికాదని... న్యాయమూర్తులు మూకుమ్మడిగా కాక, విడతలవారీగా సెలవులు తీసుకొని కోర్టులు నిరంతరం పనిచేసే విధంగా తగుచర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంటరీ కమిటీ సూచించింది.

సీనియర్ బీజేపీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు సుశీల్‌కుమార్ మోదీ నాయకత్వంలోని పార్లమెంటరీ స్థాయీ సంఘం దేశ విదేశాల్లో ఉన్నత న్యాయస్థానాల పనితీరుని, వాటి పరిణామాలను పరిశీలించి తమ 133వ నివేదికలో ఈ అంశంపై ప్రధానమైన వ్యాఖ్యలు, సిఫార్సులు చేసింది.

జడ్జీల సెలవుల కారణంగా కోర్టులు దీర్ఘకాలం పనిచేయకపోవడం 'వలస పాలన' వారసత్వమని, దీనివలన పలు దుష్పరిణామాలు కలుగుతున్నాయని, ఈ సాంప్రదాయాన్ని తక్షణమే పున:పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని, సుశీల్‌కుమార్ మోదీ కమిటీ అభిప్రాయపడింది. గతంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్.ఎం.లోథా ఈ సమస్యకు చూపిన పరిష్కారాన్ని కమిటీ సమర్థించింది.

"న్యాయమూర్తులు అందరూ మూకుమ్మడిగా సెలవులు తీసుకునే బదులు వారు విడతల వారీగా వివిధ సమయాల్లో సెలవులు తీసుకొని సంవత్సరం పాటు ఉన్నత న్యాయస్థానాల బెంచ్‌లు పనిచేసే విధంగా న్యాయవ్యవస్థ పరిశీలించాలి" అని కమిటీ సూచించింది.

భారీ స్థాయిలో పెండింగ్ కేసులు పేరుకుపోతున్నా న్యాయమూర్తులు దీర్ఘకాలిక సెలవులు తీసుకుంటున్నారని, దానివలన కక్షిదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని సామాన్యుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడని కమిటీ అభిప్రాయపడింది. గతంలో కేంద్రప్రభుత్వం కూడా కోర్టుల షెడ్యూల్‌లో మార్పులు చేయాలని కమిటీ గుర్తుచేసింది. "విదేశాల్లో ఉన్నత న్యాయస్థానాలు పనిచేసే వైనాన్ని, మనదేశంలో భారీస్థాయిలో ఉన్న పెండింగ్ కేసులను పరిగణనలోకి తీసుకొని సుప్రీంకోర్టు మరియు హైకోర్టుల పనివిధానాన్ని లోతుగా, సమగ్రంగా పరిశీలించాల్సి ఉంది" అని కేంద్ర శాసన, న్యాయశాఖ తెలిపింది.

డిసెంబర్ 15, 2022న పార్లమెంట్‌లో న్యాయస్థానాలు సుదీర్ఘకాలం సెలవుల కారణంగా పనిచేయకపోవడాన్ని అప్పటి న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు విమర్శించడాన్ని కమిటీ గుర్తుచేసింది. మరుసటి రోజే.. శీతాకాలం సెలవుల సందర్భంగా సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ లు ఏవీ పనిచేయవని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ చేసిన ప్రకటనను కూడా కమిటీ ప్రస్తావించింది.

హైకోర్టులు సంవత్సరంలో కనీసం 222 రోజులు పనిచేసే విధంగా సెలవుదినాల్లో మార్పులు చేయాలని కేంద్రం కోరినట్టు తమదృష్టికి వచ్చిందని.. హైకోర్టుల పని దినాలు దీనికన్నా తక్కువగా ఉన్నాయని పార్లమెంటరీ స్థాయీసంఘం తెలిపింది. 2009లో న్యాయవ్యవస్థలో సంస్కరణల అవసరాన్ని గుర్తించి, దేశవ్యాప్తంగా కోర్టుల పనిదినాలను పెంచాలని లా కమిషన్ సూచించిందని కూడా కమిటీ తెలిపింది. జూన్ 1, 2023 నాటికి దేశవ్యాప్తంగా కోర్టుల్లో పెండింగ్ కేసులు 5కోట్లకు దాటగా అందులో 4.3కోట్లు (85శాతం) దిగువ కోర్టుల్లో పెండింగ్‌లో ఉండగా, దాదాపు 70 లక్షల కేసులు ఉన్నత న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉండటం ఆందోళనకర విషయమని న్యాయనిపుణులు భావిస్తున్నారు.

# ఉత్తరాంధ్రపై నాకు ప్రత్యేక ప్రేమ ఉంది

- సాగునీటి ప్రాజెక్టులు, నదుల అనుసంధానం పూర్తిచేసి రుణం తీర్చుకుంటా
- భయపెడితే, భయపడతాననుకుంటే అది వాళ్ల భ్రమ
- టీడీపీ ప్రభుత్వం రాగానే అన్ని కార్పొరేషన్లు బలోపేతం చేస్తాం
- ఆదాయం పెంచి పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తాను
- టీడీపీ ప్రభుత్వమే పోలవరం పూర్తిచేస్తుంది.
- తోటపల్లి ప్రాజెక్టు వద్ద చర్చా కార్యక్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు



ఉత్తరాంధ్రపై తనకు ప్రత్యేక ప్రేమ ఉందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. అధికారంలోకి వచ్చిన తరువాత సాగునీటి ప్రాజెక్టులు, నదుల అనుసంధానం పూర్తి చేసి ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటానన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉమ్మడి విజయ నగరం జిల్లా తోటపల్లి ప్రాజెక్టును సందర్శించిన చంద్రబాబు ప్రాజెక్టు ప్రాంతంలో నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగునీటి రంగ నిపుణులు, ప్రజలు, రైతులు, స్థానికులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

తెలుగుదేశం హయాంలో సాగునీటి ప్రాజెక్టుల పనులు, నేటి పరిస్థితిని వివరిస్తూ వీడియో ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్సీ చిరంజీవిరావు, వ్యవసాయ శాస్త్రవేత్త జమున సమన్వయకర్తలుగా వ్యవహరించిన కార్యక్రమంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, నదుల అనుసంధానం, ప్రతి ఎకరాకు నీరు అందించడంపై తన అభిప్రాయాలు, ఆలోచనలు, ప్రణాళికలు పంచుకున్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనులమధ్య సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నా జీవితాశయం రాష్ట్రంలోని 5 ప్రధాననదులు సహా 69 ఉపనదుల్ని అనుసంధానించడం. ఉత్తరాంధ్రలో 20 నదులున్నాయి. ఇవన్నీ కలిపితే రాష్ట్రంలో ప్రతిఎకరాకు నీళ్లు ఇవ్వవచ్చు. గిరిజన ప్రాంతంలో కురిసే వర్షపునీటిని సక్రమంగా వినియోగిస్తే గిరిజన సోదరులు సిరులు పండిస్తారన్నారు.

తోటపల్లి బ్యారేజ్ నిర్మాణానికి నేనే శంకుస్థాపన చేశాను. 2014లో అధికారంలోకి రాగానే యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి, సర్దార్ గౌతులచ్చన్న తోటపల్లి రిజర్వాయర్‌గా నామకరణం చేశాం. ఈ ప్రాంతంలో ప్రజా ఉద్యమాలు చేసి, రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి లచ్చన్న అని చంద్రబాబు అన్నారు.

తోటపల్లి బ్యారేజ్ ఎడమ కాలువ గిరిజన ప్రాంతాల్లో 50వేల ఎకరాలకు నీరు అందిస్తుంది. రెండు కాలువలు కలిపితే ఆయకట్టు, స్థిరీకరణ కింద లక్షా 85 వేల ఎకరాలకు నీళ్లు అందించవచ్చు. మా హయాంలో రూ.180కోట్లు ఈ ప్రాజెక్టుకు మంజూరుచేశాం. ఆ డబ్బులు ఖర్చుపెట్టి, వైసీపీ వాళ్లు ఒక్క ఎకరాకు అయినా నీళ్లు నీరిచ్చారా అని చంద్రబాబు ప్రశ్నించారు. జిల్లాలో వంశధార ఫేజ్-1 ఫేజ్-2, తాటిపూడి రిజర్వాయర్, ఆంధ్ర రిజర్వాయర్, తారకరామ తీర్థ సాగర్, పెద్దగడ్డ రిజర్వాయర్, వెంగళరాయ సాగర్, జంఝావతి, తోటపల్లి బ్యారేజ్, మద్దువలస, నారాయణపురం చానెల్ ఉన్నాయి. ఇవన్నీ పూర్తయితే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు సంపద సృష్టి కేంద్రాలుగా మారేవన్నారు.

ఉత్తరాంధ్రపై నాకు ప్రత్యేకమైన ప్రేమ ఉంది. తెలుగుదేశాన్ని ఆదరిస్తున్న ప్రాంతం. నదుల అనుసంధానంతో ఈ ప్రాంత రుణం తీర్చుకుంటాను. ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో ఈ ప్రాంతానికి కరువు లేకుండా చేస్తాను. ప్రతి పేద కుటుంబాన్ని ధనిక కుటుంబంగా మారుస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రజల అభీష్టం ప్రకారం పనిచేస్తాను.. నన్ను భయపెట్టాలనుకోవడం వీళ్ల భ్రమేనన్నారు.

## కార్యక్రమంలోని ప్రశ్నలకు టీడీపీ అధినేత జవాబులు

**ప్రశ్న: సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి ఎందుకు ప్రకటించారు.. ఇతర రంగాలు, ఇతరసమస్యలు లేవా: టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవులు**

సమాధానం: ఈ ప్రభుత్వం వచ్చాక సమస్యలు లేని రంగం లేదు. ప్రతి వ్యక్తి, ప్రతి ఊరు, ప్రతి ఒక్క వృత్తికి సమస్యలే. ప్రభుత్వం పడకేసింది. పనికిమాలిన, అసమర్థ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని రివర్స్ గేర్‌లో నడిపిస్తున్నాడు. నా జీవితంలో ఇలాంటి చేతగాని ముఖ్యమంత్రిని చూడలేదు. తోటపల్లి రిజర్వాయర్ నుంచి ఒక్క ఎకరాకు నీళ్లు ఇచ్చాడా? ఇలా చెబితే చాలానే ఉన్నాయి. సాగునీరు, తాగునీరు అన్నింటికంటే ప్రధానమైనవి. అందుకే తొలుత సాగునీటి రంగం సమస్యలపై పోరాటం మొదలుపెట్టాను. 9 రోజులనుంచీ ప్రశ్నిస్తుంటే ఆంబోతు మంత్రి సమాధానం చెప్పాడా? ఏం చేయలేదు కాబట్టి... ఏమీ చెప్ప లేరు. ధైర్యముంటే ప్రజల్లోకి వచ్చి సమాధానం చెప్పండి. అంతేగానీ దాడులతో భయపెడితే, నేను భయపడతాను అనుకుంటే అది వీళ్ల భ్రమేతప్ప ఇంకోటి కాదని హెచ్చరిస్తున్నా. సాగునీటిరంగంతో పాటు, భవిష్యత్‌లో ఇతర సమస్యలపై కూడా ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాను.

**ప్రశ్న: పులివెందులలో మీకు ప్రజల్లో లభించిన ఆదరణ చూశాక జరిగిన పుంగనూరు ఘటన, తదనంతరం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు.. రాబోయే ఎన్నికలు ఎలా ఉండబోతున్నాయి: వేపాడ చిరంజీవులు**

సమాధానం: సాగునీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగానే ఉమ్మడి చిత్తూరు జిల్లాకు వెళ్లాను. అవసరంలేని పనులకు రూ.8వేలకోట్లతో టెండర్లు పిలిచి మంత్రి కంపెనీ పీ.ఎల్.ఆర్ సంస్థకు కట్టబెట్టారు. దానిపై నేను ప్రశ్నించాను. రాయలసీమలోని ప్రాజెక్టుల నిర్వహణకు డబ్బుల్లేవంటున్న ప్రభుత్వం.. మంత్రికి అంతవిలువైన కాంట్రాక్టులు ఎందుకు కట్టబెట్టారంటే దానికి దాడి చేస్తారా? రైతుల భూములు మంత్రి బలవంతంగా లాక్కున్నాడు. దానిపై నేను ప్రశ్నిస్తే నేను ఆ దారిలో వెళ్లకూడదు.. నేను మాట్లాడటం వల్ల తాను చేయాలనుకుంటున్న పనులు నిలిచిపోయాయని నాపై దాడి చేయించాడు ఆ మంత్రి. ప్రజలకు అన్యాయం జరుగుతుంటే నేను మాట్లాడకూడదా? ప్రశ్నించాననే నాపై హత్యాప్రయత్నం కేసులు పెట్టారు. నేను తప్పుచేయలేదు.. ఎవరికీ భయపడను . ధర్మరక్షణ కోసం భవిష్యత్‌లో కురుక్షేత్ర యుద్ధం రాబోతోంది. అసెంబ్లీలోనే చెప్పాను.. ఇది గౌరవసభకాదు..కౌరవసభ అని. ప్రజాక్షేత్రంలో గెలిచి మరలా ఈ సభను గౌరవసభగా మార్చాకే వస్తానని చెప్పాను. అది జరగాలంటే ప్రజల్లో చైత న్యం రావాలి. ధర్మాన్ని మంచిని మనం కాపాడితేనే అవి మనల్ని కాపాడతాయి. అదిచేయలేకపోతే అధర్మం రాజ్యమేలి మనల్ని నాశనంచేస్తుందని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. సాంకేతిపరిజ్ఞానాన్ని వ్యవసాయానికి జోడించి రైతుని రాజుని చేస్తా

**ప్రశ్న : రైతు కుటుంబం నుంచి వచ్చిన మీరు అప్పుడు జరిగిన వ్యవసాయం.. ఇప్పటి వ్యవసాయంపై ఎలా ఫీలవుతున్నారు : వ్యవసాయ శాస్త్రవేత్త జమున**

సమాధానం : "చిన్నప్పుడు మడకలతో దుక్కి దున్నేవాళ్లం. అప్పట్లో కరెంట్ లేదు. ఎద్దులతో నీళ్లు బావులనుంచి పైకి వచ్చేలా చేసేవాళ్లం. అప్పట్లో వరితో పాటు ఇంట్లోకి అవసరమైన కూరగాయలు..పప్పుదినుసులు పండించేవాళ్లం. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఇజ్రాయెల్ సాంకేతికపరిజ్ఞానంతో వ్యవసాయంలో నూతన విధానాలు అమలుచేశాం. ఇప్పుడు రైతులకు అప్పులు తప్ప ఆదాయం లేదు. రైతు ఆత్మహత్యల్లో మనరాష్ట్రం దేశంలో మూడోస్థానంలో ఉంది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో ఉంది. రైతుల్ని వ్యవసాయరంగాన్ని మార్చడం నా బాధ్యత. ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్రంలోని ప్రతిరైతుకు నీళ్లు అందించి, వ్యవసాయరంగాన్ని అగ్రస్థానంలో నిలపడమే నా లక్ష్యం. సెల్ ఫోన్లు, డ్రోన్లు వస్తాయని అనుకున్నామా? వాటితోనే వ్యవసాయంలో కొత్త విధానాలకు శ్రీకారం చుట్టవచ్చు. రైతుబిడ్డను అయిన నేను తప్పకుండా రైతుని రాజుని చేస్తాను.

**ప్రశ్న : మా గ్రామం పక్కనే జంఝావతి నీరు వెళ్తోంది. ఈ ప్రభుత్వం వచ్చాక మా గ్రామంతో పాటు 10గ్రామాలకు నీళ్లు రావడంలేదు, కాలువలు బాగుచేయలే ని ప్రభుత్వం పోలవరం నిర్మిస్తుందా: పోనఅప్పలస్వామి (గొట్టివలస గ్రామం)**

సమాధానం : మా ప్రభుత్వంలో కాలువలు బాగుచేయడానికి నిధులిచ్చి రైతులతో కూడిన కమిటీలు వేశాం. ఈ ప్రభుత్వం వచ్చాక గుగ్రపుడెక్క పూడిక కూడా తీయడంలేదు. 6నెలల మీరు ఈ కష్టాలు పడాల్సిందే. టీడీపీ ప్రభుత్వం వచ్చాక కాలువలు, బ్యారేజ్‌లు, లిఫ్టులు అన్నీ బాగుచేస్తాం.

**ప్రశ్న: అర్చకత్వం, పౌరోహిత్యంపై ఆధారపడి బతుకుతున్న బ్రాహ్మణ కుటుంబాలకు గతంలో మీరు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా న్యాయంచేశారు. ఈ ప్రభుత్వంలో బ్రాహ్మణులు నానా అవస్థలు పడుతున్నారు. మీరు ముఖ్యమంత్రి అయ్యాక బ్రాహ్మణులతోపాటు, ఇతర అగ్రవర్ణాలకు న్యాయంచేస్తారా?**

సమాధానం: వైసీపీ ప్రభుత్వం వచ్చాక బ్రాహ్మణ కార్పొరేషన్‌తో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్లు సహా అన్నింటినీ నిర్వీర్యం చేసింది. ఒక్క కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి ఇవ్వలేదు. టీడీపీ ప్రభుత్వం రాగానే అన్ని వర్గాలకు న్యాయం చేస్తాము. అన్ని కార్పొరేషన్లు బలో పేతం చేస్తాం

**ప్రశ్న: గిరిజనులకు వచ్చే ఐటీడీఏ రుణాలు నిలిపేశారు. ఈ ప్రభుత్వంలో గిరిజనులు ఉపాధిలేక అష్టకష్టాలు పడుతున్నారు: గిల్లపు జ్యోతి (గుమ్మలక్ష్మీపురం)**

సమాధానం: గిరిజనులు పేదరికంలో మగ్గిపోతున్నారని,వారిని పైకి తీసుకు రావడానికి మహానుభావుడు ఎన్టీఆర్ ఐటీడీఏ వ్యవస్థ ఏర్పాటుచేశారు. దానిలో మంచి నిజాయితీపరులైన అధికారుల్ని పెట్టి, గిరిజనులకు న్యాయం చేశారు. గిరిజనులు తక్కువ చదువుకున్నా, ఆ ప్రాంతాల్లోని ఉద్యోగాలను వారికే ఇచ్చేలా నేను జీవోనెం-3 తీసుకొచ్చాను. ట్రైకార్ ఏర్పాటుచేసి, గిరిజనులకు రుణాలు అందించాను. గిరిజనుల కోసం ప్రత్యేక పాఠశాలలు పెట్టడంతో పాటు, విదేశీవిద్య కింద గిరిజన యువతీ, యువకుల్ని ఉన్నత చదువుల కోసం విదేశాలకు పంపాను. గిరిజన ప్రాంతాల్లో వైద్యసేవల కోసం ఫీడర్ అంబులెన్సులు తీసుకొచ్చా. టీడీపీ ప్రభుత్వం రాగానే గిరిజనుల్ని అన్ని విధాలా ఆదుకుంటాను. మంత్రి పుష్ప శ్రీవాణి చెప్పిందని గిరిజన కుటుంబాలను రోడ్డున పడేస్తారా? తెలుగుదేశంలో ఉన్నారని జ్యోతి కుటుంబాన్ని అన్యాయంగా వేధిస్తారా? ఆ చెల్లెమ్మతో కన్నీళ్లు పెట్టించినవారి సంగతి తేలుస్తాను. ఖబడ్దార్ గుర్తుపెట్టుకోండి. పేదల పొట్టకొట్టిన ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టను. గిరిజనశాఖ మంత్రిగా ఉన్న పుష్పశ్రీవాణి లాంటి వాళ్లను ఇంటికి పంపించడానికి మీరంతా మీ ప్రతాపం చూపాలి. ఇక్కడి ఎమ్మెల్యేని చిత్తుచిత్తుగా ఓడించి తెలుగుదేశాన్ని గెలిపించండి."

- (మిగతా వివరాలు 5లో)



చైతన్యరథం

# అమరావతి, పోలవరం.. రెండు కళ్లను జగన్ పొడిచేశారు

**ఆరు నెలల్లో ఈ ప్రభుత్వం ఇంటికే ◆ వాలంటీర్లకు వ్యతిరేకం కాదు, తప్పుడు పనులు చేస్తే మాత్రం సహించం ◆ పార్వతీపురం రోడ్ షోలో చంద్రబాబు**

పార్వతీపురం: రాష్ట్రానికి రెండు కళ్ల లాంటి అమరావతి, పోలవరాన్ని జగన్‌రెడ్డి నాశనం చేశారని టీడీపీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా బుధవారం పార్వతీపురంలో నారా చంద్రబాబు నాయుడు రోడ్ షో నిర్వహించిన అనంతరం సభలో మాట్లాడుతూ జగన్ ఈ రాష్ట్రాన్ని నాశనం చేయడానికే పుట్టారన్నారు. రాష్ట్రానికి రెండు కళ్ల లాంటి అమరావతి, పోలవరాన్ని నాశనం చేశారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమే. మనకు జగన్ రాజధాని లేకుండా చేశారు. నాడు అందరి అంగీకారంతో అమరావతిని రాజధానిగా చేశాం. మన రాజధాని అమరావతి అని పార్వతీపురం ప్రజలు కూడా జై కొట్టారు. జగన్ మూడు రాజధానుల అంశంపై ఎన్నికలకు పోతే జనం వాయిస్తారని చంద్రబాబు ఉద్ఘాటించారు. తోటపల్లి ప్రాజెక్టుకు నేనే శంకుస్థాపన చేశాను....మళ్లీ 2014లో అధికారంలోకి వచ్చిన తరువాత నేను నిధులు ఖర్చు చేసి ప్రాజెక్టు పూర్తి చేశాను. దీని వల్ల రెండు లక్షల ఎకరాలకు సాగునీరు. గిరిజన ప్రాంతంలో సాగునీటి లభ్యతతో ప్రజల జీవితాలు మారుతాయన్నారు. తోటపల్లి కాలువల పనులు పూర్తి చేయలేని జగన్....ఊళ్లలో రోడ్లకు ఇంత మట్టి వేయలేని జగన్ మూడు రాజధానులు కడతాడా అన్నారు.



వైసీపీ ప్రభుత్వంలో ఒక్క జాబ్ క్యాలెండర్ లేదు. ఒక్కరికి ఉపాధి లేదు. మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత.... యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తా. కరెంట్ చార్జీలు తగ్గిస్తా. వైసీపీ ప్రభుత్వం 8 సార్లు కరెంట్ చార్జీలు పెంచింది. రాష్ట్రంలో ఇసుక దొరికే పరిస్థితి లేదు. 5 వేలకు దొరికే లారీ ఇసుక...50 వేలు అయ్యింది. దీనికి కారణం ఎవరు. రాష్ట్రం డిజిటల్ లావాదేవీల్లో దేశంలోనే నెంబర్ 1 స్థానంలో ఉంది. అయితే రాష్ట్రంలో మద్యం షాపుల్లో మాత్రం డిజిటల్ చెల్లింపులు ఎందుకు జరపడం లేదన్నారు. రాష్ట్రంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తే ప్రతి ఎకరానికి సాగునీరు ఇవ్వొచ్చు. పెద్దిరెడ్డికి కాంట్రాక్టులు ఇవ్వటం ద్వారా రాష్ట్రానికి జరుగుతున్న అక్రమాలను ప్రశ్నించాను. దీంతో నా పై దాడి చేశారు. హత్యాయత్నం చేశారు. పైగా నాపైనే హత్యాయత్నం కేసు పెట్టారు. చిత్తూరులో నా పర్యటనలో జరిగిన ఘటనలకు సంబంధించి 400 మందిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టారు. ఇక్కడా పోలీసులు ఉన్నారు. వారిపై నాకు ఎటువంటి కోపం లేదు. పండగ పూట కూడా డ్యూటీలు చేస్తారు. పోలీసులను గౌరవించాను. మీ సరెండర్ లీవుల సొమ్ము ఇవ్వలేదు....మీ డీఏలు ఇవ్వలేదు. మీకు లోన్లు రావడం లేదు. హోంగార్డులకు 9 వేలు ఉంటే.. జీతం 18 వేలు చేశాను. మీకు అండగా ఉన్నాను. పోలీసులను వైసీపీ నేతలు తమ నేరాల్లో భాగస్వాములను చేస్తున్నారు.

పార్వతీపురంలో పక్కనే తోటపల్లి ఉన్నా సాగునీరు, తాగునీరు రావడం లేదు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత లిఫ్ట్ పెట్టి అయినా తాగునీరు, సాగునీరు ఇస్తాం. పార్వతీపురంలో నాడు ఫ్లై ఓవర్ కట్టాం....నేడు ఒక్క అభివృద్ధి పథకం కూడా లేదు. అధికారంలోకి వచ్చిన తరువాత పార్వతీపురంలో 200 పడకలతో ఆసుపత్రి ఏర్పాటు చేస్తా. మళ్లీ ఈ ప్రాంతంలో డ్రిప్ సబ్సిడీలు అందజేస్తాం. ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేనే... ఎమ్మార్వో, రిజిస్ట్రార్ ఉద్యోగాలు కూడా చేస్తున్నారు. ప్రభుత్వ భూములు కొట్టేస్తున్నారు. ఎమ్మెల్యే అధికార యంత్రాగాన్ని తన చేతుల్లో పెట్టుకుని అక్రమాలకు పాల్పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వానికి కాలం చెల్లింది.. 6 నెలల్లో ఇంటికి పోతుంది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత పంచాయతీల సొమ్ముకూడా నొక్కేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ సర్పంచ్‌లకు అధికారాలు ఇస్తాను. గ్రామాలను అభివృద్ధి చేస్తాను. నేను వాలంటీర్లకు వ్యతిరేకం కాదు. కానీ వాలంటీర్లు తప్పుడు పనులు చేస్తే మాత్రం సహించను. వాలంటీర్లు డిజిటల్ సంతకం తీసుకుని ఓ మహిళ దగ్గర ఉన్న 1.70 లక్షలు నొక్కేశాడు. వాలంటీర్లకు వ్యక్తి గత సమాచారం ఎందుకు, ప్రభుత్వం ఎందుకు సేకరిస్తుంది. అంటే ప్రభుత్వం బ్లాక్ మెయిల్ చేయాలి అనుకుంటోందా అని చంద్రబాబు ప్రశ్నించారు.

# ఉత్తరాంధ్రపై నాకు ప్రత్యేక ప్రేమ ఉంది



**ప్రశ్న:** అప్పుల పాలైన రాష్ట్రాన్ని ఎలా గట్టెక్కిస్తారు.. అభివృద్ధి ఎలా చేస్తారు.. నదుల అనుసంధానం పూర్తిచేయడంతోపాటు పోలవరం ఎలా నిర్మిస్తారు?

**సమాధానం :** రాష్ట్ర ఆర్థికపరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నది యదార్థం. 10లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారు. చివరకు ప్రభుత్వ ఆస్తులు తాకట్టుపెట్టి అప్పులు తీసుకొచ్చారు. నాసిరకం మద్యాన్ని అధికధరకు అమ్ముతున్నారు. ఇలా చాలా దారుణాలు చేశారు. తెలుగుదేశం పార్టీ సంపద ఎలా సృష్టించాలో.. దాన్ని పేదలకు ఎలా అందించాలో తెలిసిన పార్టీ. ఆదాయం పెంచి దానితో ప్రాజెక్టులు నిర్మించి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తాను. 40ఏళ్ల అనుభవంతో రాష్ట్రాన్ని గాడినపెడతాను. ఒకపక్క సంక్షేమం .. మరోపక్క అభివృద్ధి చేస్తాను. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తే అభివృద్ధి దానికదే జరుగుతుంది."

**ప్రశ్న:** నా పూర్వీకుల నుంచి వచ్చిన భూములకు 1976వరకు శిస్తుకట్టాను. 1బీ, అడంగల్ అన్నీ ఉన్నాయి. మా గ్రామంలోని కొందరు వైసీపీ నేతల సాయంతో పాముల పుష్పశ్రీవాణి భూముల రికార్డులు మార్చి, మా భూముల్ని లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు: నిమ్మక తిరుపతిరావు (వడ్డమానుగూడ గ్రామం)

**సమాధానం :** భూముల సర్వేనంబర్లు, భూముల వివరాలు, ఆస్తుల వివరాలు అన్నీ కంప్యూటర్లలో ఉంటాయి. మీ పేరుతో ఉండే భూముల్ని ప్రభుత్వ భూములుగా మార్చడానికి, రికార్డుల్ని తారుమారు చేయడానికి సాగుభూముల్ని పోరంబోకు భూములుగా చూపిస్తారు. 22ఏ అని అధికారులతో మార్పిస్తారు. భూమి మీదే..కానీ నీ భూమిలో నువ్వు సాగుచేసుకోవాలంటే ఈ ప్రభుత్వానికి కప్పం కట్టాలి. టెక్నాలజీ దుర్మార్గుడి చేతిలో ఉంటే మీ భూములే కాదు.. మీ ఇళ్లు కూడా లాక్కుంటాడు. వాలంటీర్ వచ్చి అడగ్గానే వేలిముద్రలు వేస్తున్నారు.. వాటితో వాలంటీర్లు బ్యాంకుల్లోని మీ డబ్బులు లాక్కుంటున్నారు. మీ భూములే కాదు... పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తల్ని కూడా బెదిరిస్తున్నారు. విద్యాసంస్థల్ని వేధిస్తున్నారు. అధికారంలోకి రాగానే తిరుపతి రావుకి న్యాయంచేస్తాను."

**ప్రశ్న :** పోలవరం 72శాతం పూర్తిచేశారు...మిగిలింది ఎందుకు చేయలేకపోయారు? టీడీపీ వచ్చాక పోలవరం పూర్తవుతుందా? నాలుగేళ్లలో ఒక్క డీఎస్సీ ఇవ్వలేదు.. గ్రూప్స్ నోటిఫికేషన్లు లేవు. నిరుద్యోగయువతకు ఎలా న్యాయం చేస్తారు: వేపాడ చిరంజీవులు

**సమాధానం :** పోలవరం రాష్ట్రానికి వరం. పోలవరం ప్రారంభించే సమయానికి అనేక వివాదాలున్నాయి. వాటిని పరిష్కరించడానికే ఎక్కువ సమయం పట్టింది. ప్రధానంగా తెలంగాణలోని ఏడు ముంపుమండలాలను ఏపీలో కలపడానికి ప్రధా నిని ఒప్పించాం. నిర్వాసితులకు ఇళ్లు కట్టాలి..డబ్బులుఇవ్వాలి.. అవన్నీ చేశాను. దేశంలోని అనేక పెద్దపెద్ద ప్రాజెక్టులు ఏవీ పోలవరం పూర్తయినంత పూర్తి కాలేదు. పోలవరాన్ని నాశనంచేసిన వీళ్లు ఈ నాడు 41.15 మీటర్ల ఎత్తుకే కడతామని, 2025లో పూర్తిచేస్తామని చెబుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే వీళ్లు పోలవరంపై చేతులెత్తేశారు. ఈ ప్రభుత్వానికి ప్రాజెక్ట్ పై అవగాహనే లేదు. మా హయాంలో నిర్మించిన వాటినే నీళ్లపాలుచేశారు. కేంద్రసహకారంతో టీడీపీ ప్రభుత్వమే పోలవరం పూర్తిచేస్తుంది.

సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించాను. వాటిలో యువగళం ప్రధానమైంది. దానిలో భాగంగా టీడీపీ ప్రభుత్వం రాగానే 20లక్షల ఉద్యోగాలిస్తానని చెప్పాను. రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలు రావాలంటే జగన్ కనుమరుగు కావాలి. అప్పుడే యువత జీవితా లు బాగుపడతాయి. అధికారంలోకి రాగానే డీఎస్సీ ప్రకటిస్తాను..గ్రూప్ -1, గ్రూప్ -2లు నిర్వహిస్తాను. ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలను తీసుకొచ్చి మీకు ఉపాధి కల్పిస్తాను. ఇంటివద్ద నుంచే పని చేసుకునేలా వర్క్ ఫ్రమ్ హోం విధానం అమలుచేస్తాను. 2047 నాటికి ప్రపంచంలో భారతదేశం అతిగొప్ప ఆర్థికవ్యవస్థగా మారుతుంది. భారతీ యుల్లో తెలుగువారు అగ్రస్థానంలో ఉంటారు. తెలుగువారి జెండా ప్రపంచమంతా ఎగరాలన్నదే నా ఆశయం.. సంకల్పం. తెలుగు యువతే నా సారథులు





# సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లో హోరెత్తిన యువగళం

## పాదయాత్ర పొడవునా యువనేతకు స్వాగత నీరాజనాలు / చౌటపాపాయపాలెం బహిరంగసభకు వెల్లువెత్తిన జనసందోహం



సత్తెనపల్లి/పెదకూరపాడు: జగన్మోహన్‌రెడ్డి అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 179వరోజు సత్తెనపల్లి, పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో హోరెత్తింది. పిడుగురాళ్ల వావెళ్ల గార్డెన్స్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర కొండమోడులో సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. సత్తెనపల్లిలో మాజీమంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు కోడెల శివరాం, అబ్బూరి మల్లేశ్వరరావు తదితరులు యువనేతకు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలలతో లోకేష్‌ను యువనేతను సత్కరించారు. అడుగడుగునా హారతులతో మహిళల నీరాజనాలు పట్టారు. బాణాసంచా మోతలు, కార్యకర్తల కేరింతల నడుమ యువగళం యాత్ర ఉత్సాహంగా సాగింది. పాదయాత్ర దారిలో వివిధ వర్గాల ప్రజలు యువనేత ఎదుట తమ గోడు వెళ్లబోసుకుంటూ నాలుగేళ్ల సైకోపాలనలో నరకం చూస్తున్నామని ఆవేదన చెందారు. మరో తొమ్మిదినెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరికీ అండగా నిలుస్తుందనిభరోసా ఇస్తూ యువనేత ముందుకు సాగారు. చౌటపాపాయపాలెంలో జరిగిన బహిరంగసభకు భారీగా ప్రజలు హాజరయ్యారు. సభానంతరం పాదయాత్ర పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. పెదకూర పాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ నేతృత్వంలో యువనేతకు అపూర్వస్వాగతం లభించింది. రోడ్లకు ఇరువైపులా ప్రజలు యువనేతను చూసేందుకు బారులు తీరారు. 179వ రోజు యువనేత లోకేష్ 17.9 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2391.6 కి.మీ.లు పూర్తయింది. పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు రోజులపాటు యువనేత పాదయాత్ర కొనసాగనుంది.



















# డేట్ మారుతుంది కానీ పోలవరం ఫేట్ మారటం లేదు

సత్తెనపల్లి: జగన్ ఏపీ కమల్ హాసన్, అబద్దానికి ప్యాంటు, షర్ట్ వేస్తే అచ్చం జగన్ లానే ఉంటుంది, పోలవరం విషయంలో జగన్ చెప్పిన అబద్దాలు ప్రపంచంలో ఏ రాజకీయ నాయకుడు చెప్పలేదని యువనేత నారా లోకేష్ విరుచుకుపడ్డారు. సత్తెనపల్లి నియోజకవర్గం చౌటపాపాయపాలెంలో జరిగిన బహిరంగసభలో యువ నేత లోకేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోతే రాష్ట్ర ప్రభుత్వమే పోలవరం ప్రాజెక్ట్ కడతా అన్నాడు. ఇప్పుడు మాట మార్చాడు, మడమ తిప్పాడు. కేంద్రం డబ్బులు ఇస్తేనే పోలవరం అంటున్నాడు. 2020 డిసెంబర్, 2021 ఖరీఫ్, 2022 ఖరీఫ్, 2023 ఖరీఫ్, ఇప్పుడు 2025 ఖరీఫ్ అంటున్నాడు.ఒక నోటిపారుదల మంత్రి పోయాడు... రెండో నోటి పారుదల మంత్రి వచ్చాడు. డేట్ మారుతుంది కానీ, పోలవరం ఫేట్ మారటం లేదు. జగన్ కాఫర్ డ్యాం, డయాఫ్రం వాల్, గైడ్ బండ్ నాశనం చేసాడు.నిర్వాసితుల్ని నిండా ముంచేసాడు. పోయిన ఏడాది గోదావరి జిల్లాకి వెళ్లి, సెప్టెంబర్ లోగా నేనే డబ్బులు ఇస్తా, కేంద్రంతో పని లేదు అన్నాడు. నిన్న వెళ్లి,నాదేమీ లేదు, దేవుడు దయతో, మోడీ గారే బటన్ నొక్కాలని చేతులు ఎత్తేశాడు. భూమికి అదనంగా ఇస్తానన్న రూ.3.85 లక్షలు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద ఇస్తానన్న రూ.10లక్షల ప్యాకేజ్ అన్ని గాల్లో కలిసిపోయాయి. ప్రాజెక్టులుకట్టే చంద్రబాబు పోలవరం డ్యామ్ అయితే... ఉన్నవి కూలగొట్టే జగన్ మురుగు కాలువతో సమానం. టిడిపి సర్కారు ఐదేళ్లలో 72శాతం పనులు చేశాంకాబట్టే ధైర్యంగా, గర్వంగా బస్సులలో వేలాది మంది జనాన్ని తీసుకెళ్లి పోలవరం ప్రాజెక్టు చూపించాం. సైకో జగన్ నాలుగేళ్ల పాలనలో 7శాతం పనులు చేయక పోవడంతో ప్రాజెక్టు వద్దకి ఎవ్వరైనా వెళితే కేసులు నమోదు చేస్తున్నారు.

### సత్తెనపల్లి నేలపై పాదయాత్ర అదృష్టం

యువగళం.. మనగళం.. ప్రజాబలం. సత్తెనపల్లి అదిరిపోయింది. పల్నాడు ముఖద్వారం,వికటకవి తెనాలి రామకృష్ణుడు జన్మించిన నేల, స్వాతంత్ర్య సమర యోధుడు వావిలాల గోపాలకృష్ణయ్య పుట్టిన గడ్డ, పల్నాటి పులి కోడెల శివప్రసాద్ గారు అభివృద్ధి చేసిన నేల సత్తెనపల్లి. ఎంతో ఘనచరిత్ర ఉన్న నేలపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం. కార్యకర్తల్ని వేధించిన వారిని వదిలిపెట్టను. వడ్డీతో సహా చెల్లిస్తా. కాంబాబు అరాచకాలు నేను మర్చిపోను.టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించిన వారు సత్తెనపల్లిలో ఉన్నా సింగపూర్ పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తా. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటా.

### చిరంజీవి మాటల్లో తప్పేముంది?

చిరంజీవి మాట్లాడితే వైసిపి కుక్కలు అన్ని రోడ్ల పైకి వచ్చి మొరుగుతున్నాయి. ఆయన మాట్లాడిన దాంట్లో తప్పేముంది? సినిమా పరిశ్రమపై రాజకీయాలు చెయ్యొద్దు అన్నారు. ప్రత్యేక హోదా, ప్రాజెక్టులు, రోడ్ల నిర్మాణంపై దృష్టి పెట్టండి. సంక్షేమ పథకాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించండి అన్నారు. నాలుగేళ్ల మూడు నెలల్లో జగన్ పీకింది ఏమీ లేదు కాబట్టే వైసిపి కుక్కలకు కోపం వచ్చింది. అంబటి రాంబాబు డ్యాన్సులు వేసింది నిజం కాదా? సంజన, సుకన్యతో మాట్లాడింది నిజంకాదా?జరిగింది సినిమాలో పెడితేనే కోపం వస్తే మాకెంత కోపం రావాలి? చంద్రబాబుని, నన్ను, పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తూ కట్టు కథతో సినిమా తీసిన రోజు ఈ వైసిపి కుక్కలకు విలువలు గుర్తు రాలేదా?

### జగన్ పాలనలో రాష్ట్రం అంధకారాంధ్రప్రదేశ్

జగన్ పాలనలో రాష్ట్రం అంధకార ప్రదేశ్‌గా మారిపోయింది. విద్యుత్ ఉద్యోగులు కూడా జగన్ బాధితులే. విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు టిడిపి పూర్తి మద్దతు ఇస్తుంది. టిడిపి హయాంలో విద్యుత్ ఉద్యోగులకు 25%ఫిట్మెంట్ ఇస్తే జగన్ కేవలం 7% ఫిట్మెంట్ ఇచ్చాడు. మూడు డిఏలు పెండింగ్ పెట్టాడు. కాంట్రాక్టు ఉద్యోగస్తులను రెగులరైజ్ చేస్తానని మోసం చేసాడు. జిపిఎఫ్, పెన్షన్, లీవ్ ఫండ్‌లో ఉన్న రూ.12వేల కోట్లను పక్కదారి పట్టించాడు.పాదయాత్రలో జగన్ విద్యుత్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి. విద్యుత్ ఉద్యోగులు చెయ్యాల్సింది పెన్‌డౌన్, సెల్ డౌన్ కాదు.. జగన్‌కి కరెంట్ షాక్ ఇవ్వండి అప్పుడు కానీ దున్నపోతు ప్రభుత్వం నిద్రలేవదు.

### కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్‌లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు.



### దమ్ముంటే బిల్లులపై స్టిక్కర్లు వేయండి

జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. జగన్ కట్టింగ్ మాస్టర్. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్. జగన్ మహిళల్ని నమ్మించి మోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు.

### మహిళల కోసమే మహాశక్తిపథకం

2వేల 300కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు-నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం: ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30వేలు. 3)దీపం పథకం: ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం:- మహిళలకు ఉచిత ప్రయాణం.

### యువత భవితను దెబ్బతీసిన జగన్

జగన్ యువత భవిష్యత్తుపై దెబ్బకొట్టాడు.యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలిఅని జగన్ కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు,ప్రతిఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు,డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్నవారికీ ఫీజురీయింబర్స్మెంట్ పథకం రద్దుచేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం.నిరుద్యోగయువతకు యువగళం నిధికింద నెలకు రూ.3వేలు ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

### మోటార్లకు మీటర్లు - అన్నదాతకు ఉరితాళ్లు

జగన్ రైతులులేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆమీటర్లు రైతులకు ఉరితాళ్లు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి. టిడిపి మీకు అండగా ఉంటుంది. రైతుల బాధలుచూసాం.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం.

### ఉద్యోగులు, పోలీసులనూ వదల్లేదు!

జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు.ఇప్పుడు జిపిఎస్ అంటూకొత్త డ్రామా మొదలు పెట్టాడు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. అఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు.పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు.నేను ప్రతిరోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది. అఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది.ఇప్పుడు ఏకంగా పోలీసులకు ఇచ్చే అలవెన్స్ కూడా కోతపెట్టాడు జగన్. 15శాతం అలవెన్స్ కట్ చేసాడు. ఎస్ఐకి 10వేలు, హెడ్‌కానిస్టేబుల్‌కి 8 వేలు, కానిస్టేబుల్‌కి 6 వేలు కట్ చేసాడు. జగన్ తెచ్చిన జిఓ 79 రద్దుచేస్తాం. అలవెన్స్ యధా తథంగా ఇస్తాం.

### బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తాం

బీసీలు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూసాను. సైకోపాలనలో 26వేల బీసిలపై అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణచట్టం తీసుకొస్తాం.డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న, సీఐ ఆనందరావు వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు.అబ్దుల్ సలాం,కరీముల్లా,ఇబ్రహీం, మిస్బా, హజీరా. ఇలా ఎంతోమంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమకార్యక్రమాలు రద్దు చేసాడు. మసీదుల అభివృద్ధికి నిధులు కూడా ఇవ్వడం లేదు.

### టిడిపి హయాంలోనే సత్తెనపల్లి అభివృద్ధి

టిడిపి హయాంలోనే సత్తెనపల్లి అభివృద్ధి చెందింది. 2014 నుండి 2019వరకూ సత్తెనపల్లికి స్వర్ణయుగం. రూ.1400 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది టిడిపి. పల్నాటి పులి కోడెల శివప్రసాదరావు సత్తెనపల్లికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారు. తాగు,సాగు నీటి ప్రాజెక్టులు, సిసి రోడ్లు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు,టిడ్కో ఇళ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, మరుగుదొడ్లు, స్మశానాలను కూడా అభివృద్ధి చేసింది టిడిపి. చెరువులు నిర్మించి సత్తెనపల్లి పట్టణానికి తాగు నీరు అందించాం. మెయిన్‌రోడ్డు విస్తరించాం. ప్రభుత్వాసుపత్రిని నిర్మించాం.తారకరామ సాగర్, వావిలాల స్మృతి వనం ఏర్పాటుచేశాం. సత్తెనపల్లి నియోజకవర్గానికి కేంద్రీయ విద్యాలయ, బీసీ బాలికల గురుకుల పాఠశాల, ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలు తీసుకొచ్చింది తెలుగుదేశం.

### నోటిదూల రాంబాబు చేసిందేమిటి?

సత్తెనపల్లి ప్రజలు పాలిచ్చే ఆవుని కాద నుకొని తన్నే ఆంబోతుని తెచ్చుకున్నారు. సత్తెనపల్లిని అభివృద్ధి చేస్తాడని అంబటి రాంబాబుని గెలిపించారు. రాంబాబు నాకు పనితగ్గించాడు. సత్తెనపల్లిలో వైసిపి కార్య కర్తలు, నాయకులే ఆయనకి ముద్దుగా నోటి దూల. కాంబాబు అని పేరు పెట్టుకున్నారు. మన రాష్ట్రం దరిద్రం.. నోటిదూల. కాంబాబు నీటిపారుదల శాఖా మంత్రి కూడా అయ్యాడు. నీటి పారుదల శాఖా మంత్రిగా కంటే...నోటి పారుదలశాఖా మంత్రిగా అతను ఫేమస్. డయాఫ్రం వాల్ గురించి తెలియదు కానీ... సంజన గురించి తెలుసు.. పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేడు కానీ...సుకన్య ఎక్కడికి రావాలో చెబుతాడు.. నోటిదూల కాంబాబుకి పగలువాగుడు...రాత్రి గోకుడు... ఇదే పని. హస్కీ వాయిస్‌తో సుకన్యా ఇంకేం చెయ్యదా? అన్నిచేస్తారా అంటాడు. పోలవరం ప్రాజెక్టుకి నిధులు కావాలని ఏ రోజూ ఢిల్లీ వెళ్లని కాంబాబు సిగ్గులేకుండా పవన్ కళ్యాణ్ గారి సినిమా బ్రో సినిమా మీద ఫిర్యాదు చెయ్యడానికి ఢిల్లీ వెళ్లాడు.

### నాలుగేళ్లుగా ఏం చేశారు?

రాజుపాలెంమండలం నుంచి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నా. గత నాలుగేళ్లలో ఈమండలంలో ఒక్క జగనన్న కాలనీలోనైనా ఒక్క ఇల్లయినా కట్టారా? బీసీ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణానికి చంద్రబాబుగారు 38 కోట్ల నిధుల్ని మంజూరు చేయిస్తే ఈనాలుగేళ్లలో ఒక్క ఇటుకైనా పెట్టావా నోటిదూల కాంబాబు. పులిచింతల పునరావాస కాలనీల ప్రజల ఇబ్బందుల్ని ఏనాడైనా పట్టించుకున్నాడా? కొండమోడులో అవినీతి అనకొండ కాంబాబు అక్రమ మైనింగ్‌పై వైకాపా నాయకులు కోర్టుకెక్కారు.

### మండలానికో బ్రోకర్‌తో దోపిడీ!

మొన్నటి వరకు తమ్ముడు,ఇప్పుడు అల్లుడు, మండలానికి ఒక బ్రోకర్ని పెట్టుకొని దోచేస్తున్నాడు.ఋషికొండలా నకరికల్లు, రాజుపాలెం కొండలకి గుండు కొట్టి కోట్లు కొల్లగొడుతున్నాడు. చికెన్ వేస్టే తరలించే వాళ్ల దగ్గరా.. పువ్వుకాయల అమ్మే బండ్లు దగ్గరా వసూళ్లు చేస్తున్నాడంటే ఎంతకి దిగజారిపోయాడో అర్థం అవుతోంది. పారిశుద్ధ కార్మికుల ఉద్యోగాలు వేయించడంలోనూ, వారి వేతనాల్లోనూ కాంబాబు వాటాలు అడుగుతున్నాడు.

### పేదల ఇళ్లలోనూ అడ్డగోలు దోపిడీ

2019 ఎన్నికలకు ముందు సత్తెనపల్లి లో సెంటు స్థలం లేని అంబటి ఇప్పుడు అవినీతి సొమ్ముతో నియోజకవర్గమంతా పొలాలు, స్థలాలు కొనేశాడు. కొట్టేశాడు. సత్తెనపల్లి వినాయక హోటల్లో తురక అనిల్ అనే యువకుడు చనిపోతే ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన ఐదు లక్షల్లో రెండున్నర లక్షలు ఇస్తేనే చెక్కు ఇస్తానన్న అవినీతి కాంబాబు. రైతుల్ని బెదిరించి ఎకరా 10లక్షలకి కొని సెంటు స్థలాల కోసం ప్రభుత్వానికి ఎకరా 40లక్షలకి అమ్మేసాడు కాంబాబు. 2 కోట్లకి భూమి కొని ఎస్టీపీ ప్లాంట్ కోసం ప్రభుత్వానికి 8 కోట్లకే అమ్మేందుకు కాంబాబు ప్రయత్నిస్తున్నాడు.

### ఒక్కపిల్లకాల్వ అయినా తవ్వించావా?

మైకుల ముందు రంకెలు వేయడం కాదు.. ఇరిగేషన్ మంత్రిగా ఒక్కపిల్ల కాలువ అయినా తవ్వించావా? 2018లో గోదావరి, పెన్నా నదుల అనుసంధానానికి సత్తెనపల్లి నియోజకవర్గం నకరికల్లు లోనే చంద్రబాబు శ్రీకారం చుట్టారు.. దేశంలోనే తొలినదుల అనుసంధానంతో అద్భుత ఫలితాలు తెచ్చిన చంద్రన్న ప్రయత్నాలని ఒక్క అడుగు కూడా ముందుకు తీసుకువెళ్ళలేదు కాంబాబు. టిడిపి పాలనలో 1500 కోట్లతో ప్రారంభించిన అభివృద్ధి పనులు పూర్తి చేసి వుంటే సత్తెనపల్లి నియోజకవర్గం ఒక రేంజిలో ఉండేది. 80శాతం టిడిపి సర్కారు పూర్తి చేసిన టిడ్కో ఇళ్లను 20శాతం పూర్తి చేయలేని చేతకాని మంత్రి.

### గంజాయికి అడ్డాగా మార్చేశాడు!

వైకాపా పాలనలో గంజాయి అడ్డాగా సత్తెనపల్లి నియోజకవర్గం మారిపోయింది. ఏ2 విజయసాయిరెడ్డి బంధువులు సేఫ్ ఫార్మా కంపెనీలో ఉగ్రవాదులకి అవసరమైన డ్రగ్స్ తయారుచేస్తుంటే...మంత్రిగా ఏం చేస్తున్నావు కాంబాబు. ఓటమి భయంతో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వేధిస్తున్నాడు. ధూళిపాళ్లలో ఉచిత వైద్యశిబిరానికి అనుమతిచ్చారని దళిత ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయించాడు కాంబాబు.

### ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి ఇస్తాం

2024లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం. సత్తెనపల్లిలో భారీ మెజారిటీతో టిడిపిని గెలిపించండి. వాటర్ గ్రిడ్‌పథకం ద్వారా ప్రతిఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. పేదలకు టిడ్కో ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు అందిస్తాం. మేజర్ స్టేడియం, షాది ఖానా భవనాల్ని పూర్తిచేస్తాం. చెక్‌డాంల పనులను పూర్తిచేసి నీరందిస్తాం. పేరేచర్ల నుంచి కొండమోడ వరకు ప్రధాన రహదారి విస్తరిస్తాం. సత్తెనపల్లి అచ్చంపేటరోడ్డులోని రైల్వే ఓవర్ బ్రిడ్జిని కేంద్రంతో సంప్రదించి అమలు అయ్యేలాచేస్తాం.రాజుపాలెం నకరికల్లుమండలాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పిస్తాం.కన్నా లక్ష్మీనారాయణని ఆశీర్వదించండి,టిడిపిని గెలిపించండి. పులిచింతల పునరావాస కాలనీలని నగర పంచాయతీలతో సమానంగా అభివృద్ధి చేస్తాం.



# గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలి:

## కొండమోడు గ్రామస్తులు

సత్తెనపల్లి నియోజకవర్గం కొండమోడు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామం కోటనెమలిపురి పంచాయతీతో ఉంది.మా గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలి.గ్రామంలో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయాలి.30 ఏళ్లుగా అటవీ భూమిలో నివాసం ఉంటున్న వీరమ్మకాలనీ, టి.యన్.నగర్ ప్రజలకు ఇంటి పట్టాలు ఇప్పించాలి.గ్రామంలో సరిగా రోడ్లు లేవు..డ్రైనేజీ, సీసీ రోడ్లు లేక ఇబ్బందులకు గురవుతున్నాం. గ్రామంలో అందరూ కూలీ పనులపై ఆధారపడేవారే..వ్యవసాయ భూములు ఇప్పించాలి.

### గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తాం

జగన్మోహన్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయి... పనులు మాత్రం గడపదాటడం లేదు.ఎన్నికల సమయంలో 500 జనాభా దాటిన గ్రామాలను పంచాయతీలుగా మారుస్తామని హామీ ఇచ్చిన జగన్ ఆ తర్వాత గాలికొదిలేశారు.ప్రజల దాహార్తిని తీర్చేందుకు కేంద్రం ఇస్తున్న నిధులను వినియోగించుకోవడంలో సైకో జగన్ ఫెయిలయ్యాడు.జల్ జీవన్ మిషన్ అమలులో రాష్ట్రం 18వ స్థానంలో ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చాక ఇంటింటికీ కుళాయి అందించి, స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. అటవీ భూముల సమస్యను కేంద్రంతో మాట్లాడి పరిష్కారానికి చర్యలుత తీసుకుంటాం. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తాం.

# రోడ్లు విస్తరించాలి:

## అనుపాలెం గ్రామస్తులు

సత్తెనపల్లి నియోజకవర్గం అనుపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతి పత్రం అందించారు.గత ప్రభుత్వం గోదావరి ద్వారా పెన్నాఇంటర్ లింక్ ద్వారా హరిచంద్రపురం నుండి నకరికల్లు సాగర్ కాలువలోకి నీరు తీసుకుని వచ్చేలా ఫస్ట్ పేజ్ లో రూ.6 వేల కోట్లతో మొదలు పెట్టారు. ఇది పూర్తైతే 9 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది.కానీ ప్రభుత్వం మారిన తర్వాత మంత్రి అంబటి రాంబాబు పట్టించుకోలేదు. అక్కడకు చేర్చిన మోటార్లు, పైపులు చెదలు పట్టిపోతు న్నాయి. కృష్ణా ఎగువ భాగాన వరదలు లేని కారణంగా ఇంతవరకూ సాగర్ కు నీరు రాలేదు. గోదావరి - పెన్నా అనుసంధానం పూర్తైతే ఈపాటికే మా ప్రాంత రైతులు వరినాట్లు వేసుకునేవారు.టీడీపీ వచ్చిన తర్వాత గోదావరి - పెన్నా నదుల అనుసంధానంతో పాటు రోడ్ల విస్తర ణ చేసి ప్రాణాలు కాపాడాలి.మా ప్రాంతం నుండి పేరేచర్ల వెళ్లాలంటే ప్రాణాలు పణంగా పెట్టి వెళ్లాల్సి వస్తోంది. 50 కి.మీ దూరం ఉన్న పేరే చర్లకు వెళ్లే సమయంలో ప్రతిరోజూ రెండు ప్రమాదాలు జరుగుతున్నాయి.

### పాడైపోయిన రోడ్లు పునర్‌నిర్మిస్తాం

రాష్ట్రంలో రైతుల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నదుల అనుసంధానికి శ్రీకారం చుట్టిన దార్శనికుడు చంద్రబాబునాయు డు. అందులో భాగంగానే పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేశారు. హరిశ్చంద్రపురం వద్ద పెన్నా అనుసంధానానికి శ్రీకారం చుట్టారు. 51 నెలల క్రితం అధికారం చేపట్టిన దిక్కుమాలిన ముఖ్యమంత్రి ప్రాజెక్టుల గేట్లకు గ్రీజ్ కూడా పెట్టలేని దిక్కుమాలిన స్థితిలో ఉన్నాడు.టీడీపీ ఐదేళ్ల లో 68,294 కోట్లు సాగునీటి ప్రాజెక్టులపై ఖర్చు చేస్తే వైసీపీ రూ.22 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది.టిడిపి అధికారంలో రాగానే గోదావరి -కృష్ణా - పెన్నా నదుల అనుసంధానం చేసి రాష్ట్రంలో సాగు,తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం.రాష్ట్రంలో పాడైపోయిన రోడ్ల న్నింటినీ పునర్నిర్మాణం చేస్తాం, గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడతాం.

# తాగునీటి సమస్య: నాగిరెడ్డిపాలెం గ్రామస్తులు

పెదకూరపాడు నియోజకవర్గం నాగిరెడ్డిపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో ఉప్పునీరు వస్తుండటంతో తాగునీటి సమస్య ఎక్కువగా ఉంది. గ్రామంలోని 130 ఎకరాల చెరువులో కొంత భాగాన్ని మంచినీటికి ప్రత్యేకంగా ఏర్పాటుచేయాలి.130 ఎకరాల చెరువు కింద 400 ఎకరాల ఆయకట్టుంది. దాన్ని అభివృద్ధి చేస్తే ఆ పరిధిలోని రైతులకు మేలు చేకూరుతుంది. గ్రామంలో మురుగునీటి సమస్య ఉంది... సైడు కాల్వలు ఏర్పాటు చేయాలి.

### సాగు, తాగునీరు అందిస్తాం

లీటరు వెయ్యిరూపాయల నీళ్లు తాగే జగన్మోహన్ రెడ్డికి పేదప్రజల నీటికష్టాలు పట్టడం లేదు.కేంద్రం జల్ జీవన్ మిషన్ కింద ఇచ్చే నిధులను కూడా ఉపయోగించలేని అసమర్థుడు జగన్ రెడ్డి.టిడిపి అధికారంలోకి రాగానే చెరువు బాగుచేసి నాగిరెడ్డిపాలెం రైతులకు సాగు,తాగునీరు అందజేస్తాం.గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం.

# అస్తవ్యస్థంగా డ్రైనేజీ వ్యవస్థ : బెల్లంకొండ గ్రామస్తులు

పెదకూరపాడు నియోజకవర్గం బెల్లంకొండ గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.బెల్లంకొండ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. మురుగునీరు వెళ్లే మార్గంలేక కంపుకొడుతోంది.బెల్లంకొండ ఎంతో చరిత్ర కలిగిన కొండ. ఆ కొండపై శివాలయం కూడా ఉంది. దాన్ని పర్యాటక ప్రదేశంగా ప్రకటించాలి.వైసీపీ నేతలు సర్పంచ్ పదవిని ఉత్సవవిగ్రహంలా మార్చారు. గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలూ లేవు.గ్రామంలో తాగునీటి సమస్య ఉంది..పరిష్కరించాలి.

### అదనపు నిధులిచ్చి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తాం

జగన్ రెడ్డి ఏలుబడిలో రాష్ట్రంలో అవినీతి కంపుకొడుతుంటే... డ్రైనేజీలు లేక గ్రామాలు దుర్గంధం వెదజల్లుతున్నాయి. గ్రామ పంచాయితీలకు కేంద్రం విడుదల చేసిన 14,15 ఫైనాన్స్ కమిషన్ నిధులు 9వేల కోట్లను జగన్ ప్రభుత్వం దొంగిలించింది.గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 25వేల కి.మీ.ల సిసి రోడ్లు వేశాం.దీంతో గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా నిధుల్లేని దుస్థితి నెలకొంది.టిడిపి అధికారంలోకి రాగానే గ్రామపంచాయితీలకు అదనపు నిధులిచ్చి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తాం.బెల్లంకొండ శివాలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం.వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం.

# పరిహారం డబ్బులు అందలేదు: పులిచింతల ముంపు గ్రామాల ప్రజలు

పెదకూరపాడు నియోజకవర్గం పులిచింతల ముంపు గ్రామాలైన అర్ అండ్ అర్ సెంటర్, న్యూ చిట్యాల గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామాల్లో పులిచింతల ప్రాజెక్టు ముంపునకు గురైన 700 కుటుంబాలు ఉన్నాయి. మేము మా తాతల తరం నుండి కేతవరం నరసింహస్వామి భూములకు శిస్తు కట్టుకుంటూ 7,500 ఎకరాలు సాగుచేసుకుంటున్నాం. మా పొలాలు మొత్తం పులిచింతల ప్రాజెక్టు కింద ప్రభుత్వం తీసుకుంది.

2009లో అప్పటి ప్రభుత్వం ఎకరాకు 1.5లక్షలు ఇస్తామని చెప్పి ఖాళీ చెక్కులు ఇచ్చారు. ఆ డబ్బులు ఇప్పటికీ అందలేదు. భూమి దేవస్థానానిది అని, పరిహారం ఇవ్వమని అధికారులు చెబుతున్నారు. జీవనాధారం కోల్పోయిన ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం ఇప్పించాలి. జీవనోపాధి కోల్పోయి పక్క గ్రామాల్లో కూలీ పనులకు వెళ్తున్నాం.మీ ప్రభుత్వం వచ్చాక మా బతుకుదెరువు కోసం గేదెలు, గొర్రెలు ఇప్పించాలి.

ప్రాజెక్టు కట్టేటప్పుడు మా కుటుంబంలోని పిల్లలు చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. కానీ ఇప్పటికీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. కేతవరం వజ్రలక్ష్మీ నరసింహస్వామి స్వయంభుగా వెలిసిన స్వామి విగ్రహం ముంపు గ్రామమైన కొండమీద పెట్టారు.. ఆ గుడి దగ్గరకు వెళ్లాలంటే రోడ్డు లేదు, కరెంట్ లేదు. న్యూ చిట్యాల ఏర్పడి 15 ఏళ్లు అవుతున్నా ఇంత వరకూ స్మశానం లేదు. శ్మశానం ఏర్పాటు చేయాలి.

### పులిచింతల ముంపు గ్రామాల ప్రజలకు న్యాయం చేస్తాం

ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో ముంపు బాధితులకు పరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.దీర్ఘకాలంగా పులిచింతల ముంపు గ్రామాల ప్రజలకు పరిహారం అందకపోవడం దురదృష్టకరం.అధికారంలోకి వచ్చాక సాంకేతిక, న్యాయపరమైన చిక్కులను తొలగించి పులిచింతల ముంపు గ్రామాల ప్రజలకు న్యాయం చేస్తాం. కేతవరం లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రహదారి, విద్యుత్ ఏర్పాటుచేస్తాం. ముంపు గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, శ్మశానం ఇతర మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం. స్థానికంగా ఉన్న వనరులను వినియోగించి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాం.











## ఎపీలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు దుర్వినియోగం

**రాజ్యసభలో కనకమేడల రవీంద్రకుమార్ ఆవేదన**



ఢిల్లీ (చైతన్యరథం): వైసీపీ సర్కార్ రాష్ట్రంలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని తెలుగుదేశం ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ రాజ్యసభలో ఆరోపించారు. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు, అధికార పార్టీ నాయకులు ఎస్సీ, ఎస్టీల భూముల్ని రాజేస్తున్నారని ఆయన రాజ్యసభ దృష్టికి తెచ్చారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక కింద కేంద్రం కేటాయించిన మొత్తం నిధులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దారి మళ్లిస్తోందని తెలిపారు. తాజాగా ఎస్టీ భూములపై చట్ట సవరణ తెచ్చి.. భూములను అధికార పార్టీ నేతలకు కట్టబెట్టేం దుకు సహకరిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, రాత్రి, పగలు తేడా లేకుండా ఎస్సీ మహిళలపై అత్యాచారాలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను దుర్వినియోగం చేస్తున్నారని వెల్లడించారు. వారి ప్రయోజనాలను కేంద్రం పరిరక్షించాలని కోరారు.

## గుంటూరు న్యాయస్థానం సంచలన తీర్పు

- **రేపల్లెలో సామూహిక అత్యాచార దోషులకు 20 ఏళ్లు జైలు శిక్ష**
- **భర్తను కొట్టి, భార్యపై అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు కామాంధులు**

గుంటూరు (చైతన్యరథం): గతేడాది రేపల్లె రైల్వేస్టేషన్‌లో ఓ మహిళపై సామూహిక అత్యాచారం జరగడం తెలిసిందే. కూలి పనుల కోసం వచ్చిన వలస కార్మికులు రైల్వే స్టేషన్‌లో నిద్రిస్తుండగా, భర్తను కొట్టిన కామాంధులు... మహిళను ప్లాట్ ఫాం చివరికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ కేసులో బుధవారం తీర్పు వెలువడింది. దోషులకు గుంటూరు న్యాయ స్థానం 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. 2022 మే 1న అత్యా చార ఘటన జరిగింది.

ప్రకాశం జిల్లాకు చెందిన మహిళపై ముగ్గురు అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఈ సామూహిక అత్యా చారం కేసులో ముగ్గురినీ అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబం ధించి గుంటూరు 4వ అడిషనల్ జిల్లా సెషన్స్ కోర్టులో విచా రణ జరిగింది. నిందితులు నేరానికి పాల్పడినట్టు ప్రాసిక్యూషన్ సమర్పించిన అధారాలతో నిర్ధారణ అయింది. ఈ కేసులో ఏ1, ఏ2కు జైలుశిక్ష విధించారు. ఏ3 మైనర్ కావడంతో తెనాలి పోక్సో కోర్టులో విచారణ జరుగుతోంది.

# తప్పుడు కేసులతో టీడీపీని అడ్డుకోలేరు

- **కార్యకర్తలు చిందించిన ప్రతి రక్తపు బొట్టుకూ సమాధానం చెబుతాం**
- **నేటి చర్యకు రేపు ప్రతిచర్య ఉంటుందని అచ్చెన్నాయుడు హెచ్చరిక**

అమరావతి: పుంగనూరు, అంగళ్లులో రచ్చ చేసి, దాడులకు ఉసిగొల్పిన జగన్‌రెడ్డి.. చంద్ర బాబుపై కేసు నమోదు చేయించడం ఆయన ఆత్మ న్యూనతకు అద్దం పడుతోందని టీడీపీ రాష్ట్ర అధ్య క్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై నారా చంద్ర బాబు చేపట్టిన యుద్ధభేరితో జగన్‌రెడ్డి వెన్నులో వణుకు మొదలైందని బుధవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో చంద్ర బాబు సంధించే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, రోడ్ షోలకు వస్తున్న జనాదరణ చూసి అసహనం తో తప్పుడు కేసులతో భయపెట్టేందుకు ప్రయత్ని స్తున్నారు. జగన్‌రెడ్డి చేస్తున్న పిల్ల చేష్టలు చూస్తుం టే జాలేస్తోంది. తెలుగుదేశంపార్టీ పర్యటనకు సం బంధించిన షెడ్యూల్ ఇచ్చిన తర్వాత ఆ ప్రాంతం లో వైసీపీ కార్యకర్తల ర్యాలీలు, ధర్నాలకు అధికా రులు ఎలా అనుమతిస్తున్నారు? జెండాలు పట్టు కుని రెచ్చగొట్టింది ఎవరు? పులివెందులలో కారు లో వచ్చి రెచ్చగొట్టి, టీడీపీ శ్రేణుల తిరుగుబాటుతో వైసీపీ నేతలు తోక ముడిచారు. తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో కనిపిస్తున్న ఉత్సాహం, చంద్రబాబు సభ లకు, లేవనెత్తిన అంశాలకు ప్రజల నుండి మెరు గైన స్పందన వస్తుండడంతో.. ఏం చేయాలో తెలి యని స్థితిలో దాడులకు తెగబడుతున్నాడు. దాడు లు చేసిన వారిని వదిలేసి, బాధితులపై కేసులు పెట్టడం జగ్లక్‌రెడ్డికే చెల్లింది. ఎన్ని కేసులు పెడతా వో పెట్టుకో.. ఎంత మందిని అరెస్టు చేస్తావో చేసు కో. బాధింపబడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుంది.న్యాయం చేస్తుంది. అదే



సమయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఒంటి నుండి చిందిన ప్రతిరక్తపు బొట్టుకూ బదులు చెప్పి తీరుతామని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై వాడి - వేడి చర్చ

- **సభలో దుమారం రేపిన రాహుల్ గాంధీ వ్యాఖ్యలు**
- **మణిపూర్‌పై మౌనంతో ప్రధాని మోడీ హిందూస్తాన్ ను విధ్వంసం చేశారు**
- **కాంగ్రెస్ నేతను ఎద్దేవా చేసిన అమిత్ షా**
- **మోడీపై దేశ ప్రజలకు పూర్తి విశ్వాసం ఉంది**
- **రైతుల రుణమాఫీ కాదు... రుణాల అవసరం లేకుండా చేయడమే మా విధానం**

లోక్ సభలో మోడీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై బుధవారం నాడు రెండోవ రోజు వాడి - వేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష సభ్యులు మణిపూర్ హింసపై ప్రధాని నరేంద్ర మోడీ మౌనాన్ని తీవ్రంగా విమర్శించగా... హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు అధికార పార్టీ సభ్యులు మోడీ నాయకత్వాన్ని, ఆయన పాలనలో దేశం సాధించిన ప్రగతిని శ్లాఘించారు.

నిన్న చర్చ ప్రారంభించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానిపై ఘాటు విమర్శలు చేశా రు. ప్రధాని మోడీ మౌనం, నిష్క్రియా పరత్వంతో మణిపూర్ రెండుగా విడిపోయిందని, ఆ రాష్ట్రాన్ని మోడీ భారతదేశంలో అంతర్భాగంగా భావించడం లేదని, ఇది దారుణమని వ్యాఖ్యానించారు. మణి పూర్ ఘటనల పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించి భారతమాతను, హిందూస్తాన్‌ను చంపేశారని తీవ్ర మైన వ్యాఖ్యలు చేశారు. దీంతో సభలో గందగోళం నెలకొంది. మోడీని రావణునితో పొల్చుతూ...



ప్రధాని కూడా కేవలం ఇద్దరు వ్యక్తులు అమిత్ షా, అదానీ మాటలనే వింటారని ఇతరలను ఎవరిని లెక్క చేయరని రాహుల్ అన్నారు.

తన ప్రసంగ ప్రారంభంలో... మొదదు కంటే హృదయం నుంచి వచ్చే మాటలు ఇతరుల హృదా యాలకు బాగా హత్తుకుంటాయని అందుకునే తాను తన హృదయవాణిని వినిపిస్తానని రాహుల్ అన్నారు. తన మణిపూర్ సందర్శనలో... ఒక పున రావాస శిబిరంలో ఒక మహిళతో మాట్లాడినప్పు డు... తనకున్న ఒకేఒక్క బిడ్డను కాల్చి చంపారని, ఆ బిడ్డ శవంతో రాత్రాంత గడిపానని చెప్పడంతో తాను ఎంతో వేదనకు గురయ్యనని కాంగ్రెస్ నేత తెలిపారు. తన తల్లి ఇదే సభలో ఉంటే... మరో తల్లి భరతమాత మణిపూర్‌లో హత్యకు గురైందని పలుసార్లు రాహుల్ వ్యాఖ్యానించడంతో అధికార పార్టీ సభ్యులు తీవ్ర అభ్యంతరాలు వెలిబుచ్చారు.

తన ప్రసంగంనంతరం రాహుల్ గాంధీ బీజేపీ సభ్యులకు గాలిలో ముద్దులు విసిరి అభ్యంతరక రంగా వ్యవహరించారని కేంద్ర మంత్ర స్మృతి ఇరాని సభ దృష్టికి తీసుకొచ్చారు.

కేంద్ర గృహశాఖ మంత్రి అమిత్‌షా మాట్లాడు తూ...కాంగ్రెస్‌పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం పూర్తిగా రాజకీయ ప్రేరితమని..ప్రధాని మోడీ పట్ల దేశ ప్రజల పూర్తివిశ్వాసం ఉందని ఆయన అన్నా రు. గత తొమ్మిది సంవత్సరాల్లో మోడీ దేశ ప్రగతి, ప్రతిష్టలను పెంచే దిశలో 50కి పైగా ప్రధాన నిర్ణ యాలు తీసుకున్నారని... ప్రజల ను మభ్య పెట్టడా నికే ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన వ్యా ఖ్యానించారు. 30ఏళ్ల తరువాత లోక్ సభలో పూర్తి మెజారిటీతో మోడీ 2014లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని... అప్పటి నుంచి ఒక్కరోజు కూడా శెలవు తీసుకోకుండా రోజుకు 17 గంటలు పనిచేసిన ఏకైక ప్రధాని అని అమిత్ షా పేర్కొన్నారు. రెండో సారి ప్రధానిగా కొనసాగుతున్న మోడీకి వ్యతి రేకంగా లోక్‌సభలో ప్రవేశపెట్టబడిన మొదటి అవి శ్వాస తీర్మానంపై చర్చ గురువారం నాడు పూర్తయి ప్రధాని మోడీ సమాధనంతో ముగుస్తుంది.

రుణాల మాఫీ గురించి అమిత్ షా ఆసక్తి కరమైన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ రుణాల మాఫీ గురించి తరుచుగా మాట్లాడుతుందని.. మేం అలా కాకుండా రైతులకు రుణాలు అవ సరం లేకుండానే చేసేవిధంగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అధికార బీజేపీ వైఖరిని వెల్లడిం చారు. స్వతంత్ర పోరాటంలో ఆగష్టు 9వ తేదినే మహత్మగాంధీ కిట్ ఇండియా పిలుపునిచ్చారని ఆస్ఫూర్తితో ప్రధాని మోడీ అవినీతి, కుటుంబ రాజకీయాలకు భరత వాక్యం పలికారని షా వివరించారు.

# అంగళ్లు, పుంగనూరు ఘటనలపై జుడీషియల్ విచారణ జరిపించాలి

- **టీడీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులపై కేంద్ర హెూం సెక్రటరీకి వర్ల రామయ్య లేఖ**
- **అనంతపూర్ డీఐజీ, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల ఎస్పీలపై కూడా విచారణ జరిపించాలని డిమాండ్**

అమరావతి: రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యు డు వర్ల రామయ్య విమర్శించారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాలలో టీడీపీ కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తు న్నారన్నారు. అన్నమయ్య జిల్లా అంగళ్లు, చిత్తూరు జిల్లా పుంగనూరు ఘటనలపై ఘటనపై జుడీషియల్ విచారణ చేయించా లంటూ కేంద్ర హెూం శాఖ సెక్రటరీకి బుధవారం వర్ల రామయ్య లేఖ రాశారు. అనంతపూర్ డీఐజీ, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల ఎస్పీలపై కూడా విచారణ జరిపిం చాలి. అనంతపూర్ డీఐజీ పరిధికి అవల ఉండే అఫీసర్‌ను విచారణఅధికారిగా నియ మించాలని కోరారు. అరెస్టులకు సంబం ధించి పోలీసులు సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించడం లేదు. ఒకే ఘటనపై అనేక ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయకూడదనే నిబం ధనను పాటించడం లేదు. ఎటు వంటి ఆధారాలు లేకపోయినప్ప టికీ హత్యాయత్నం కేసులు నమోదు చేస్తున్నారు. బలవం తపు అంగీకార పత్రాలు తీసుకుని నేరం ఒప్పుకోవాలంటూ ఒత్తిడి చేస్తున్నా రు. అరెస్టు చేసిన వారిని మేజి స్ట్రేట్ ముందు హాజరుపరచడం లేదు. రాష్ట్రంలో పాతకాలపు పాలె గాళ్ల పాలన సాగుతోంది. చంద్ర బాబు యాత్ర మార్గంలోకి వైసీపీ గూండాలను అనుమతించి వారికి నిరసన తెలిపే హక్కు ఉందంటూ ఎస్పీ మాట్లాడుతున్నారు. అధికార వైసీపీ నాయకుల కళ్లలో ఆనందం చూసేందుకు కొంతమంది పోలీసు అధికారులు వ్యవహరిస్తున్నారు. అనం తపూర్ డీఐజీ, చిత్తూరు, అన్నమ య్య ఎస్పీలు వైసీపీ నాయకుల ఆదేశాల మేరకు పనిచేస్తున్నారు. నిష్పాక్షిక విచారణ చేస్తే ఎన్.ఎస్.జీ కమేండో గాయపడిన అంగళ్లులో ఎమ్మెల్యే ద్వారకానాథ్‌రెడ్డి ప్రక్క నే ఉన్న రైస్ మిల్లులో కూర్చుని సీసీ టీవీ ఫుటేజీని పర్యవేక్షిస్తున్న విషయం బయట పడుతుంది. భీమగానిపల్లెలో సైతం ఇటు వంటి కుట్రకే ప్రణాళిక సిద్ధం చేసి



అమలుచేశారు. ఘటన 4 వ తేదీ జరిగితే ఎఫ్ఐఆర్ 8 వ తేదీన పెట్టారు. చిత్తూరు జిల్లా అంగళ్లులో తెదేపా కార్యకర్తలపై 400 మంది వైసీపీ గూండాలు రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఎన్.ఎస్.జీ రక్షణ వలయంలోని ప్రతిపక్షనేత చంద్రబాబుపై దాడి జరుగుతుంటే పోలీసులు విగ్రహాల్లా చూస్తూ ఉండిపోయారు. దాడికి గురైన వారిపై ఒకే ఎఫ్ఐఆర్‌తో ఐపీసీ 307 సెక్షన్ కింద హత్యయత్నం కేసులు నమోదు చేసి 20 మంది తెదేపా నాయకులను రిమాండ్‌కు పంపారు. మరో ఎఫ్.ఐ.ఆర్‌తో ఒక సినిమా కథ సృష్టించి వైసీపీ వారిని చంపేందుకు కుట్రపన్నారం టూ టీడీపీ నాయకులపై కేసులు నమోదు చేశారు. తెలుగు, ఇంగ్లీషురాని 6వ తరగతి చదివిన డ్రైవర్‌తో తప్పుడు అంగీకారపత్రం తీసుకుని టీడీపీ వారిని అదుపులోకి తీసుకున్నారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకానాథ్‌రెడ్డి ఒత్తిడితో పోలీసులు వరుసపెట్టి ఎఫ్.ఐ.ఆర్ లు నమోదుచేస్తూ టీడీపీ నాయకులను, కార్యకర్తలను అదుపు లోకి తీసుకుంటున్నారు. భీమగాని పల్లె క్రాస్ రోడ్‌లో సైతం చంద్రబాబునాయుడి యాత్రను అడ్డుకుని దాడికి పాల్పడ్డారు.

చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికేందుకు ఎదురుచూస్తున్న టీడీపీ కార్యకర్తలపై పోలీసులు విచక్షణా రహితంగా భాష్పవాయువు తూటాలు ప్రయోగించి లాఠీఛార్జ్ చేశారు. గుర్తుతెలియని వైసీపీ గూండాలు టీడీపీ కార్యకర్తలపై రాళ్లదాడి చేశారు. దాదాపు 40 టీడీపీ కార్యకర్తలు గాయాల పాలయ్యారు. దీనిపై ముందుగానే పథనం ప్రకారం వ్యవహరించిన చిత్తూరు ఎస్పీ ప్రెస్ మీట్ పెట్టి టీడీపీ వారు పోలీసులపై దాడికి పాల్పడ్డారంటూ బాధితులపైనే ఆరోపణలు చేశారు. దాడికి సంబంధించి పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు ఎస్పీ సమాధానం చెప్పలేక విలేకరులపై చిరుబురులాడారు. చిత్తూరు ఎస్పీ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడిని ఏ1గా కేసు నమోదు చేస్తామని ముందే చెప్పారు. అనంతపూర్ డీఐజీ సైతం ఈ ఘటనను పోలీసులపై దాడిగా వర్ణించారు.

నర్సీపట్నంలో పనిచేస్తున్న సమయంలో ఇదే ఎస్పీపై కస్టోడియల్ టార్చర్ కేసు ఉంది. హైకోర్టు సైతం ఎస్పీపై విచారణకు అదేశించింది. చిత్తూరులో ఇప్పటికే దాదాపు 250 మంది టీడీపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేశారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోంది. ఘటనపై జుడీషియల్ విచారణ చేయించా లని వర్ల రామయ్య కోరారు.

# రాష్ట్రంలో నేరగాళ్ల పక్షంగా పోలీసులు!

ఆంధ్రప్రదేశ్‌లో నేరగాళ్ల వర్గంగా పోలీసు వ్యవస్థ వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలకు మంట కలిసిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పౌరజీవనం ప్రమాదంలో పడింది. పౌర హక్కులకు రక్షకులుగా పనిచేయాల్సిన పోలీసులు అధికార పార్టీ నాయకుల సేవలో తరిస్తున్నారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ ఏపీ పోలీసుల నిఘంటువులో మరుగున పడిపోయింది. రాష్ట్రంలో ఎంపిక చేసిన కొందరు పోలీసులే రాష్ట్రాన్ని పాలిస్తున్నారు. పుంగనూరు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి సామ్రాజ్యం అన్నట్లు చంద్రబాబును అడ్డుకొని దాడి చేసిన వైసీపీ నాయకులు మొగుడ్ని కొట్టి మొగసాలకు ఎక్కిన చందంగా ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుపై రాళ్ళ దాడి చేయించిన వారే చంద్రబాబుపై హత్యాయత్నం, నేరపూరిత కుట్ర కింద కేసు నమోదు చెయ్యడం సిగ్గుచేటు. అంగళ్ళులో ఇటీవల జరిగిన ఘటనల సందర్భంగా చంద్రబాబుపై ఏ-1గా కేసు నమోదు చెయ్యడం జగన్ రెడ్డి నీచ, నికృష్ట రాజకీయానికి నిదర్శనం. రాష్ట్రంలో రాజ్యాంగం కల్పించిన హక్కులన్నీ అధికార పార్టీకే వర్తిస్తాయి. వాళ్ళే చంద్రబాబుపై దాడి చేయిస్తారు. వాళ్ళే చంద్రబాబుపై కేసులు పెడతారు. కానీ ప్రతిపక్ష నాయకుడు ప్రజలలోకి వెళ్ళకూడదు, సభలు పెట్టకూడదు, ప్రభుత్వాన్ని విమర్శించకూడదు. తంబళ్ళపల్లె, పుంగనూరు నియోజకవర్గాల్లో ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పర్యటనలో వైసీపీ నాయకులు, పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించి విధ్వంసకాండకు తెగబడిన విధానాన్ని దేశ ప్రజలందరూ చూసారు. రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి పేరుతో ప్రతి పక్షనాయకుడు చంద్రబాబు యాత్రను అడ్డుకునేందుకు వైసీపీ నాయకులు దాడులకు దిగి దారుణంగా వ్యవహరించి చంద్రబాబుపై హత్యాయత్నం చేశారు. కాన్వాయ్‌లోని కార్లపై దాడి చేసి అద్దాలు ధ్వంసం చేయ్యడం. ప్రధాన రహదారిపై కంటైనర్ లారీ, వాహనాలు అడ్డుపెట్టడం వంటి చర్యలతో ప్రతిపక్ష నేతను అడ్డుకోన్నారు. కానీ తప్పుడు కేసులతో చంద్రబాబును అడ్డుకోవాలనుకోవడం జగన్ రెడ్డి అవివేకం. ప్రాజెక్టుల విధ్వంసంపై చంద్రబాబు చేస్తున్న యుద్ధభేరిలో అయన సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తప్పుడు కేసులు పెట్టి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు.

పుంగనూరులో జరిగిన సంఘటనలో పోలీసులూ కూడా వైసీపి కార్యకర్తల్లా రాళ్లు విసిరారు. చంద్రబాబు కాన్వాయ్‌లో వెళ్తున్న టీడీపీ కార్యకర్తలపై రాళ్లు, కర్రలు, చెప్పులతో దాడికి దిగి విధ్వంసం సృష్టించారు. వైసీపీ కార్యకర్తలు అందుకు టీడీపీ కార్యకర్తలు వారిపై తిరగబడ్డారు. వాహనంలోకి ఎక్కి చంద్రబాబు మాట్లాడుతున్న సమయంలోనూ వైసీపీ మూకలు రాళ్ల దాడిని ఆపలేదు. పోలీసులు వాళ్లను అడ్డుకునే ప్రయత్నమూ చేయలేదు. ఎన్ఎస్‌జీ కమెండోలు ఆయనకు రక్షణగా నిలిచారు. వైసీపీ నాయకులు ఈ దాడి పోలీసుల సంపూర్ణ సహకారంతో భీభత్సం చేశారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుపై హత్యాయత్నం చెయ్యడం, దాడులకు దిగడం అనాగరికం, అమానుషం. ఏమిటి ఆయన చేసిన నేరం? ప్రభుత్వ వైఫల్యాలు ప్రశ్నించడం నేరమా? ప్రతిపక్ష నాయకుడు జగన్ రెడ్డి పాదయాత్ర చేస్తూ గత చంద్రబాబు ప్రభుత్వంపై తోక కోసిన నక్కలా ఇష్టాను సారం శోకాలు పెడుతూ చంద్రబాబుని తిట్టింది జగన్ రెడ్డికి గుర్తు లేదా? గత ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరిస్తే జగన్ రెడ్డి కాలు బయట పెట్టేవాడా? అసలు చంద్రబాబు పర్యటిస్తున్న పుంగనూరు బైపాస్ రోడ్డులో వైసీపీ కార్యకర్తలకు ఏం పని? వారిని అక్కడ నుండి పోలీసులు ఎందుకు పంపించి వెయ్యలేదు? వందల సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు నల్ల చొక్కాలు, నల్ల జెండాలతో నిరసన తెలుపుతున్నా పోలీసులు వారికి రక్షణగా ఉన్నారే తప్ప కవ్వింపు చర్యలు వద్దు అని అడ్డు చెప్పలేదు. చంద్రబాబు తన సొంత జిల్లాలో పర్యటించే హక్కులేక పోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి? ఇది ప్రజాస్వామ్యమా? లేక రాచరికమా? లేక మంత్రి పెద్ది రెడ్డి జాగీరా? పోలీసుల సమక్షంలో చంద్రబాబును అడ్డుకొంటుంటే, దాడులు దిగుతుంటే పోలీసులు వున్నది ఎవరికోసం? నిలువరించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా? ఎన్నాళ్ళు జగన్ రాక్షస పాలనకు నిర్బంధాలకు,విధ్వంసానికి పోలీసులు సహకరిస్తారు? హింసకు తావు లేకుండా వారి హక్కును వినియోగించుకునేలా తోడ్పాటు అందించడం పోలీసులు భాధ్యత కాదా? అధికార పార్టీ నాయకులు ఆడమన్నట్లు పోలీసు వ్యవస్థ ఆడటం వల్లనే రాష్ట్రంలో శాంతి భద్రతలు గాలిలో దీపం అయ్యాయి.వైసీపీ కార్యకర్తలు చంద్రబాబుపై రాళ్ళ దాడి చేస్తుంటే ఆయన భద్రతా సిబ్బంది బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను అడ్డుగా పెట్టి చంద్రబాబుకు రక్షణ కల్పించారు. లేకుంటే చంద్రబాబు పరిస్థితి ఏమిటి? దాడులు చేసిన వారిని వదిలేసి దాడి చెయ్యబడిన వారిపై కేసులు పెట్టడం ఏమిటి? చంద్రబాబుపై కేసు నమోదు చెయ్యడం చూస్తుంటే జగన్ రెడ్డి ఎంత ఫ్రస్టేషన్ లో వున్నాడో అర్థం అవుతుంది. పోలీసులు నేరస్థులను రక్షించడానికి ఉన్నారా?బాధితులనే శిక్షించడానికి ఉన్నారా?

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, విమర్శించడం నేరమా?ఎంత సేపు ప్రశించే వారిని వేధించడం, అణచివేయ్యడం, కేసులు పెట్టడం, మట్టు పెట్టడమే లక్ష్యంగా పెట్టుకొన్నది జగన్ ప్రభుత్వం. మీ ప్రభుత్వం ఏంచేసినా ప్రతిపక్షం నోరుఎత్త కుండా చేతులు కట్టుకొని వుండాలా?ప్రభుత్వ అవినీతికి, పరిపాలన చేతకాని తనానికి ప్రతిపక్షం భజన చెయ్యాలా?. ప్రతి పక్షం ప్రజల పక్షాన నిలుస్తుంది. మీ దోపిడినీ, మీ వైఫల్యాలను, మీ అసమర్థతను, చేతకాని నిలదీస్తుంది. ప్రజా సమస్యల పై పోరాడు తుంది. ప్రతిపక్షం మీ జేబు సంస్థ కాదు. ప్రతిపక్షం మీకు భజన చెయ్యాలనుకోవడం మీ భ్రమ అవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా తన పరిపాలన పట్ల పెరుగుతున్న వ్యతిరేకత పట్ల జగన్ కళ్ళల్లో, అయన శిభిరంలో కలవరం మొదలైంది. తన ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధపడుతున్నారన్న విషయం గ్రహించిన జగన్‌లో అక్కసు, అసహనం పెరిగిపోతున్నాయి. నిరాశ, నిస్పృహ అలుముకుంటున్నాయి. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన పాపం నుండి ప్రజల దృష్టి మళ్లించెందుకు ప్రజల కళ్ళకు గంతలు కట్టేందుకు ప్రతి పక్ష నాయకుడు చంద్రబాబు పై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నది జగన్ ప్రభుత్వం.ప్రతీకార రాజకీయంపై చూపిస్తున్న పట్టుదల, రాష్ట్రాభివృద్ధిపై, ప్రజా ప్రయోజనాలు నెరవేర్చడంపై చూపడంలేదు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ప్రభుత్వం విధానాలపై ప్రశ్నించే, నిరసన తెలిపే హక్కు ఉంటుంది. ప్రశ్నించే, విమర్శించే వారిపై పోలీసులు కేసులు పెట్టి వేధించడం వంటి చర్యలతో రాజ్యాంగం ప్రసాదించిన హక్కును కాల రాస్తున్నారు. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పరిపాలించారు. ఈ విధమైన కక్ష సాధింపులతో ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి వ్యవహరించలేదు. పోలీస్ వ్యవస్థను తమ వశం చేసుకొని మొత్తం వాళ్ళతోనే రాజ్యం నడుపుతున్నారు. ఫ్యాక్షనిజం తలకెక్కించు కొన్న వ్యక్తి పాలనలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, మానవీయ విలువలు మంటకలిసి పొయ్యాయి. అధికారంలో వున్నాం ఏదైనా చెయ్యవచ్చు అనుకొంటున్నారు. సమతూకం పాటించాల్సిన పోలీసు వ్యవస్థ అధికార పార్టీని రక్షించడానికి ఆత్రుత చూపిస్తుంది. పాలన లోపూర్తిగా వైఫల్యం చెంది, ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఉందని కొన్నిసర్వేలు రావడంతో దానిని కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. జగన్‌రెడ్డి పాలనలో ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు దగ్గర నుండి. హైకోర్టు జడ్జిలు, సుప్రీంకోర్టు జడ్జిల వరకు చెయ్యని దాడి లేదు అందరూ బాధితులే. నాలుగేళ్లుగా ఏళ్లుగా రాష్ట్రం రావణ కాష్టంలా రగులుతూనే వుంది, రాష్ట్రం అశాంతి,అలజడులతో అట్టుడిగిపోతుంది.

ప్రతిపక్ష నాయకుడుగా వున్న, జడ్ ప్లస్ సెక్యూరిటీ వున్న చంద్రబాబును అడ్డుకోవడాన్ని, రాళ్లు వెసి హత్యాయత్నం చేయడాన్ని పోలీస్ వ్యవస్థ ఏ విధంగా సమర్థించుకొంటారో ప్రజలకు సమాధానం చెప్పాలి. చంద్రబాబు కాన్వాయిపై వైసీపీ నాయకులు రాళ్లు, చెప్పులతో దాడి చేస్తే దాన్ని సమర్థించే విధంగా ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఉందని ఎస్పీ సమర్ధించు కొవడం సిగ్గుచేటు. వందల మంది గుండాలతో చంద్రబాబుపై రాళ్లతో దాడికి దిగితే పోలీసులు అడ్డుకోలేదు. నాలుగేళ్లుగా చంద్రబాబుపై అధికారం పక్షం ఎంత అనైతికంగా, అప్రజాస్వామి కంగా అరాచకంగా వ్యవహరిస్తున్నా పోలీసులది ప్రేక్షక పాత్రే అని చెప్పాలి. కొందరు పోలీసులు అధికార పార్టీ అడుగులకు మడుగులొత్తడానికి అలవాటు పడ్డారు. అధికారంలో వున్న పక్షానికి పోలీసులు మద్దతుగా నిలిస్తే అ తరువాత మరో ప్రభుత్వం ఏర్పడితే పోలీసులు అధికారులు వడ్డీతో సహా మూల్యం చెల్లించాల్సి వస్తుందని అత్యున్నత న్యాయస్థానం కూడా వాఖ్యానించింది. జగన్ పాలనలో పోలీసుల ఆగడాలు, అకృత్యాలు కోకొల్లలు. పోలీసుల అతి ప్రవర్తన హద్దు అదుపు లేకుండా పోయింది. పోలీసులు ప్రజలకు, ప్రతిపక్షాలకు రక్షణ కల్పించడానికి కాకుండా వారికున్న అధికారంతో అధికార పార్టీ రాజకీయ ప్రయోజనాలు నెరవేరుస్తున్నారు. పోలీసు వ్యవస్థ వ్యవహరిస్తున్నతీరుపై హైకోర్టు, సుప్రీం కోర్టులు అనేక సార్లు తూర్పార పట్టినా వారిలో మార్పు రావడం లేదు. పోలీసులు పౌరుల హక్కులు కాపాడ దానికి వున్నారు తప్ప పొలిటికల్ బాస్ లు చెప్పినట్లు వ్యవహరెంచేందుకు కాదని హైకోర్టు కటువుగా చెప్పిన విజ్ఞప్తిని సైతం పోలీసులు గుర్తుచేసుకోవాలి. పోలీసు ఉన్నతాధికారులు ఈ విధంగా ఇష్టా రాజ్యంగా ముఖ్యమంత్రి మెప్పుకోసం ప్రతిపక్ష నాయకుడు తప్పుడు కేసులు పెట్టడం భావ్యమా? జగన్ రెడ్డి ఆదేశాలు గుడ్డిగా అమలుచేసి పోలీసులు చరిత్ర హీనులుగా మిగిలి పోరాదు. ఇప్పటికైనా పోలీసు వ్యవస్థ తీరు మార్చుకోవాలి. పౌర హక్కులకు రక్షకులుగా పనిచేయాల్సిన పోలీసులు అధికార పార్టీ నాయకుల సేవలో తరించడం మానుకోండి. ఏది ఏమైనా జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి చట్టాన్ని చేతుల్లోకి తీసుకొనిపై వారి ఆదేశానుసారం పోలీసులు ప్రత్యేక అజెండా అమలు పరుస్తున్నారు. రాష్ట్రంలో ఎంపిక చేసిన కొందరు పోలీసులే రాష్ట్రాన్ని పాలిస్తున్నారు.

# పోలవరాన్ని సర్వనాశనం చేసి తిరిగి టీడీపీపై నిందలు సిగ్గుచేటు

- తండ్రీకొడుకులు వైఎస్, జగన్‌ల హయాంలో కాంట్రాక్టర్ల మార్పు... జీవనాడికి శాపంలా మారిందన్న నిమ్మల
- వైఎస్ విగ్రహం ఏర్పాటుకు డబ్బులుంటాయి.. నిర్వాసితులకు ఇచ్చేందుకు ఉండవా?
- మంత్రి అంబోతు రాంబాబు ఎన్ని రంకెలేసినా ప్రజలు నమ్మరు



అమరావతి (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టును సర్వనాశనం చేసిన వైసీపీ ప్రభుత్వం తిరిగి టీడీపీపై నిందలు వేయటం సిగ్గుచేటు వ్యవహారమని టీడీపీ శాసనసభాపక్ష ఉపనేత నిమ్మల రామానాయుడు విమర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీపీఏ) ఎంత చెప్పినా వినకుండా పనులు చేస్తున్న కాంట్రాక్టు సంస్థను మార్చి పోలవరం ప్రాజెక్టును ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి విధ్వంసం చేశారని బుధవారం ఒక ప్రకటనలో నిమ్మల ఆరోపించారు. ప్రస్తుత కాంట్రాక్టర్ పని తీరు సంతృప్తికరంగా ఉంది... మార్చాల్సిన అవసరం లేదు... 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి .. కాంట్రాక్టర్‌ను మార్చడం వల్ల హెడ్ వర్క్స్ నిలిచిపోయాయి... ఇప్పుడూ అదే పరిస్థితి తలెత్తితే ప్రమాదమని 2019, ఆగస్టు 13వ తేదీన జరిగిన పీపీఏ 10వ మీటింగ్ మినిట్స్‌లో పేర్కొన్నారు. అయినా జగన్ రెడ్డి కమీషన్ల కోసం రివర్స్ టెండరింగ్ డ్రామాతో రిజర్వ్ టెండరింగ్‌కి పాల్పడి కాంట్రాక్టర్‌ను మార్చారు. జగన్ రెడ్డి అసమర్థతతో డ్యాం సైట్ లో 15 నెలల పాటు కాంట్రాక్టర్ లేకపోవడంతో 2020, ఆగస్టు - అక్టోబర్‌లో వచ్చిన వరదలకు డయాఫ్రం వాల్ దెబ్బతిందని హైదరాబాద్ ఐఐటీ స్పష్టంగా చెప్పింది. అంతేకాకుండా పునరావాసం పేరుతో దాదాపు రూ.100 కోట్ల అవినీతి జరిగిందని కూడా ఐఐటీ తన నివేదికలో పేర్కొనడం ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబుకి తెలియదా? జగన్ రెడ్డి అస్తులను కాపాడుకోవడానికి పక్క రాష్ట్రంతో కుమ్మక్కై బహుళార్థక సాధక ప్రాజెక్టును ఎత్తు తగ్గించి బ్యారేజీగా మారుస్తున్నారని నిమ్మల విమర్శించారు.

నిర్వాసితులకు ఎకరాకు రూ.19 లక్షలు ఇస్తానని పాదయాత్రలో హామీనిచ్చి, తరువాత రూ. 10 లక్షలు ఇస్తానని మాట మార్చారు. తీరా అధికారంలోకి వచ్చాక ఒక్కరికి కూడా పరిహారం ఇవ్వలేదు. ఒక్క కొత్త ఇల్లు కట్టలేదు. పైపెచ్చు రూ.10 లక్షల హామీనే ఇవ్వలేదని 2022, సెప్టెంబర్ 19న అంబటి రాంబాబు అసెంబ్లీలో సమాధానమిచ్చారని నిమ్మల తప్పుబట్టారు. 41.15 కాంటూరు పరిధిలోని గ్రామాలకు సెప్టెంబర్ నెలాఖరులోగా పరిహారం ఇస్తాం.. 45.72 కాంటూరు గ్రామాలకు పరిహారంపై కేంద్రంతో మాట్లాడతా.. వెయ్యి, 2వేల కోట్లయితే ఏదోలా సర్దుకునేవాడిని, ఏకంగా రూ.20వేల కోట్లు కాబట్టి కేంద్ర సహాయం తప్పక తీసుకోవాల్సిందే.. పెద్ద మనసుతో అర్థం చేసుకోవాలని 2022, ఆగస్టు 27న పోలవరం ముంపు ప్రాంతాల పర్యటనలో జగన్ రెడ్డి చిలకపలుకులు పలికారని నిమ్మల గుర్తు చేశారు. సరిగ్గా సంవత్సరం తిరిగే సరికి పోలవరం కట్టేది నేను కాదు.. కేంద్రం. పునరావాసం కూడా వాళ్లతోనే ముడిపడి ఉందని ఈ నెల 7వ తేదీన చెప్పుకొచ్చారు. దీనిని బట్టి నిర్వాసితులకు న్యాయం చేయనని జగన్‌రెడ్డి చెప్పకనే చెప్పారు. పోలవరం ప్రాజెక్టు దగ్గర వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం పెట్టేందుకు రూ.248 కోట్లు ఖర్చు చేస్తామని ఈ ఏడాది జనవరి 9న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాని నిర్వాసితులకు ఒక్క రూపాయి ఖర్చు చేయడానికి జగన్ రెడ్డికి చేతులు రావడం లేదా అని నిమ్మల ప్రశ్నించారు.

టీడీపీ 5 ఏళ్లల్లో ఒక్క పోలవరం ప్రాజెక్టుకు రూ.11,537 కోట్లు ఖర్చు చేసి 72 శాతం పనులు పూర్తి చేసింది. జగన్ రెడ్డి 4 ఏళ్లల్లో రూ.4,611 కోట్లు ఖర్చు చేసి 4 శాతం పనులు పూర్తి చేశారు. నాడు కేంద్రం నుంచి ప్రశంసలు వస్తే నేడు చివాట్లు వస్తున్నాయి. అంతే కాకుండా టీడీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 62 జలవనరుల ప్రాజెక్ట్‌లను చేపట్టి 2014-19 మధ్య రూ.68,293 కోట్లు ఖర్చు చేశారు. బడ్జెట్ లో 9.63 శాతం నిధులను సాగు నీటి రంగానికి వినియోగించారు. జగన్ రెడ్డి 2019-23 వరకు రూ.22,165 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. బడ్జెట్ లో కేవలం 2.35 శాతం నిధులను వెచ్చించారని నిమ్మల తెలిపారు.

# భారీ రక్షణ వలయంలో ఉండే చంద్రబాబు.. హత్యాప్రయత్నం చేస్తారా?

## - నాడు టీడీపీ అధినేతను రాళ్లతో కొట్టండన్న జగన్‌రెడ్డిపై కేసులేవి?

- చంద్రబాబుపై కేసులు మతిలేని ప్రభుత్వ దురాగతాలు
- ఘటనాస్థలంలోని చంద్రబాబుపై హత్యాయత్నం కేసా?
- వైసీపీ ప్రభుత్వ వైఖరిపై వర్ల రామయ్య ధ్వజం

అమరావతి (చైతన్యరథం): భారీ రక్షణ వలయంలో ఉండే చంద్రబాబు హత్యాప్రయత్నం చేస్తారా? చంద్రబాబును రాళ్లతో కొట్టండన్న జగన్‌రెడ్డిపై కేసులేవి? అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. చంద్రబాబుపై ప్రభుత్వ చర్యలు మతిలేని అని, ఘటన 4వ తేది జరిగితే... 8వ తేదిన ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేస్తారా? నేరం జరిగిన ఐదు రోజుల తర్వాత కేసు పెట్టిన ఈ ప్రభుత్వం మతిలేని ప్రభుత్వం కాదా? అని రామయ్య ప్రశ్నించారు. ఘటనాస్థలంలోని చంద్రబాబుపై హత్యాయత్నం కేసు పెట్టడాన్ని ఖండించిన ఆయన ప్రభుత్వ దురాగతాలను మీడియా సమావేశంలో ఎండగట్టారు. బుధవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జెడ్ ప్లస్ క్యాటగిరీ సెక్యూరిటీ, ఎన్.ఎస్.జీ రక్షణ వలయం, వందలాది పోలీసులు సమక్షంలో ప్రతిపక్షనేత హత్యాయత్నం చేశాడా? ఏసెయ్యండ్రా... అని అన్నాడని చంద్రబాబుపై పోలీసులు కేసులు పెట్టడం వింతగా ఉందన్నారు. 'చంద్రబాబునాయుడును కాల్చి చంపండి' 'బాబును బంగాళాఖాతంలో కలిపినా తప్పులేదు',



'రాళ్లతో కొట్టండి', 'జైల్లో పెట్టి తన్నాలి' అన్న జగన్ వ్యాఖ్యలను ఏమంటారో డీజీపీ చెప్పాలని రామయ్య డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేత ఉన్న సమయంలో ఆనాడు ముఖ్యమంత్రిపై జగన్ ఇష్టానుసారంగా మాట్లాడరని అప్పుడు 307 కేసులు ఎన్ని పెట్టాలి? అని రామయ్య ప్రశ్నించారు. అలిపిరి బాంబు బ్లాస్ట్ కేసులో నిందితుడు, ఎర్రచందనం స్మగ్లర్ అయిన కొల్లం గంగిరెడ్డి ఇంటికి మిధున్‌రెడ్డి ఎందుకు వెళ్లాడు? జగన్‌రెడ్డి, పెద్దిరెడ్డి నేరాలలో పోలీసులు ఎందుకు భాగస్తులవుతున్నారు.? 4 గంటలకు ఘటన జరిగితే 5 గంటలకు ఘటనా స్థలానికి వచ్చిన చంద్రబాబు నాయుడిపై ఏ విధంగా 307 కేసు పెడతారు? అని రామయ్య నిలదీశారు. జగన్‌రెడ్డికి పోలీసులు ఎందుకు దాసోహమవుతున్నారు.? వీ-కోటలో ఉన్న రంగనాథ్ అనే టిడిపి నేతను కేసులో ఎలా ముద్దాయిగా చేర్చారు?. కుట్రదారులు చెబితే రంగనాథ్ ఎక్కడున్నా పర్లేదు కేసు పెడుతాం అన్నట్లు పోలీసుల చర్యలు ఉన్నాయి. చంద్రబాబునాయుడిపై కేసు పెట్టడం ప్రభుత్వ పిచ్చికి పరాకాష్ట అని రామయ్య తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడిది నేరచరిత్ర కాదని, పోలీసులు ఇకనైనా ధర్మంగా, చట్టబద్ధంగా వ్యవహరించాలన్నారు. చంద్రబాబుపై దాడి చేస్తున్న వైసీపీ గూండాలను ఎదుర్కొన్న మొలకల చెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ సాదిక్ అలిని వీఆర్‌కు పంపడం దుర్మార్గమని,సాధిక్ అలి బదిలీని ఉపసంహరించుకోవాలని రామయ్య డిమాండ్ చేశారు.

# నచ్చని వ్యక్తులపై కేసులు పెట్టుకుంటూ పోతారా?

## - ప్రభుత్వంపై మండిపడ్డ కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు

విజయనగరం (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబుపై పోలీసు కేసు నమోదు కావడంపై కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు మండిపడ్డారు. చంద్రబాబుపై పెట్టిన కేసు అసంబద్ధంగా ఉందని ఆయన విమర్శించారు. ప్రతిపక్ష నేతను అడ్డుకోవాలనుకోవడం రాజ్యాంగ విరుద్ధమని దుయ్యబట్టారు. ప్రాజెక్టుల పేరుతో రెచ్చగొట్టారంటూ చంద్రబాబుపై కక్షపూరిత కేసు నమోదు చేశారని అన్నారు. ప్రతిపక్ష నేతను ఫినిష్ చేయాలని కామెంట్ చేసిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నచ్చని వ్యక్తులపై కేసులు పెట్టుకుంటూ పోతారా? అని ప్రశ్నించారు.



# చంద్రబాబుపై కేసులు జగన్‌రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనం

## - తప్పుబట్టిన టీడీపీ సీనియర్ నేత కన్నా

సత్తెనపల్లి (చైతన్యరథం): ప్రాజెక్టులు సందర్శించేందుకు వెళ్లిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిపై కేసులు పెట్టడం జగన్ రెడ్డి దిగజారుడు తనానికి నిదర్శనమని పార్టీ సీనియర్ నాయకుడు, సత్తెనపల్లి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. ముఖ్య మంత్రి జగన్ రెడ్డి బెయిల్‌పై ఉన్న ముద్దాయి కాబట్టి అందరూ వేలెత్తి చూపిస్తున్నారనే అక్కసుతో అందర్నీ జైలుకు పంపాలని లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు.



పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో యువనేత నారా లోకేష్ పాదయాత్ర ప్రదేశంలో బుధవారం కన్నా విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ధనికుడిని కావాలి.. ఏపీలోని నేతలందర్నీ జైలుకు పంపాలని జగన్ రెడ్డి నిర్ణయించుకు న్నారన్నారు. ఇందుకు పోలీసులను ఉపయోగిస్తున్నారు. పెద్దా చిన్నా చూడ కుండా ప్రతి పక్షాలపై పోలీసులు తప్పుడు కేసులను పెడుతున్నారు. రాజారెడ్డి రాజ్యాంగానికి పోలీసులు కాపలా కాస్తుంటే డీజీపీ ఏం చేసున్నారని ప్రశ్నించారు.

# ఆంగళ్లు ఘటనపై విచారణ సీబీఐకి అప్పగించాలి

## - దోషులెవరో బయటకు వస్తారు : మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖ (చైతన్యరథం): చంద్రబాబుపై జరిగిన ఘటన విచారణను సీబీఐకి అప్పగిస్తే, దాడికి కారకులు ఎవరో తెలిసిపోతుందని, గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నేతలు, కార్యకర్తలపై చేయాల్సిన దౌర్జన్యాలు, పెట్టాల్సిన కేసులు సరిపోక ఇప్పుడు చంద్రబాబుపై హత్యాయత్నం కేసు పెట్టడం వైసీపీ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనం అని ఘాటుగా విమర్శించారు. "అంగళ్లు ఘటనలో వైసీపీ



గూండాల అరాచకాలతో పాటు పోలీసులు వ్యవహరించిన తీరు స్పష్టంగా కనిపిస్తోంది. అయినా మా నాయకుడి మీద కేసు పెట్టడం మీ అరాచక పాలనకు పరాకాష్ఠ" అని వైసీపీ సర్కారుపై మండిపడ్డారు. రాష్ట్రంలో పోలీసులు వ్యవస్థను నిస్సహాయులుగా చేయడమే కాకుండా, వారిని కూడా అధికార పార్టీ నేరాల్లో భాగస్వాములను చేస్తూ సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టారని గంటా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# చంద్రబాబుపై అక్రమ కేసులు దుర్మార్గం

## ప్రధాని జోక్యం చేసుకోవాలన్న ప్రత్తిపాటి



సత్తెనపల్లి (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని పార్టీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుపై కేసులు నమోదు చేసిన విషయంలో ప్రధాని జోక్యం చేసుకోవాలన్నారు. పార్లమెంటులోనూ చర్చ జరగాలన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో యువనేత నారా లోకేష్ పాదయాత్ర ప్రదేశంలో బుధవారం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడుతూ కేసులు పెట్టిన తీరును బట్టే జగన్ రెడ్డి పని అయిపోయిందని అర్థమవుతోందన్నారు. సైకో ప్రవర్తన వల్ల రాష్ట్రంలో ప్రజలు భయాందోళనలో ఉన్నారు. పుంగనూరులో మీరే రెచ్చగొట్టి, మీరే దాడులు చేసి మాపై కేసులు పెడతారా? చంద్రబాబు వెంట ఉన్న దేవినేని, అమర్నాథ్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డిపైనా కేసులు పెట్టారు. ప్రాజెక్టులు చూడటానికి మీరెందుకు అనుమతి ఇవ్వరు? ఇలాంటి అక్రమ కేసులు బ్రిటీష్ పాలనలోనూ పెట్టి ఉండరు. అక్రమాస్తుల కేసులో జైలుకి పోయివచ్చిన జగన్‌రెడ్డి అందర్నీ జైలుకు పంపాలని చూస్తున్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుపై పెట్టిన కేసులపై ప్రధాని జోక్యం చేసుకోవాలి. పార్లమెంటులో చర్చ జరగాలి. చిత్తూరు ఎస్పీ రిషాంత్ రెడ్డి తీరు దారుణంగా ఉంది. ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టాల్సిన పరిస్థితులు ఉన్నాయనిపిస్తోందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

# తాడేపల్లి స్క్రిప్ట్ ప్రకారమే చంద్రబాబుపై కేసు నమోదు



## - మండిపడ్డ టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ

విజయాడ (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, మరికొంత మంది తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలపై హత్యయత్నం కేసు నమోదు చేయటం... సీఎం జగన్‌రెడ్డి పగ, ప్రతికార చర్యలకు పరాకాష్ట అని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి సీఎం పదవి చేపట్టినప్పటి నుండి ఇదే ధోరణితోనే పరిపాలన సాగిస్తున్నాడని ధ్వజమెత్తారు. అచ్చెన్నాయుడు అక్రమ అరెస్టుతో ప్రారంభమైన జగన్‌రెడ్డి పగ.... ఇప్పుడు అధినేత చంద్రబాబునాయుడుపై హత్యయత్నం కేసు పెట్టాడం వరకు వచ్చిందన్నారు. తాడేపల్లి ప్యాలెస్ నుండి రచించబడిన స్క్రిప్ట్ ప్రకారమే పోలీసులు కేసు నమోదు చేయడం జరిగిందని, ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని సీబీఐ దర్యాప్తుకు ఆదేశం ఇవ్వాలన్నారు. చంద్రబాబుకు తగినంత భద్రత కల్పించాలని రఫీ డిమాండ్ చేశారు.

# రాళ్ల దాడి చేసిన వారిని వదిలేసి బాధితులపై కేసులా?

## - జగన్, పెద్దిరెడ్డి కుట్రలో భాగంగానే దాడులన్న జీవీ ఆంజనేయులు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో శాంతి,భద్రతలు దారుణంగా వైఫల్యం చెందాయని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు. మంత్రి పెద్దిరెడ్డితో కలిసి సీఎం జగన్ పన్నిన కుట్ర ప్రకారమే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో టీడీపీ నేతలు, కార్యకర్తలపై దాడులు చేశారన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో యువనేత నారా లోకేష్ పాదయాత్ర ప్రదేశంలో బుధవారం జీవీ ఆంజనేయులు విలేకరులతో మాట్లాడుతూ రాళ్ల దాడి చేసిన వారిని వదిలేసి బాధితులపై కేసులు పెడతారా అని ప్రశ్నించారు. దమ్ముంటే చంద్రబాబుని అరెస్ట్ చేయండి చూద్దామన్నారు. క్లైమోర్ మైన్స్ కే చంద్రబాబు భయపడలేదు. మీరెంత? చిత్తూరు ఎస్పీ రిషాంత్ రెడ్డిని ఎందుకు సస్పెండ్ చేయలేదో డీజీపీ సమాధానం చెప్పాలి. ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని,మంత్రి పెద్దిరెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని జీవీ డిమాండ్ చేశారు.



# అంచనాలు పెంచి అస్మదీయులకు విద్యుత్ ప్రాజెక్టులు

- చివరికి వినియోగదారులపైనే భారం మోపుతున్నారన్న కళావెంకట్రావు
- విద్యుత్‌శాఖను జగన్ రెడ్డి తన కమీషన్ల అడ్డాగా మార్చుకున్నారు
- టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విచారణ కమిటీ వేసి నిగ్గుతేలుస్తాం

అమరావతి (చైతన్యరథం): జగన్‌రెడ్డి ప్రభుత్వం తన అస్మదీయులకు కాంట్రాక్టులు కట్టబెడుతూ, అంచనాలను భారీగా పెంచి ఆ భారాలను విద్యుత్ వినియోగదారులపై మోపుతోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, విద్యుత్‌శాఖ మాజీమంత్రి కిమిడి కళావెంకట్రావు అరోపించారు. రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులపై గత నాలుగేళ్లలో రూ.57 వేల కోట్లు భారాలు మోపిన జగన్ రెడ్డి ప్రభుత్వం చివరి ఏడాదిలో సైతం ఆ భారాలను మరింత పెంచే పనిలో పడిందని బుధవారం ఒక ప్రకటనలో కళావెంకట్రావు విమర్శించారు. విద్యుత్ పరికరాల కొనుగోళ్ల నుంచి విద్యుత్ ప్రాజెక్టుల కాంట్రాక్టుల వరకు జగన్ రెడ్డి తన సన్నిహితులకే కట్టబెడుతున్నారు. ఇటీవల సదరన్, సెంట్రల్ డిస్కంల పరిధిలో రూ.4592 కోట్ల విలువైన స్మార్ట్ మీటర్ల టెండర్లను జగన్ రెడ్డి తన బినామీలకు అప్పగించారు. అవినాష్ రెడ్డి బినామీ నర్రెడ్డి ఈశ్వేశ్వర్ రెడ్డికి చెందిన షిరిడీసాయి కంపెనీకి రూ.2,535.66 కోట్ల పనులు, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు రూ.2056.95 కోట్ల పనులు అప్పగించారు. గతంలో సైతం రాఘవ కన్‌కన్‌స్ట్రక్షన్‌కు చిన్నతరహా పరిశ్రమల సీసరేజీ వసూళ్లు, ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ పూడిక తీత, నీటిపారుదలకు సంబంధించి మరో రెండు కాంట్రాక్టులు కట్టబెట్టారు.



ప్రస్తుతం ఈపీడీసీఎల్ పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో రూ.1600 కోట్ల విలువ గల భూగర్భ విద్యుత్ లైన్ల నిర్మాణ కాంట్రాక్టు సైతం రాఘవ కన్‌స్ట్రక్షన్‌కు అప్పగిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. విద్యుత్‌శాఖలో దాదాపు 30 శాతం అంచనాలు పెంచి కాంట్రాక్టులు కట్టబెట్టడంతో విద్యుత్ నిపుణులే విస్మయానికి గురౌతున్నారు. జగన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత విద్యుత్ శాఖను తన కమీషన్ల అడ్డాగా మార్చుకున్నారు. అర్హతలు ఉన్నా లేకున్నా పనులు అప్పగించడం వల్ల పనుల్లో నాణ్యత లోపిస్తుంది. దీని వల్ల నిధులు నిరుపయోగంగా మారడమే కాకుండా ప్రాణ నష్టం కూడా వాటిల్లే ప్రమాదం ఉంది. అస్మదీయ కంపెనీలకు ప్రాజెక్టులు కట్టబెట్టేందుకు టెండర్ నిబంధనలను మార్చేస్తారా? జగన్ రెడ్డి ప్రభుత్వంలో టెండర్లు వేసినా తమకు రావని అర్హులైన కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. వచ్చిన కొద్దిమందిని కూడా సాంకేతిక లోపాలు కారణాలు చూపి తొలగిస్తున్నారు. అలాంటప్పుడు టెండర్లకు బిడ్డర్లను ఎందుకు ఆహ్వానిస్తున్నారు? మీ కమీషన్ల కక్కుర్తి కోసం విద్యుత్ రంగాన్ని నాశనం చేస్తారా? తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ శాఖలో జరిగిన అవినీతిపై విచారణ కమిటీ వేసి నిగ్గుతేలుస్తామని కళావెంకట్రావు స్పష్టం చేశారు.

## విజయనగరంలోనే ఉంటాం..

# దమ్ముంటే వచ్చి అరెస్టు చేసుకోండి

మాపై దాడి చేసి తిరిగి మాపైనే కేసులు పెడతారా? / రాష్ట్ర పోలీసుల తీరుపై మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి

విజయనగరం (చైతన్యరథం): రాష్ట్ర పోలీసుల తీరు చాలా దారుణంగా ఉందని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి మండిపడ్డారు. చిత్తూరు జిల్లా అంగళ్లు ఘర్షణ ఘటనలో టీడీపీ అధినేత చంద్రబాబు సహా పార్టీ నేతలు, కార్యకర్తలపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేసిన నేపథ్యంలో ఆయన స్పందించారు. చంద్రబాబు ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా విజయనగరంలో ఉన్న భూమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు సహా తామంతా విజయనగరంలోనే ఉన్నామని.. దమ్ముంటే వచ్చి



అరెస్టు చేసుకోవాలని సవాల్ విసిరారు. ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక తేవాలని చంద్రబాబు పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో వైసీపీ వాళ్లే దాడులు చేస్తున్నారని, కేసులు మాత్రం మాపై పెడతున్నారని మండిపడ్డారు. ఆ దాడులకు పోలీసులే సాక్ష్యమని వారికి కూడా దెబ్బలు తగిలాయన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదని, ప్రజల కోసం జైలుకెళ్లేందుకైనా సిద్ధంగా ఉన్నామన్నారు. కేసులు న్యాయపరంగానే ఎదుర్కొంటామని భూమిరెడ్డి రామగోపాల్రెడ్డి పేర్కొన్నారు.

# క్విట్ ఇండియా లాగా క్విట్ జగన్ కార్యక్రమం చేపడతాం

- రాష్ట్రం నుంచి వైసీపీని తరిమితరిమి కొడతాం
- టీడీపీ అధినేతపై కేసు నమోదు చేయడం దుర్మార్గం : మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మీద హత్యాయత్నం కేసు బనాయించడంపై మాజీ మంత్రి కొల్లు రవీంద్ర స్పందించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలనకు నిదర్శనమే చంద్రబాబు మీద హత్యాయత్నం కేసు అని మండిపడ్డారు. కేసులు పెట్టి ఆపాలని చూస్తున్నారు. అంతకు రెట్టింపుతో వైసీపీ అవినీతి అక్రమాలు బయట పెడతామన్నారు. అవసరమైతే జైల్‌భరో కార్యక్రమంతో జైళ్లలో తమ నిరసన తెలియజేస్తామని చెప్పారు. అవసరమైతే క్విట్ ఇండియా లాగా ఈ రాష్ట్రం నుంచి క్విట్ జగన్ కార్యక్రమం చేపడతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు పర్యటిస్తూ ప్రాజెక్టులపై ఈ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని, అక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రశ్నిస్తూ ముందుకెళుతుంటే ఈ వైసీపీ నాయకులకు మింగుడు పడలేదని ఆయన మండిపడ్డారు. ప్రాజెక్టుల గురించి నిజానిజాలు ప్రజలకు వివరిస్తున్నాడని అంగళ్లులో టీడీపీ అధినేతపైనే హత్యాయత్నం చేశారని.. తిరిగి ఆయనపై హత్యాయత్నం కేసు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసింది వైసీపీ గుండాలని.. పక్కనుంచి చేయించింది పోలీసులు.. కానీ కేసులు మాత్రం చంద్రబాబు మీద అంటూ విరుచుకుపడ్డారు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎంత ప్రమాదకర పరిస్థితుల్లో ఉందో ఈ ఒక్క



సంఘటన నిరూపిస్తుందన్నారు. జగన్ మోహన్‌రెడ్డి ఇంకా నీ పతనాన్ని ఎవరు ఆపలేరు. ఈ రాష్ట్రం నుంచి తరిమితరిమి కొడతాం అంటూ కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# పెళ్లికానుక పథకానికి జగన్‌రెడ్డి తూట్లు

- టీడీపీ 79వేల మందికిస్తే.. జగన్ రెడ్డి ఇచ్చింది 35 వేల మందికి మాత్రమే
- ఎవరు ఎక్కువ మేలు చేశారో చర్చకు సిద్ధమా
- ప్రభుత్వానికి సవాల్ విసిరిన మాజీ మంత్రి పరిటాల సునీత



అమరావతి (చైతన్యరథం): జగన్ రెడ్డి ప్రచార పిచ్చికి, బటన్ నొక్కుడు పేరుతో పథకాల్లో చేస్తున్న మోసానికి నేటి పెళ్లికానుకల బటన్ ప్రత్యక్ష సాక్ష్యమైందని మాజీమంత్రి పరిటాల సునీత అన్నారు. నాలుగేళ్లుగా పథకాన్ని ఎందుకు నిర్వీర్యం చేశారో చెప్పే దమ్ము ధైర్యం ఉందా? తెలుగుదేశం ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 79,707 మందికి పెళ్లి కానుక అందిస్తే.. చాలా ఇచ్చేశానని చెప్పుకునే జగన్ రెడ్డి ఇచ్చింది కేవలం 35 వేల మందికి మాత్రమేనని, ఇదేనా పేదలకు మేలు చేయడం? అంటూ ఆమె నిలదీశారు.

"నాలుగేళ్లుగా సుమారు రెండున్నర లక్షలకు పైగా దరఖాస్తులు వస్తే.. ఇచ్చింది ఎంత మందికి ? ఇది ద్రోహం కాదా? జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే.. పెళ్లి కానుకల మొత్తాన్ని పెంచుతూ, పథకం పేరును వైఎస్ఆర్ పెళ్లి కానుకగా మార్చుతూ 19.09.2019న జీవో నెం. 105 జారీ చేశారు. 02.04.2020 నుండి పెళ్లికానుక పథకాన్ని అమలు చేస్తామన్నారు. 11.11.2020న పెండింగ్ దరఖాస్తుల్ని కూడా పరిష్కరిస్తామన్నారు. ఆ జీవోల ప్రకారం ఎందుకు పథకాన్ని అమలు చేయలేదో సమాధానం చెప్పాలి. 19.09.2019న జారీ చేసిన జీవో 105 ప్రకారం.. అందరికీ లక్ష చొప్పున అందిస్తానన్న జగన్ రెడ్డి.. ఎందుకు ఆ మేరకు అమలు చేయడంలేదో సమాధానం చెప్పాలి." అని సునీత పత్రికా ప్రకటనలో నిలదీశారు.

# జగన్ చేస్తున్న మోసాన్ని కార్మికుల లోకానికి తెలియజేయాలి

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీఎన్ టీయూసీ రాష్ట్రస్థాయి సమావేశం
- విద్యుత్ ఉద్యోగుల పోరాటానికి మా సంపూర్ణ మద్దతు : గొట్టుముక్కల రఘురామరాజు

అమరావతి (చైతన్యరథం): టీఎన్‌టీయూసీని ఒక పద్ధతి ప్రకారం పటిష్టం చెయ్యాల్సిన అవసరం ఉందని, భవన నిర్మాణ రంగంలో మన యూనియన్ సభ్యత్వాలు పెంచుకోవడంతో పాటు... సంఘటిత, అసంఘటిత రంగాలలోని అన్ని విభాగాలలో యూనియన్లను ఏర్పాటు చేసుకోవాలని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు సూచించారు. బుధవారం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో జరిగిన టీఎన్‌టీయూసీ రాష్ట్ర స్థాయి సమావేశంలో అశోక్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ రాక్షస ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తున్న విధానాలను కార్మికుల లోకానికి తెలియజేయాలన్నారు. విద్యుత్ కార్మిక జీపీఎఫ్, పెన్షన్ నిధి నుంచి ప్రభుత్వం రూ.12వేల కోట్లు దారిమళ్లించడం జరిగిందని ఈ విషయంపై అన్ని యూనియన్లు కలిసి పోరాటం చేయాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కార్మిక వర్గాలు వైసీపీ ప్రభుత్వం



వచ్చాక ఇబ్బందులు పడుతున్నారని టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు అన్నారు. విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి టీఎన్‌టీయూసీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు.

# నాసిరకం మద్యంతో నెలకు వెయ్యి కోట్లు కొల్లగొడుతున్న జగన్

**- తెలంగాణ మద్యం అమ్మకాలతో కాసుకు నెలకు కోటి ముడుతోందన్న యరపతినేని**

సత్తెనపల్లి (చైతన్యరథం): రాష్ట్రంలో నాసిరకం మద్యంతో నెలకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వెయ్యి కోట్ల రూపాయలు కొల్లగొడుతుంటే, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తెలంగాణ నుంచి మద్యం అక్రమంగా తెచ్చి అమ్మిస్తూ రోజుకు కోటి రూపాయలు వెనకేసుకుంటున్నారని టీడీపీ సీనియర్ నాయకుడు, గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆరోపించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజక వర్గంలో యువనేత నారా లోకేష్ పాదయాత్ర ప్రదేశంలో బుధవారం యరపతినేని విలేకరులతో మాట్లాడుతూ గురజాల నియోజకవర్గం పిడుగురాళ్లలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఒక చారిత్రాత్మక ఘట్టంలా నిలిచిపోతుందన్నారు. గురజాల చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో నభూతో నభవిష్యత్ అన్నట్టు లోకేష్‌కి ప్రజలు స్వాగతం పలికారు. గురజాల నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అలియాస్ క్యాష్ మహేష్ రెడ్డి.. నారా సారా అని విమర్శిస్తున్నారు. కాసు మహేష్ ఒకటి గుర్తుంచుకోవాలి. సైకో జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక బ్రాండెడ్ లిక్కర్ తీసేసి రూ. 5రూపాయల చీప్ లిక్కర్ అమ్ముతూ నెలకు రూ.1000 కోట్లు సంపాదిస్తున్నారు. నాసిరకం మద్యంతో 60వేల మంది ప్రాణాలను తీశారు. లక్ష మందికిపైగా ఆ విషపు నీరు తాగి పక్షవాతం బారిన పడ్డారు. జగన్ రెడ్డి పెద్ద సైకో అయితే కాసు చిన్న సైకో. గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లో తెలంగాణ నుంచి మద్యం తెచ్చి అమ్మడం ద్వారా రోజూ ఎమ్మెల్యేకి రూ.కోటి అందుతోంది. తాడేపల్లిలో ఉండే సైకో, గురజాలలో ఉండే సైకోలా మేము ఎవరి పొట్ట కొట్టలేదు. హైదరాబాద్‌లో చంద్రబాబు ఇల్లు సారా డబ్బుతో కట్టారని విమర్శిస్తున్నారు. ఆయన ఇల్లు ఎప్పుడు కట్టారో మీకు తెలుసా? సారాయితో ఇల్లు




కట్టుకోవాల్సిన ఖర్మ చంద్రబాబుకు లేదని యరపతినేని స్పష్టం చేశారు. తాడేపల్లి కొంప అవినీతి డబ్బుతో కట్టారు. లక్ష కోట్ల అవినీతి చేసిన ఖైదీ నెంబర్ 6093 కట్టిందే ఆ తాడేపల్లి కొంప. మీకూ, మాకు రాజకీయాల్లో పోలికే లేదు. మీరు నరహంతకులు. మా అధినేతది పది మందికి తిండిపెట్టే కుటుంబం. కార్యకర్తలు చనిపోతే వారి పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివించడం, అందరికీ సాయం చేయడం నారా కుటుంబానికి అలవాటు. మీకు ఒక్క ట్రస్ట్ అయినా ఉందా అని యరపతినేని ప్రశ్నించారు. 2014 వరకూ నేను అద్దె ఇంట్లో ఉన్నాను. ఆ తర్వాత బ్యాంకులో లోను తీసుకుని ఇల్లు కట్టుకున్నాను. రూ. 50 కోట్లతో నేను ఇల్లు కట్టి ఉంటే ఆ ఇల్లు మీరు తీసేసుకోండి. నేను గొడ్డుకారం తిని కూడా బతకగలను. మీ చీకటి బాగోతాలు గురించి మాట్లాడేందుకు మేము సిద్ధం. కాసు బ్రహ్మానందరెడ్డి ట్రస్ట్ కేవలం అవినీతి సొమ్ముతో ఏర్పాటు చేసింది. నా ఇంటి పేరు కాసు కానీ నా దగ్గర కాసుల్లేవని లేదని మహేష్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని యరపతినేని విమర్శించారు. కాసు అధికార దాహానికి 11 మంది ఎస్సీ, ఎస్టీ , మైనారిటీలను హత్య చేశారు. నీ కూతురు వయసున్న 8 మంది పిల్లలు గుంతలో పడి చనిపోయారు. పల్నాడు చరిత్ర తెలియని కాసు మహేష్ రెడ్డిని ఇక్కడి నుంచి తరిమికొడతాం. డబ్బు కోసం గడ్డి తినే వ్యక్తి కాసు మహేష్‌రెడ్డి. బ్రహ్మయ్య అనే రైతును అన్యాయంగా పొట్టన పెట్టుకున్నారు. లిక్కర్ వ్యాపారం చేసి కోట్లు సంపాదించిన ఎందరో నాశనమైయ్యారు. నీకూ , సైకో జగన్ రెడ్డికీ అదే గతి పడుతుంది. గుంటనక్కలు మీరు. చంద్రబాబు, నారా లోకేష్ సింహాలు. ..మీరేంటి మా గురించి మాట్లాడేది? మేము పల్నాటి పులులం. పులి ఆకలేస్తే గడ్డి మేయదని యరపతినేని స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో చిరంజీవి కలకలం

**- రాష్ట్ర రాజకీయాలపై మెగాస్టార్ వ్యాఖ్యలు పెనుదుమారం.. చిరుపై విరుచుకుపడుతున్న వైసీపీ**

**అమరావతి (చైతన్యరథం):** రాష్ట్ర రాజకీయాలపై మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు పెనుదుమారం రేపుతున్నాయి. చిరంజీవి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా వైసీపీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు విరుచుకుపడుతున్నారు. మరో పక్క పలువురు టీడీపీ నాయకులు చిరంజీవి వ్యాఖ్యల్లో తప్పేముందని ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో చిరంజీవి అభిమానులు పలు ప్రాంతాల్లో వైసీపీ నాయకుల విమర్శలకు వ్యతిరేకంగా నిరసనలకు దిగటం ఉద్రిక్తతలకు తావిస్తోంది. చిరంజీవిపై విరుచుకుపడిన మంత్రులకు ఆయన సోదరుడు నాగబాబు బుధవారం కౌంటర్ ఇచ్చారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌లో వాల్తేరు వీరయ్య 200 రోజుల వేడుకల్లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ రాజకీయంగా ఏపీ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీ లాంటి వాళ్లు అంటూ పరోక్షంగా ఏపీ ప్రభుత్వానికి చురకలంటించారు. మీ లాంటి వాళ్లు ప్రత్యేక హోదా గురించి, రోడ్ల నిర్మాణం గురించి, ప్రాజెక్టులు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల గురించి ఆలోచించాలి. పేద వారి కడుపు నింపే దిశగా ఆలోచించాలి. అలా చేస్తే అందరూ మీకు తలవంచి నమస్కరిస్తారు. అంతేకానీ పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం లాగా సినీ ఇండస్ట్రీపై పడతారేంటి అని మండిపడ్డారు. 2014 తర్వాత నుంచి కేవలం సినిమాలకు మాత్రమే చిరంజీవి పరిమితమయ్యారు. రాజకీయాలకు పూర్తిగా దూరమయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఇటీవల 'బ్రో' సినిమా విషయంలో జరిగిన పలు ఘటనల నేపథ్యంలోనే చిరంజీవి ఇలా స్పందించినట్లుగా చర్చ జరుగుతోంది.

## అభిమానుల నిరసన

మెగాస్టార్ చిరంజీవిని ఉద్దేశించి వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొడాలి నాని చేసిన వ్యాఖ్యలపై మెగా ఫ్యాన్స్ మండిపడ్డారు. కొడాలి నాని వ్యాఖ్యలను నిరసిస్తూ గుడివాడలో అభిమానులు ఆందోళనకు దిగారు. పట్టణంలో ర్యాలీని చేపట్టారు. జై చిరంజీవ... కొడాలి నాని డౌన్ డౌన్.. అంటూ నినాదాలు చేశారు. చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలకు కొడాలి నాని బహిరంగ క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మెగా ఫ్యాన్స్ ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు యత్నించారు. ఈ సందర్భంగా పోలీసులకు, మెగాఫ్యాన్స్‌కు మధ్య తోపులాట జరిగింది. చిరంజీవి యువత అధ్యక్షుడు కందుల రవితో పాటు పలువురు అభిమానులను పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో పోలీసు వాహనానికి అడ్డంగా రోడ్డుపై పడుకుని అభిమానులు నిరసన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన మెగా ఫ్యాన్స్ ను నిలువరించడం పోలీసులకు కష్టసాధ్యంగా మారింది. దీంతో గుడివాడలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మరోవైపు విజయవాడలో కూడా మెయిన్ రోడ్డుపై చిరంజీవి అభిమానులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వంగవీటి రంగా విగ్రహానికి పాలాభిషేకం చేశారు. వచ్చే ఎన్నికల్లో చిరంజీవి, రంగా అభిమానుల ఓట్లతో కొడాలి నానికి బుద్ధి చెపుతామని హెచ్చరించారు.

## నాగబాబు కౌంటర్

మీ బతుక్కి మీ శాఖల మీద అవగాహన ఉండదు.. అభివృద్ధి అనేదానికి అర్థమే తెలియదు.. బటన్ నొక్కి కోట్లల్లో ముంచి వేల మందికి ఉచితాలు పంచడమే అభివృద్ధి అనుకుంటున్నారా.. అని చిరంజీవి సోదరుడు నాగబాబు ప్రశ్నించారు. కొన్ని రోజులుగా సినిమా ఇండస్ట్రీని వైసీపీ మంత్రులు ఎలా టార్గెట్ చేశారో తెలియంది కాదు. బ్రో సినిమా విషయంలోనే కాకుండా.. రాజ్యసభలో సైతం హీరోల రెమ్యూనరేషన్‌పై వైసీపీకి చెందిన ఓ ఎంపీ మాట్లాడటాన్ని.. తిప్పికొడుతూ చిరంజీవి చిన్న క్లాస్ ఇచ్చారు. ఆయన చెప్పిన దానిలో ఎవరినీ హర్ట్ చేసే పదాలు కూడా ఏం లేవు. ప్రజల అవసరాలపై దృష్టిపెట్టండి.. మిమ్మల్ని నెత్తిన పెట్టుకుంటారని మాత్రమే చెప్పారు. దీనికి ఏపీ ప్రభుత్వాన్ని, మంత్రులని విమర్శించినట్లుగా భావిస్తూ.. మెగాస్టార్‌ని ట్రోల్ చేస్తూ.. ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని నాగబాబు ట్విట్టర్ వేదికగా స్పందించారు.

## చోటా మోటా పకోడిగాళ్లు కూడా చిరంజీవిని విమర్శిస్తారా: బోండా ఉమ

మెగాస్టార్ చిరంజీవిని వైసీపీ వాళ్లు విమర్శించడంలో ఆశ్చర్యం లేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. గతంలో రజనీకాంత్, కేసీఆర్‌ను విమర్శించారు.. ఇప్పుడు చిరంజీవిని విమర్శిస్తున్నారు. చిరంజీవి మాటల్లో ఏం తప్పుంది. సినీ పరిశ్రమ జోలికెందుకు వస్తారని ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనులు చేయాలని చిరంజీవి చెప్పారు. చోటా మోటా పకోడిగాళ్లు కూడా చిరంజీవిని విమర్శిస్తారా అని మండిపడ్డారు. చిరంజీవి వంటి వారికే ఇబ్బంది కలిగి అలా మాట్లాడారంటే అర్థం చేసుకోవాలని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. తమ శాఖల గురించి 10 నిమిషాలు మాట్లాడలేని మంత్రులు మీడియా ముందుకొచ్చి ఏదో బ్రహ్మాండం బద్దలైనట్లు చిరంజీవి గురించి ఏదేదో మాట్లాడుతున్నారన్నారు. అయినా


గుడివాడలో కోడాలి నానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న మెగా అభిమానులు

చిరంజీవి చెప్పినదాంట్లో తప్పేముందని, నిజాలే మాట్లాడారన్నారు. ప్రభుత్వానికి ఓ సలహా ఇచ్చారు... అంతే కదా అన్నారు.

## చిరంజీవిపై విరుచుకుపడిన వైసీపీ నేతలు

చిరంజీవి చేసిన వ్యాఖ్యలపై మంత్రి రోజా స్పందించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... చిరంజీవి చెబితే పని చేసే పరిస్థితుల్లో జగన్ లేడని అన్నారు. గడపగడపకూ వచ్చి చూస్తే తమ ప్రతభుత్వం రోడ్లు వేసిందో? లేదో? తెలుస్తుందన్నారు. చిరంజీవికి ఏం అర్హత ఉందని సినిమా టిక్కెట్ ధరలు పెంచమని అడిగారని నిలదీశారు. హీరోలందరూ కలిసి జగన్ దగ్గరకు ఎందుకు వెళ్లారో చెప్పాలన్నారు. రాష్ట్ర విభజన సమయంలో చిరంజీవి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. అప్పుడే ప్రత్యేక హోదా గురించి హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని చట్టం చేయమని ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. కేంద్రమంత్రిగా ఆయన ఒక్క ప్రాజెక్టు అయినా చేపట్టారా? అని ఆగ్రహించారు. హోదా గురించి ఆ రోజే పోరాడాల్సిందన్నారు. సినిమా ఫంక్షన్‌లో ప్రభుత్వంపై విమర్శలు చేయడమేమిటని, అలా చేస్తే ఊరుకునేది లేదన్నారు. తమ్ముడిపై ప్రేమతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు.

మాజీమంత్రి కొడాలి నాని స్పందిస్తూ తనదైన శైలిలో నోటికి పని కల్పించారు. సినిమా పరిశ్రమలోని పకోడీగాళ్లు ప్రభుత్వం ఎలా ఉండాలో సలహాలు ఇస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

చిరంజీవి మొదట తన తమ్ముడు పవన్ కల్యాణ్‌కు జ్ఞానబోధ చేయాలని మంత్రి గుడివాడ అమర్నాథ్ హితవు పలికారు. చిరంజీవి అంటే తనకు గౌరవం ఉందని, అయితే ఆయన సినిమాలను రాజకీయాల్లోకి లాగవద్దని మాట్లాడినట్లుగా తెలిసిందని, కానీ అలా మొదట చేసింది ఎవరో తెలుసుకోవాలన్నారు. సినిమాలను రాజకీయాల్లోకి తెచ్చింది జనసేన అధినేత అన్నారు. మళ్లీ దాడికి ప్రతిదాడి చేస్తే బాధపడుతున్నారన్నారు.

అంతకుముందు మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ... తమ్ముడు తనవాడైనా ధర్మం చెప్పాలని చిరంజీవికి సూచించారు. బ్రో సినిమాలో తన క్యారెక్టర్ పెట్టారా? లేదా? చెప్పాలన్నారు. చిరంజీవి అంటే తనకు గౌరవం ఉందన్నారు.

మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలపై మంత్రి బొత్స సత్యనారాయణ కూడా స్పందించారు. సినిమా పరిశ్రమ ఓ పిచ్చుకనా చిరంజీవి చెప్పాలన్నారు. ఏ ఉద్దేశంతో చిరంజీవి అలా మాట్లాడారో తెలియదన్నారు. చిరంజీవి ఎందుకు వ్యాఖ్యలు చేశారో చెప్పాలన్నారు.

రాజకీయాల్లో దాడి చేస్తే ఎదురుదాడి ఉంటుందని మాజీమంత్రి పేర్ని నాని అన్నారు. బ్రో సినిమాలో ఒక రాజకీయ నాయకుడిపై కక్ష తీర్చుకునే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిరంజీవి కాంగ్రెస్‌లో కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే ప్రత్యేక హోదాను చట్టంలో పెట్టలేదన్నారు. అప్పుడు ఆయన ఏం చేశారని ప్రశ్నించారు. దృతరాష్ట్రుడికి తన కుమారులపై ప్రేమ ఉంటే ఎలా నష్టం జరిగిందో.. అలాంటి ప్రేమ ఉంటే ఇప్పుడూ నష్టం జరుగుతుందన్నారు.

వైసీపీ ఎంపీ నందిగం సురేశ్ స్పందిస్తూ... చిరంజీవి గారు, తొలుత మొదలు పెట్టిందే మీ తమ్ముడు అని ట్వీట్ చేశారు. బురద రాజకీయాలు చేయవద్దని మీ తమ్ముడికి చెప్పాలన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలని పవన్ కు చెప్పాలని... రాష్ట్రానికి ప్రత్యేక హోదాను ఎలా తీసుకురావాలో మేం చూసుకుంటామని చెప్పారు.

## రజక కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

**- జీవనోపాధి నిమిత్తం ఇస్త్రీ పెట్టెలు పంపిణీ**



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం రజక కుటుంబాలకు వందలో 30 కుటుంబాలకు మాత్రమే ఆసరా ద్వారా రూ.10 వేలు వేసి, రాష్ట్రంలో రజక కుటుంబాలందరికీ కూడా ఇచ్చేశామంటూ ప్రకటనలను ఇస్తూ ముఖ్యమంత్రి జగన్ రజకులను మోసం చేస్తున్నారని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ నేత బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం సింగ్‌నగర్ ప్రధాన కార్యాలయం నందు 50 మంది రజక సోదరులకు జీవనోపాధి నిమిత్తం... ఇస్త్రీ పెట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేశినేని శివనాథ్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రజక సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కైలేకు.. క్షణమైనా ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదు

**- వర్ల కుమార్ రాజా**



పామర్రు (చైతన్యరథం): నాలుగేళ్లలో వంతెన పూర్తి చేయలేని దద్దమ్మ ఎమ్మెల్యే తక్షణమే పనులు పూర్తి చేయాలి.. లేకుంటే ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వర్ల కుమార్ రాజా డిమాండ్ చేశారు. పామర్రు పట్టణంలోని కొత్తకోదు ఛానల్ వంతెన కూలిపోయి ప్రజలు నడవడానికి కూడా అవస్థలు పడుతుంటే.. నాలుగేళ్లుగా పూర్తిస్థాయి పనులు చేయలేని దద్దమ్మ ఎమ్మెల్యే ఉండి ఏం ప్రయోజనమని వర్ల కుమార్ రాజా ప్రశ్నించారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన వంతెన పనుల్ని పరిశీలించారు. తక్షణమే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అప్రోచ్ రోడ్, ప్రొటక్షన్ వాల్, రైలింగ్ లేకుండా ఎవరైనా ఎప్పుడైనా వంతెన కడతారా అని నిలదీశారు. వర్షం పడితే నీరు నిలిచిపోతోంది. గుంతల్లో ఎక్కడ పడతామోనని ప్రజలు భయపడుతున్నారు. అయినా.. ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ నిమ్మకు నీరెత్తినట్లు, ఫిడేల్ వాయించే నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నాడు. ఎమ్మెల్యేకి దమ్ముంటే 15 రోజుల్లో మిగిలిన పనులన్నీ పూర్తిచేయాలి. లేకుంటే.. ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నీవు చేతకానివాడినని చెప్పి తప్పుకో.. మరో ఆరు నెలల్లో మేం అధికారంలోకి వచ్చాక పూర్తి చేసి తెలుగుదేశం పార్టీ సత్తా చాటుతాం అని సవాల్ చేశారు.

# యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

**- శ్రేణులకు గుంటూరు జిల్లా టీడీపీ నేతల పిలుపు**



గుంటూరు (చైతన్యరథం) : ఈ నెల 13వతేది నుంచి గుంటూరు జిల్లాలోని తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాల్లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని శ్రేణులకు గుంటూరు జిల్లా టీడీపీ నేతలు పిలుపు నిచ్చారు. బుధవారం గుంటూరులోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు. నారా లోకేష్ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి పాదయాత్రకు మద్దతుగా నిలుస్తున్నారని తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలోని ప్రజలు విసిగిపోయారని, టీడీపీ అధికారంలోకి వస్తేనే భవిష్యత్తు ఉంటుందనే భావనలో ఉన్నారని అన్నారు. ఈ నెల 13 నుంచి జరగబోయే లోకేష్ యువగళం పాదయాత్రలో కార్యకర్తలు, పార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 179 రోజులుగా యువగళం పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగుతుందని, రాష్ట్రంలో జరుగుతున్న జగన్‌రెడ్డి అరాచక పాలనను ఇంటికి పంపడానికి లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజా దండయాత్రగా మారిందని టీడీపీ మాజీమంత్రి అలపాటి రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు.

లోకేష్ యువగళం పాదయాత్ర చారిత్రాత్మకమైందని, లక్షలాది మంది దీవెనలు అందుకుంటున్న లోకేష్ ... పార్టీ భవిష్యత్తు నాయకుడిగా నిలవడం ఖాయమని టీడీపీ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. యువగళం పాదయాత్రతో వైసీపీ నాయకులకు కంటిపై కునుకు లేకుండా పోయిందని మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య వ్యాఖ్యానించారు. పాదయాత్ర ప్రారంభం నాటినుంచి రోజు రోజుకూ లోకేష్ కు ప్రజల ఆదరణ నిరంతరం పెరుగుతూనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, దాసరి రాజామాస్టారు, మన్నవ మోహన్ కృష్ణ, మద్దిరాల ఇమ్మానుయేల్, కలపటపు బుచ్చిరాంప్రసాద్, కూచిపూడి విజయ, కనపర్తి శ్రీనివాసరావు, సుఖవాసి శ్రీనివాసరావు, పెందుర్తి శ్రీనివాసరావు, సింహాద్రి కనకాచారి, షేక్ కరీముల్లా, కంచర్ల శివరామయ్య, జంపని హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతుంటే పట్టించుకోరా..?

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఫైర్..
- సిటీలో చాప కింద నీరులా విజృంభిస్తున్న డయేరియా
- కార్పొరేషన్ కమిషనర్ వికాస్ ను కలిసి వినతి పత్రం అందజేసిన నేతలు
- సిటీలో ఎక్కడో పైప్ కి రంధ్రం పడటం వల్ల నీరు కలుషితం అవుతున్నాయి..
- కార్పొరేషన్ అధికారులు స్పందించకపోతే కార్యాలయాన్ని ముట్టడిస్తాం..



నెల్లూరు (చైతనరథం) : సిటీలో డయేరియాతో ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే..అధికారులు గానీ, ఎమ్మెల్యే గానీ పట్టించుకోవడం లేదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మండిపడ్డారు.. కుసుమ హరిజన వాడ, చింతా రెడ్డి పాలెం, కోట మిట్ట ప్రాంతాల్లో నీరు కలుషితం అవ్వడం వల్ల డయేరియా వ్యాప్తి చెందుతుందని ఆయన అన్నారు.. ప్రజలు ఎదుర్కొంటున్న ఈ ప్రధాన సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్తే పట్టించుకోవడం లేదన్నారు.. గత ప్రభుత్వ హయాంలో 1100 కోట్ల రూపాయలతో మంచినీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు చేపడితే.. టిడిపి నేతల మీద పగతో వాటిని వైసీపీ ప్రభుత్వం పూర్తి చెయ్యలేక పోయిందన్నారు.. నెల్లూరు సిటీ ప్రజలకు సంగం నుంచి మంచి నీరు అందించేందుకు పైప్ లైన్ ఏర్పాటు చేస్తే.. దానికి నీరు ఇవ్వడం లేదన్నారు.. కలుషిత నీటి వల్ల ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రాణాలు పోతున్నాయని.. ఇంకా ఆలస్యం చేస్తే ప్రాణ నష్టం జరుగుతుందని కోటంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. కార్పొరేషన్ అధికారులు స్పందించకుంటే కార్యాలయాన్ని ముట్టడిస్తామని కోటంరెడ్డి హెచ్చరించారు.

## చంద్రబాబునాయుడుపై కేసు నమోదు చేయడం దారుణం

- టీడీపీ కార్యకర్తలపై దాడులు జరిపి, తిరిగి వారిపై కేసులు పెట్టడం నీచమైన చర్య
- పెద్దిరెడ్డి రెండో సీఎంలా వ్యవహరిస్తున్న వైనం
- మాజీ ఎమ్మెల్యే వైకుంఠ ప్రభాకర్ చౌదరి



అనంతపురం (చైతన్యరథం): పుంగనూరు ఘటనలో చంద్రబాబును ఏ1గా కేసు నమోదు చేయడం దారుణమని అనంతపురం అర్బన్ టీడీపీ మాజీ ఎమ్మెల్యే వైకుంఠ ప్రభాకర్ చౌదరి మండిపడ్డారు. ప్రాజెక్టుల పరిశీల భాగంగా సొంత జిల్లాలో పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై కేసులు పెట్టడం ఏమిటని నిప్పులు చెరిగారు. ప్రాజెక్టుల పరిశీలన లో భాగంగా చిత్తూరు జిల్లా కు వెళ్లిన చంద్రబాబు పై కేసులు పెట్టడంపై అనంతపురంలో మండిపడ్డారు. వైసీపీ నాయకులు టీడీపీ కార్యకర్తలపై దాడులు చేసి మరల టీడీపీ కార్యకర్తల పైనే కేసులో పెట్టడం నీచమైన చర్య. జగన్ నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. వైసీపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెండో సీఎంలా వ్యవహరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి.. నీ తమ్ముడు ద్వారాకనాథ్ రెడ్డి ఏమేమి అరాచకాలు చేస్తున్నాడు అందరికీ తెలుసనన్నారు. ఏనాడు కోర్టు మెట్లు ఎక్కని వారిపై కేసులు పెట్టి వేధించడం.. టీడీపీ సానుభూతిపరులను కేసులతో మానసిక క్షోభ గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంగా రాజశేఖర్ రెడ్డి ఉన్నపుడు కూడా ఇలాంటి పాలన చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# యువగళం పాదయాత్ర రాష్ట్రంలో చరిత్ర సృష్టించబోతుంది

- టీడీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడంలో యువగళానిది ప్రధాన పాత్ర
- గుంటూరు పార్లమెంట్ లో జరిగే లోకేష్ యాత్రను విజయవంతం చేయండి
- శ్రేణులకు టీడీపీ నేత మన్నవమోహనకృష్ణ పిలుపు



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రంలోని ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని, యువగళం వైసీపీ దౌర్జన్య పాలనకు చరమగీతం పాడనుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. లోకేష్ చేపట్టిన పాదయాత్ర రాష్ట్రంలో చరిత్ర సృష్టించబోతుందన్న అయన... ఈనెల 12వ తేది నుంచి గుంటూరు పార్లమెంట్‌లో ప్రవేశిస్తున్న నేపథ్యంలో పాదయాత్రను విజయవంతం చేయాలని శ్రేణులకు మన్నవమోహనకృష్ణ సూచించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న అయన... వైసీపీ హయాంలో మూడేళ్లుగా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, టీడీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడంలో పాదయాత్ర ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు లేవని, వారి భవిష్యత్తును విస్మరిస్తున్నారని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు సరైన ఉద్యోగ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయని, లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైందని, లోకేష్ పాదయాత్రతో అన్ని వర్గాల ప్రజలతో పాటు యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపిందన్నారు. పాదయాత్రలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతికార్యకర్త క్రమశిక్షణతో యాత్రను జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మాకినేని పెద్ద రత్తయ్య, ఆలపాటి రాజేంద్రప్రసాద్, పొన్నూరు మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర, గుంటూరు తూర్పు టీడీపీ ఇంఛార్జి నసీర్ అహ్మద్, గుంటూరు పశ్చిమ ఇంఛార్జి కోవెలమూడి రవీంద్ర, గుంటూరు నగర అధ్యక్షులు డెగల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చింతలంపల్లి గ్రామ రహదారి వద్ద మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ సెల్ఫీ ఛాలెంజ్



గుంతకల్లు (చైతన్యరథం) : వైసీపీ అధికారంలోకి వచ్చి 4సం.లు పూర్తి కావొస్తున్న కంకరు పోసి అర్ధాంతరంగా పనులు ఆపడం చూస్తుంటే చాలా విడ్డురంగా ఉందని గుంతకల్లు మండలం చింతలంపల్లి గ్రామ రహదారి వద్ద గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జ్ ఆర్. జితేంద్ర గౌడ్, తెదేపా నాయకులతో కలసి, గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని మీరు చేసిన అభివృద్ధి ఇదేనా అని సెల్ఫీ చాలెంజ్ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో చింతలాంపల్లి గ్రామం మరియు గుంతకల్లు పట్టణం, మండలం నాయకులు, తెలుగు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురంలో సోషల్ మీడియా విభాగం విస్తృతస్థాయి సమావేశం

- పార్టీ గెలుపులో సోషల్ మీడియా పనితీరుపై చర్చ



కమలాపురం (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ముఖ్యంగా సోషల్ మీడియాలో ప్రభుత్వ అరాచాకాన్ని ప్రశ్నిస్తూ... సోషల్ మీడియా విభాగం పనిచేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పుత్తా నరసింహారెడ్డి తనయుడు కృష్ణ చైతన్యరెడ్డి కోరారు. బుధవారం కమలాపురం నియోజకవర్గం సోషల్ మీడియా విస్తృత స్థాయి సమావేశం స్థానిక టీడీపీ కార్యాలయంలో చేపట్టారు. ఈ సమావేశంలో వచ్చే ఎన్నికల్లో సోషల్ మీడియా పోషించాల్సిన పాత్ర... టీడీపీ వల్ల ప్రజలకు జరిగే మేలు తదితర అంశాలపై సూచనలు చేశారు. సోషల్ మీడియా ఉపయోగించి నాయకులకు, కార్యకర్తలకు కూడా సోషల్ మీడియాను ఎలా ఉపయోగించుకోవాలి? ఎలా వాడితే ప్రజలకు చేరువ కాగలం లాంటి విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, లోమడ వాసుదేవరెడ్డి, పాలగిరి సుబ్బా రెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మండల రైతు అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, జిల్లా ముస్లిం మైనారిటీ అధ్యక్షు డు ఖాదర్బాషా, గంగవరం ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న ప్రాజెక్టులకు కనీస మరమ్మతులు చేయలేని ప్రభుత్వం

- కొత్త ప్రాజెక్టుల కట్టడం కూడానా..?
- రైతు శ్రేయస్సుకు ఏం చేసింది..?
- మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు



నూజివీడు (చైతన్యరథం) : కొత్త ప్రాజెక్టులు కట్టడం ఏమోగానీ దెబ్బతిన్న వాటిని కనీసం మరమ్మత్తులు కూడా చేయలేని ఈ ప్రభుత్వం రైతు శ్రేయస్సుకు ఏం చేస్తుందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ముసునూరు మండలం బలివే గ్రామంలోని దెబ్బతిన్న తంబిలేరు సబ్ ఛానల్‌ను బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. గత మూడు సంవత్సరాల క్రితం భారీ వర్షాలకు సబ్ ఛానల్ దెబ్బతిని కోతకు గురైందన్నారు. నాటి నుంచి కనీసం మరమ్మత్తులు కూడా చేయకుండా అధికారులు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరించడంతో సబ్ ఛానల్ ద్వారా బలివే వేల్పుచర్ల గ్రామాలలో దాదాపు 6వేల ఎకరాల్లో సాగు భూమి కి నీరు అందని పరిస్థితి ఉందన్నారు. నూజివీడు అభివృద్ధి నేనే చేశాను అంటున్న అధికార నాయకులకి ఇలాంటివి కనబడవని రైతు శ్రేయస్సు కోరితే సబ్ ఛానల్ కు తక్షణ మరమ్మత్తులు చేయాలని ఈ సందర్భంగా ముద్దరబోయిన సెల్ఫీ చాలెంజ్ తో డిమాండ్ చేశారు.

# ఓటర్ వెరిఫికేషన్ అంటే తమాషాగా ఉందా..?

- ఆరు మండలాలకు తహసీల్దార్లే లేరు.. 21లోగా వెరిఫికేషన్ ఎలా చేస్తారు?
- ఓటర్ వెరిఫికేషన్ తీరుపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం) : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు... ఓటర్ జాబితా వెరిఫికేషన్ అంటే అధికార పార్టీ వారికి తమాషాగా ఉందా? అంటూ అధికారులు, వైసీపీ నాయకులపై మాజీమంత్రి పరిటాల సునీత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత కొన్ని రోజులుగా రాప్తాడు నియోజకవర్గంలో ఓటర్ వెరిఫికేషన్‌లో జరుగుతున్న అక్రమాలపై ఆమె నిప్పులు చెరిగారు. కొందరు బీఎల్‌ఏలతో సునీత తన క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఈసారి ప్రకాష్‌రెడ్డి గెలవలేనని ఇష్టారాజ్యంగా దొంగ ఓట్లు నమోదు చేయించడం, టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగించేలా అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ఆక్షేపించారు. ఇందుకు కొందరు అధికారులు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని పరిటాల సునీత అగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ ఆధార్ కార్డు సృష్టించిన కేసులో ముద్దాయిగా ఉన్న ఇంతియాజ్ అనే తాత్కాలిక కంప్యూటర్ ఆపరేటర్ ను రాప్తాడు తహసీల్దార్ కార్యాలయం లో అనధికారికంగా నియమించుకొని ఓటరు జాబితా సవరణ పనులు చేపట్టారని అన్నారు. దీనిపై మేము కలెక్టర్ కు, ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తే అతన్ని అక్కడి నుంచి తప్పించాం న్నారు. ఈనెల 4వ తేదీన చెన్నేకొత్తపల్లి మండలం నరసింగరాయునిపల్లిలో దొంగ ఓట్లపై ప్రశ్నిస్తే దాడులు చేశారని.. దీనిపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. కలెక్టర్ ఈనెల 21వ తేదీలోగా ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశిస్తున్నారని.. కానీ రాప్తాడు నియోజకవర్గంలో ఏ మండలంలోనూ పూర్తి స్థాయి తహసీల్దార్లు లేరని అన్నారు. కొన్ని చోట్ల బీఎల్వోలే కనిపించడం లేదని, మరి దీనిని ఎలా పూర్తి చేస్తారని ఆమె ప్రశ్నించారు. డిప్యూటీ తహసీల్దార్లను ఎఫ్ఏసి కింద తహసీల్దార్లుగా నియమించారని.. వీరినే ఎన్నికల విధులకు సంబంధించిన ఏఈఆర్వోలుగా వైసీపీ నాయకులు తెచ్చుకున్నారన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం వీరికి ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించే అర్హత ఉందా అని నిలదీశారు. రాప్తాడు ఏఈఆర్ఓగా పని చేస్తున్న లక్ష్మీనరసింహ ఒక అధికారిలా కాకుండా వైసీపీ ఏజెంట్ లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆయన గతంలో అనంతపురంలో పని చేసినప్పుడు ఇలానే 16వేల నకిలీ ఓట్లు చేర్చారని.... అంతేకాకుండా టీడీపీ ఓట్లు తొలగించడంలో సిద్ధహస్తుడని.. అలాంటి వ్యక్తిని రాప్తాడుకు తెచ్చుకున్నారన్నారు. ఆయన ఇప్పుడు ఏకంగా ఓటర్ వెరిఫికేషన్ లాగిన్, యూజర్ నేమ్, పాస్ వర్డ్ ను వైసీపీ నాయకులకు ఇచ్చేశారని ఆరోపించారు. నగరంలో ఒక రహస్య ప్రాంతంలో ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులను వారికి అనుకూలంగా చేర్చుకుంటున్నారని మాకు సమాచారం అందిందని సునీత అన్నారు. ఇష్టారాజ్యంగా ఓట్లు తొలగించడం.. నకిలీ ఓట్లు నమోదు చేయడం చేస్తున్నారని అన్నారు. అత్యంత రహస్యంగా కేవలం ఎన్నికల అధికారుల వద్ద మాత్రమే ఉండాల్సిన డీఎస్ఈ డేటా వైసీపీ నేతల చేతుల్లోకి ఎలా వచ్చిందని ప్రశ్నించారు.

అది వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి ఇచ్చి అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. మరోవైపు కొన్ని చోట్ల ఓటర్ వెరిఫికేషన్ కోసం తమ పార్టీ బీఎల్‌ఏలు బీఎల్వోలను అహ్వానిస్తున్నా.. వారు రావడం లేదని.. మరి అలాంటప్పుడు ఓటర్ వెరిఫికేషన్ ను ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. దీనిపై రెండు జిల్లాల కలెక్టర్లు స్పందించి.. పక్కాగా ఓటర్ వెరిఫికేషన్ జరిగేలా చూడాలని కోరారు. అలా చేయని పక్షంలో ఈ విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు...

## జగన్‌రెడ్డిది నియంతపాలన

- జగన్ దురాగతాలకు అడ్డూ అదుపు లేదు
- చంద్రబాబుకు వచ్చిన ఆదరణ చూసి ఓర్వలేకే కక్షసాధింపు చర్య
- పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



గాజువాక ( చైతన్యరథం) : జగన్ రెడ్డిది నియంతపాలన అని పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పల్లా మాట్లాడుతూ.. జగన్ దురాగతాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని, చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుని ఇష్టారాజ్యంగా జగన్ రెడ్డి నియంత పాలన చేస్తున్నాడని ఆగ్రహాం వ్యక్తం చేశారు. చంద్రబాబు చేపట్టిన పెన్నా నది నుండి వంశధార యాత్రకు విశేష ప్రజాదరణ లభిస్తోందని అన్నారు. అది చూసి ఓర్వలేక తప్పుడు కేసులు పెట్టారు. రాయలసీమలో పర్యటనకు విశేష ఆదరణ వచ్చిందన్నారు. వచ్చిన ఆదరణ చూసి ఓర్వలేక చంద్రబాబు పై హత్యాయత్నం, నేరపూరిత కుట్ర కింద కేసు నమోదు చేశారని ఆయన అన్నారు. కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలి టీడీపీ అధికారంలో వున్నపుడు ప్రతిపక్షాల పాద యాత్రలకు ఎలాంటి అవరోధాలు కలిగించ లేదని అన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం అంగళ్లులో ఇటీవల జరిగిన పరిణామాలకు ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. అవాంఛనీయ సంఘటనలను పోలీసులు అడ్డుకోవాల్సిన అవసరం లేదా ఏకపక్షంగా పోలీసులు ఎలా వ్యవహరిస్తారని ప్రశ్నించారు. ముదివీడు పోలీస్ స్టేషన్‌లో చంద్రబాబుతో సహా 20 మందికి పైగా టీడీపీ నేతలపై హత్యాయత్నం కేసులు పెట్టారు ఇది రాజకీయ కక్షసాధింపు చర్య అని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. వైసీపీ పాలనలో సుజల ప్రవంతి ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

## నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గంలో వివిధ వార్డులు, గ్రామాలకు తాగునీరు సరఫరా

- వాటర్ ట్యాంకర్ల ద్వారా 13 ట్రిప్పుల తాగునీరు సరఫరా



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి పట్టణం 20వ వార్డులోని కొప్పురావుకాలనీ, రత్నాల చెరువు, మంగళగిరి మండలంలోని నవులూరు, తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామంలోని రాధారంగనగర్‌లో నారా లోకేష్ సహకారంతో వాటర్ ట్యాంకర్ల ద్వారా బుధవారం 13 ట్రిప్పుల తాగునీటిని సరఫరా చేయించారు. నవులూరుకు 7 ట్రిప్పులు, రధారంగనగర్‌కు 4 ట్రిప్పులు, కొప్పురావుకాలనీ, రత్నాల చెరువుకు ఒక్కొక్క ట్రిప్పు చొప్పున తాగునీటిని సరఫరా చేశారు. తాగునీటిని సరఫరా చేసే పైపు లైన్లు, మోటర్లు మరమ్మత్తులకు గురికావడంతో రెండు రోజులుగా తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు. జలధార పేరుతో మంచినీటి ట్యాంకర్లను పంపించి తాగునీటిని సరఫరా చేయించారు. వాటర్ ట్యాంకర్‌ను పంపి తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్‌కు ఆయా గ్రామాలు, వార్డుల నివాసితులు ధన్యవాదములు తెలిపారు.

# ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటు

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించిన ప్రతిపక్ష నేతపై ప్రభుత్వం హత్యాయత్నం కేసు బనాయించడం సిగ్గుచేటు అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల పుంగనూరు, అంగళ్లులో మంత్రి పెద్దిరెడ్డి అనుచరుల పథకం ప్రకారమే చంద్రబాబు యాత్రపై దాడి చేశారని అన్నారు. పోలీసులు సైతం వైసీపీ కార్యకర్తల్లా రాళ్లు వేసి దాడికి పాల్పడటం దుర్మార్గమని, చంద్రబాబు పర్యటనకు వస్తున్న ప్రజా వెల్లువ చూసి ఓర్చుకోలేకనే వైసీపీ నేతలు దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. జడ్ ప్లస్ కేటగిరి ఉన్న చంద్రబాబు మారణాయుధాలు కలిగి ఉన్నారని కేసులు నమోదు చేయడం చూస్తుంటే రాష్ట్రంలో పోలీసులు ఏస్థాయిలో దిగజారి ప్రవర్తిస్తున్నారో అర్థం చేసుకోవచ్చున్నారు. గతంలో చంద్రబాబు ఇంటిపై, టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిపై ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలన్నారు. కాకినాడలో దళితుడైన సుబ్రమణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దారుణంగా చంపి డోర్ డెలివరీ చేసినా పోలీసులు ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు వ్యతిరేకంగా మాట్లాడితే పోలీసులతో జగన్ ప్రభుత్వం కేసులు పెట్టించడం దారుణమన్నారు. విపక్ష నేత చంద్రబాబు ర్యాలీలకు, ధర్నాలకు అనుమతి



ఇవ్వని ప్రభుత్వం... వైసీపీ చేపట్టే ర్యాలీలకు, ధర్నాలకు, నిరసనలకు ఎలా అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఘటనలో వాస్తవాలు బయటపెట్టాలని ఎస్పీ రిశాంత్ రెడ్డిపై పాత్రపై విచారణ చేపట్టాలని అన్నారు. గతంలో జగన్ ఓదార్పు యాత్ర, పాదయాత్రలకు టీడీపీ అనుమతించి భద్రత కల్పించడం జరిగిందని, కానీ నేడు ప్రతిపక్ష నేతలకు ప్రభుత్వం కనీస భద్రత కల్పించకపోవడం బాధాకరమన్నారు. పుంగనూరు ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలని పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు.

## టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ

- మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య
- జగ్గయ్యపేట పట్టణం 7వార్డు ఆర్టీసీ కాలనీలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**జగ్గయ్యపేట (చైతన్యరథం) :** పట్టణంలో 7 వ వార్డులో మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య ప్రతి ఇంటికి వెళ్లి రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. చంద్రబాబు భవిష్యత్తు గ్యారెంటీలోని మహిళా సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా వివరించి ప్రజలకు తెలియ జేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు వీధిలైట్లు సరిగా వెలగడం లేదని. డ్రైనేజీ సౌకర్యం లేదని, కొన్ని వీధులలో సిమెంట్ రోడ్లు వేయలేదని, మున్సిపాలిటీ నీళ్లు రాకపోయినా వేలల్లో బిల్లులు వసూలు చేస్తున్నారని, మంచినీరు సరఫరా జరిగేలా చూడాలని పలు సమస్యలను తాతయ్య దృష్టికి తీసుకు వచ్చారు. తాతయ్య మాట్లాడుతూ.. టీడీపీ అధికారంలోకి రాగానే సమస్యలు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మేక వెంకటేశ్వరరావు, వార్డు ఇంచార్జ్ యామర్తి బోస్ యాదవ్, గద్దం రాంబాబు యాదవ్, వేదులాపురి సైదా, గునుగు భాస్కరరావు, చిట్టూరి రమేష్, మొల కృష్ణారావు, రాటకొండ విజ్వేశ్వరరావు, పిచ్చయ్య బాబు, కొత్త నాగరాజు, ఇంటూరి నాగేశ్వరరావు, మొగిలి శ్రీనివాసరావు, గొట్టే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపట్నం గ్రామంలో పలువురిని పరామర్శించిన జ్యోతుల నెహ్రూ



**కిర్లంపూడి( చైతన్యరథం) :** భూపాలపట్నం గ్రామ టీడీపీ అధ్యక్షులు గొంతున బాబ్జి తండ్రి పుల్లయ్య ఇటీవల మరణించ డంతో వారి కుటుంబాన్ని అదే గ్రామానికి చెందిన అత్తి దుర్గ తండ్రి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామ ర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి గొంతెన పుల్లయ్య, అత్తి భద్రం చిత్రపటాలకు పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండలం మాజీ జడ్పిటిసి సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరం రెడ్డి రామలింగేశ్వరరావు (కాశి బాబు) కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు కంచుమర్తి రాఘువ, కిర్లంపూడి మండల ప్రధాన కార్యదర్శి గొడే బాల, ఎస్ తిమ్మాపురం బాబి తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర విజయవంతం చేయాలని నియోజకవర్గ సమావేశం



**గుంటూరు (చైతన్యరథం) :** ఈనెల 12వ తేదీన యువగళం పాదయాత్ర గుంటూరు పార్లమెంట్‌లోకి ప్రవేశించనున్న సందర్భంగా పాదయాత్ర కార్యాచరణ, విజయవంతం చేయ డంపై గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తాడికొండ నియోజకవర్గ ఇంచార్జి తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన గుంటూరు పార్లమెంటరీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ పరిధిలో ఉన్న నియోజకవర్గ ఇంచార్జిలు, పార్లమెంటరీ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రాన్ని రాక్షస పాలన నుండి

# విముక్తి చెయ్యగల శక్తి మహిళలకు మాత్రమే ఉంది

- రాష్ట ప్రజల బ్రతుకులు చిందరవందర అయిపోయాయి
- అన్ని వర్గాల ప్రజలు నాశనమైపోయారు
- రానున్న రోజుల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలి
- మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు



**రాజోలు (చైతన్యరథం) :** రాష్ట్రాన్ని రాక్షస పాలన నుండి విముక్తి చేయ్యగల శక్తి మహిళలకు మాత్రమే ఉందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యా రావు అన్నారు. నియోజకవర్గ మహిళల అధ్వర్యం లో రాజోలు పట్టణంలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యా రావు, నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మో హనరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షు రాలు పెచ్చెట్టి విజయలక్ష్మి పాల్గొని ఇంటి ఇంటికి తిరుగుతూ మహాశక్తి కార్యక్రమ కరపత్రాలను పంపిణీ చేశారు. రాజోలు గ్రామ ఉప సర్పంచ్ పామర్తి రమణ ఇంటి వద్ద నుండి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమం లో భాగంగా అన్న ఎన్టీఆర్, జాతిపిత మహాత్మా గాంధీ, వంగవీటి మోహన్ రంగా విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రజల బ్రతుకులు చిందరవందర అయిపోయాయని, ఆర్థికంగా తీవ్రంగా నష్టపో యారని, ప్రభుత్వ అధీనంలో జరిగే కాంట్రాక్టు పనులు లేక అన్నీ వర్గాల ప్రజలు సర్వనాశనం అయిపోయారని, కూలి పని చేసుకునే శ్రామికుడు నుండి పై స్థాయి వ్యాపారస్తుల వరకు అగమ్యగోచరంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర జనాభాలో సగం మంది ఉన్న మహిళలు రాష్ట్ర ప్రగతి కోసం, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ఈ దుర్మార్గపు వైస్సార్సీపీ ప్రభుత్వ విధానాలను ప్రజలకు తెలియజేసి రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి గా చేసుకోవాలని గొల్లపల్లి అన్నారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి మాట్లాడుతూ మహాశక్తి కార్యక్రమానికి మహిళల నుండి విశేష స్పందన లభిస్తుందని, చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి గా మరల గెలిస్తామని ప్రతీ మహిళ స్పందిస్తుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం కోసం ప్రజలందరూ ఎదురు చూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బేతినీడి శ్రీనివాస్, కట్టా వెంకటరమణ, మంగెన భూదేవి, కాండ్రేగుల భవానీ లావణ్య, మటపర్తి లక్ష్మి, చింతపల్లి నాగలక్ష్మి, అరుమిల్లి నాగలక్ష్మి, కేతా వెంకట లక్ష్మి, అరుమిల్లి సత్యవతి, తాడి నాగ దుర్గ, సర్పంచ్ లు చెల్లుబోయిన హెలీనా, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో

# టీడీపీలో చేరిన 20 కుటుంబాలు



- చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి అని గ్రహించి పార్టీలోకి చేరుతున్న గ్రామస్థులు
- అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఇంటూరి

**కందుకూరు (చైతన్యరథం) :** తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో, కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రోజురోజుకు బలం పుంజుకుని విజయం దిశగా దూసుకుపోతోంది. నాగేశ్వర రావు కార్యకర్తలకు ఇస్తున్న ప్రోత్సాహం, మనోధైర్యంతోపాటు రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులను గమనిస్తున్న అధికార పార్టీకి చెందిన అనేకమంది తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారు. తాజాగా గుడ్లూరు మండలం, చినలాటరిపి పంచాయతీలోని జానకం పేట గ్రామంలో వైసీపీకి చెందిన 20 కుటుంబాల వారు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇంటూరి నాగేశ్వరరావు వారందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనను సొంత పార్టీ కార్యకర్తలు నాయకులే చీదరించుకుంటున్నారని ఆయన అన్నారు. టీడీపీతో నారా చంద్రబాబు నాయుడుతో రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్న వాస్త వాన్ని గ్రహించి పార్టీలో చేరేందుకు వస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరు నియోజక వర్గంలో టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఇదివరకే పార్టీ లో ఉన్న నాయకులతో కలిసిమెలిసి పనిచే యాలని, కొత్తగా పార్టీలో చేరిన వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని నాగేశ్వరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్యాల యానా దయ్య, పార్టీ నాయకులు తిరుపతి వెంకయ్య, కాపు లూరి ప్రసాద్, చల్లా వీరరాఘవులు, చిట్యాల వెంకట కృష్ణ, మూలే రామ్మూర్తి రెడ్డి, దిరిశాల మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ కొప్పోలు శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ చల్లా ఓబయ్య, ఉమ్మనేని సుబ్బారావు, చిత్తారి మల్లికార్జున, నియోజకవర్గ టీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కృష్ణ, గుత్తా మాలకొండయ్య, జాజుల కొండయ్య, ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- బడేటి చంటి ఆధ్వర్యంలో నియోజకవర్గ సమీక్షా సమావేశం



**ఏలూరు (చైతన్యరథం):** ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయా లని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బడేటి రాధాకృష్ణయ్య శ్రేణులకు సూచించారు. బుధవారం స్థానిక పవర్‌పేటలో నిర్వహిం చిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. మహాశక్తి, యువగళం నిధి, అన్నదాత, బీసీ రక్షణ చట్టం, ఇంటింటికి తాగునీరు, పూర్ టు రిచ్ పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండ గట్టాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి భవిష్యత్తులో సరైన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధినేతపై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ తిరుపతిలో నిరసన

- రాళ్లదాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సుగుణమ్మ డిమాండ్

**తిరుపతి (చైతన్యరథం):** టీడీపీ అధినేత నారా చంద్రబాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం దుర్మార్గమని తిరుపతిలో టీడీపీ నేతలు అందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద నల్ల జెండాలతో నిరసన తెలియజేస్తూ ఎఫ్ ఐ ఆర్ కాపీలను దహనం చేశారు. ప్రతిపక్ష నేత సభపై రాళ్లదాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయకుండా... చంద్రబాబుపై దాడికి పాల్పడటం దుర్మార్గమ న్నారు. పుంగనూరులో జరిగిన దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. చంద్రబాబుపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని సుగుణమ్మ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర జిల్లా కార్పొరేటర్ నగర మహిళా, విద్యార్థి, యువత పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కేరళ పేరును మార్చండి..

- కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం..
- పేరు ఎందుకు మార్చాలో చెప్పిన సీఎం



కేరళ: కేరళ పేరును 'కేరళం' గా మార్చాలనే తీర్మానాన్ని ఆ రాష్ట్ర అసెంబ్లీ బుధవారం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని ముఖ్యమంత్రి పినరయి విజయన్ సభలో ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానానికి సభలోని అన్ని పక్షాల నాయకులు ఏకగ్రీవంగా, ఎలాంటి సవరణలు లేకుండా ఆమోదం తెలిపారు. దీంతో రాష్ట్రం అధికారిక పేరును అన్ని భాషల్లో 'కేరళం'గా మార్చాలని సీఎం కేంద్రాన్ని కోరారు.

ఈ తీర్మానాన్ని సభలో ప్రవేశపెడుతూ.. రాష్ట్రం పేరును మార్చాలని ఎందుకు కోరుతున్నామో సీఎం వివరించారు. 'మలయాళంలో రాష్ట్రం పేరును 'కేరళం' అని పిలిచేవారు. కానీ, ఇతర భాషల్లో మాత్రం కేరళ అని పిలుస్తున్నారు. స్వాతంత్ర్య పోరాటం కాలం నుంచి మలయాళం మాట్లాడే వర్గాల కోసం ఐక్య కేరళను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ బలంగా ఉంది. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ లో మన రాష్ట్రం పేరును కేరళ అని రాసి ఉంది.

అందువల్ల రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం దీన్ని 'కేరళం'గా సవరించి, రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో పేర్కొన్న అన్ని భాషల్లో 'కేరళం'గా పేరు మార్చడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాం' అని పినరయి విజయన్ వివరించారు.

## కాంగ్రెస్ పార్టీ తీరువల్లే శరద్ పవార్ ప్రధాని కాలేకపోయారు : ప్రధాని మోదీ

- ఇకపైనా పవార్ ప్రధాని అయ్యే అవకాశం లేదన్న మోదీ
- ఎన్డీయే కూటమి ఎంపీలతో జరిగిన సమావేశంలో ప్రధాని వ్యాఖ్యలు
- ప్రతిపక్షాలలో ప్రతిభావంతులను కాంగ్రెస్ అణచివేస్తోందని ఆరోపణ





ఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ స్వార్థ రాజకీయాల వల్ల ప్రతిపక్షాలలోని ప్రతిభావంతులైన నేతలు కూడా తగిన స్థానం పొందడంలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) చీఫ్ శరద్ పవార్ ప్రధాని కాకపోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. ఈమేరకు మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన ఎన్డీయే కూటమి ఎంపీల సమావేశంలో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై మోదీ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ కు తన స్వార్థ రాజకీయాలే తప్ప ఇతరులు, దేశ ప్రయోజనాలపై పట్టింపులేదని మండిపడ్డారు.

కాంగ్రెస్ రాజకీయాలతో ప్రణబ్ ముఖర్జీ, శరద్ పవార్ వంటి నేతలు ప్రధాని పీఠంపై కూర్చోలేకపోయారని మోదీ విమర్శించారు. ఇకపైనా పవార్ ప్రధాని అయ్యే అవకాశం లేదని తేల్చిచెప్పారు. వారంతా సమర్థులేనని, ప్రధాని పదవికి అర్హులేనన్న విషయం అందరికీ తెలుసని చెప్పారు. ఎన్డీయే కూటమిలో మాత్రం అలాంటి స్వార్థ రాజకీయాలకు చోటులేదని మోదీ ఈ సమావేశంలో స్పష్టం చేశారు. కూటమిలో మిత్రపక్షాలు, వారి ప్రయోజనాలు కూడా తమకు ముఖ్యమేనని తెలిపారు. దేశ ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామని మోదీ వివరించారు.

## మాక్ డ్రిల్‌లో గన్ ఎక్కుపెట్టిన 'ఉగ్రవాది'..

- చెంప చెళ్లుమనిపించిన వ్యక్తి





ముంబై : ప్రముఖ ఆలయంలో పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఉగ్రవాది మాదిరిగా ఉన్న పోలీస్ ఒక వ్యక్తి తలకు గన్ ఎక్కుపెట్టాడు. ఇది చూసి కొందరు వ్యక్తులు, పిల్లలు భయాందోళన చెందారు. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి నేరుగా 'ఉగ్రవాది' వద్దకు వెళ్లాడు. ఆ వేషంలో ఉన్న పోలీస్ చెంప చెళ్లుమనిపించాడు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని ధూలే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. దేవ్‌పూర్ ప్రాంతంలోని స్వామినారాయణ ఆలయంలో పోలీసులు మంగళవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. కొందరు పోలీసులు ఉగ్రవాదుల మాదిరిగా భక్తులను భయభ్రాంతులకు గురి చేసేందుకు ప్రయత్నించారు. బంధీలుగా చేసుకున్న కొందరిపై తుపాకులు ఎక్కుపెట్టారు. ఇది చూసి గుడి ఆవరణలోని భక్తులు భయాందోళన చెందారు. కొందరు పిల్లలు ఏడ్చారు.

కాగా, తన కుమార్తె భయంతో ఏడ్వటంతో ఒక వ్యక్తి రగిలిపోయాడు. ఒక భక్తుడి తలపై గన్ ఎక్కుపెట్టిన ఉగ్రవాదిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. అరుస్తూ ధైర్యంగా అతడి వద్దకు వెళ్లాడు. ఉగ్రవాది చేతిని మెలితిప్పడంతోపాటు అతడి చెంప చెళ్లుమనిపించాడు. ఇంతలో పోలీసులు అతడి వద్దకు వచ్చారు. అది మాక్ డ్రిల్ అని అతడికి నచ్చజెప్పారు. ఆ వ్యక్తిని అక్కడి నుంచి దూరంగా తీసుకెళ్లారు. ఉగ్రవాదిగా భావించి పోలీస్ చెంపపై కొట్టిన వ్యక్తిని 35 ఏండ్ల ప్రశాంత్ కులకర్ణిగా గుర్తించారు. మరోవైపు ఆ సమయంలో అక్కడున్న కొందరు తమ మొబైల్ ఫోన్లలో దీనిని రికార్డ్ చేశారు. ఈ వీడియో క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో కొందరు నెటిజన్లు ఫన్నీగా కామెంట్లు చేశారు.

## షాపులు మూయించడంపై ఘర్షణ..

- ఒక వ్యక్తిపై కాల్పులు



చండీగఢ్ : మణిపూర్‌లో హింసను నిరసిస్తూ పంజాబ్‌లోని దళిత, క్రైస్తవ సంఘాలు బుధవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. చాలా ప్రాంతాల్లో బంద్‌పై ఒక మాదిరి స్పందన కనిపించింది. ఈ క్రమంలో కోట్ ఇస్సే ఖాన్‌లో షాపులను బలవంతంగా మూయించేందుకు నిరసనకారులు ప్రయత్నించారు. ఈ సందర్భంగా మొబైల్ షాపు యజమాని గోరా, నిరసకారుడు బల్వంత్ సింగ్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. షాపులను మూయించడంపై ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో షాపు యజమాని ఒక వ్యక్తిపై గన్‌తో కాల్పులు జరిపాడు. దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. పంజాబ్‌లోని మోగా జిల్లాలో కాల్పుల సంఘటన జరగడం కలకలం రేపింది. దీంతో ఆగ్రహించిన గోరా తన వద్ద ఉన్న లైసెన్స్ గన్‌తో బల్వంత్ సింగ్‌పై కాల్పులు జరిపాడు. ఒక బుల్లెట్ అతడి ఛాతిలోకి దూసుకెళ్లింది. తీవ్రంగా గాయపడిన బల్వంత్ సింగ్‌ను మోగాలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే అతడి పరిస్థితి విషమంగా ఉండటంతో లుధియానాలోని మెడికల్ కాలేజీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. మరోవైపు కాల్పుల సంఘటనతో కోట్ ఇస్సే ఖాన్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మెయిన్ రోడ్‌ను బ్లాక్ చేశారు. కాగా, బల్వంత్ సింగ్‌పై కాల్పులు జరిపిన గోరాపై పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం వెతుకుతున్నారు.

## రాహుల్ గాంధీలో కొత్త జోష్..

- ఉత్సాహంగా పార్లమెంటుకు ..
- కర్ణాటక ఎన్నికల ఫలితాల కాంగ్రెస్ నేతల్లో గణనీయమైన మార్పు
- మోదీకి ధీటైన క్యాండిడేట్ రాహులే.. అంటున్న శ్రేణులు



ఢిల్లీ : వరుసగా సంభవిస్తున్న సానుకూల సంకేతాలు, ఫలితాల కారణంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీలో కొత్త జోష్ కనిపిస్తోంది. కన్యాకుమారి నుంచి కశ్మీర్ దాకా నిర్వహించిన భారత్ జోడో యాత్ర తర్వాత దేశంలో రాజకీయ పరిస్థితిలో గణనీయమైన మార్పు వచ్చిందని కాంగ్రెస్ పార్టీ బలంగా విశ్వసిస్తోంది. జోడో యాత్ర తర్వాత జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తమకు అనుకూలంగా రావడంతో ఆ క్రెడిట్ మొత్తం రాహుల్ గాంధీకే దక్కుతుందన్నది మెజారిటీ కాంగ్రెస్ నేతల అభిప్రాయం. దేశంలో రాజకీయాలను కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు ముందు, ఆ తర్వాత అన్నట్లుగా చూడాల్సి వుంది. కర్ణాటక ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ మళ్ళీ పెద్దన్న పాత్రను పోషించేందుకు ధైర్యం చేసింది. కర్ణాటక ఎన్నికలకు ముందు నుంచి దేశంలో బీజేపీని వ్యతిరేకిస్తున్న పార్టీలను ఒక్కతాటి మీదికి తెచ్చే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఓవైపు నితీశ్, ఇంకోవైపు కే.చంద్రశేఖర్ రావు బీజేపీని వ్యతిరేకించే పార్టీలను ఒక గొడుగు కిందికి తేవాలని కర్ణాటక ఎన్నికల కంటే ముందు నుంచే ప్రయత్నిస్తున్నారు. నితీశ్ సారథ్యంలో కొనసాగిన ప్రయత్నాలలో కాంగ్రెస్ పార్టీ భాగస్వామిగా వుండగా.. కేసీఆర్ ఆధ్వర్యంలో కొనసాగిన కూటమి యత్నాల్లో కాంగ్రెస్ పార్టీ లేదు. అందుకు కారణం కేసీఆర్ తన రాష్ట్రంలో ఆయన పార్టీ టీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీతో పోరాడుతోంది. ఈ సంవత్సరాంతం లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. అప్పటి దాకా కాంగ్రెస్ పార్టీతో పోరాడడమే కేసీఆర్‌కు కావాలి. నితీశ్ ప్రతిపాదించిన కూటమిలో పెద్దన్న పాత్రను వదులుకునేందుకు, ప్రధాని అభ్యర్థిని ఏకపక్షంగా కాకుండా ఉమ్మడిగా ఎంపిక చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు కాంప్రమైజ్ అయ్యారు. కానీ కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ నేతల తీరులో గణనీయమైన మార్పు వచ్చింది. కర్ణాటక తరహాలోనే దేశంలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిందన్న విశ్వాసం ఆ పార్టీ నేతల్లో పెరిగింది. అప్పటి వరకు మోదీ చరిష్మాతో పోలిస్తే రాహుల్ గాంధీ ఎక్కడో వున్నారని అనుకున్న వారిలో చాలా మంది మోదీకి ఎంతో కొంత ధీటైన క్యాండిడేట్ రాహులేనన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో కాంగ్రెస్ పార్టీ తిరిగి రేసులోకి వచ్చింది. నితీశ్ ప్రతిపాదించిన కూటమిలో ఓ పాత్రధారిగా కాకుండా సూత్రధారి కావాలన్న దిశగా వ్యూహాన్ని మార్చుకుంది కాంగ్రెస్ పార్టీ. పాట్నాలో జరిగిన తొలి విపక్ష కూటమిలో సాదా సీదాగా పాల్గొన్న కాంగ్రెస్ నేతలు..

మలి భేటీ జరిగిన బెంగళూరుకు ఏకంగా సోనియా గాంధీని వెంటేసుకుని వచ్చారు. తమది పెద్దన్న పాత్ర అని చాటేందుకు విపక్ష కూటమి అధినేతలకు లావిష్ విందును ఏర్పాటు చేశారు. సమావేశాల రెండో రోజు కూటమి భేటీని పూర్తిగా నిర్వహించి, తామే కూటమి సారథి అని పరోక్షంగా చాటారు. విపక్ష కూటమికి తాము ప్రతిపాదించిన I.N.D.I.A పేరు పెట్టేలా చూసుకున్నారు కాంగ్రెస్ నేతలు. విపక్ష కూటమి మూడో సమావేశాన్ని ముంబైలో నిర్వహించాలని బెంగళూరులోనే నిర్ణయించారు.

తాజాగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీలలో ముంబైలో విపక్ష కూటమి మూడో భేటీ నిర్వహించాలని తేదీలను కూడా ఖరారు చేశారు.

## స్వీడన్‌లో భారీ వర్షం కారణంగా పట్టాలు తప్పిన రైలు..!



స్వీడన్: తూర్పు స్వీడన్‌లో కొనసాగుతున్న భారీ వర్షం కారణంగా నదీతీరం, కొండ ప్రాంతాల నివాసితులు సురక్షితంగా ఉండాలని సూచించారు. దేశంలో గత 50 ఏళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ వర్షపాతం నమోదవుతున్నట్లు ఖగోళ శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ పరిస్థితిలో తూర్పు స్వీడన్‌లోని హుడిక్స్‌వాల్ పట్టణానికి సమీపంలో 100 మందికి పైగా ప్రయాణికులతో వెళ్తున్న రైలు పట్టాలు తప్పింది. భారీ వర్షాలకు మట్టి కోతకు గురై ట్రాక్ కొట్టుకుపోయింది. ట్రాక్ దెబ్బతినడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. అదే విధంగా పొరుగు దేశం నార్వేలో కూడా భారీ వర్షాల కారణంగా చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. షిప్పింగ్, విమాన రవాణా కూడా తీవ్రంగా ప్రభావితమైంది. నార్వే ప్రధాన మంత్రి జోనాస్ గహర్ స్టోరే మాట్లాడుతూ, విపరీతమైన వాతావరణ సంఘటనలు మరింత తరచుగా జరుగుతాయని భావిస్తున్నట్లు చెప్పారు. నార్వేలో 25 ఏళ్లలో ఎన్నడూ లేనంత భారీ వర్షపాతం నమోదైంది, అల్పపీడనం కారణంగా రెండు దేశాలు వర్షాలు కురుస్తున్నాయి అని ఆయన చెప్పారు. ఎక్కువగా ప్రభావితమైన వారు నదులు, ఏటవాలులకు దూరంగా ఉండాలని, ఖచ్చితంగా అవసరమైనప్పుడు మాత్రమే ప్రయాణించాలని అధికారులు హెచ్చరించారు. రానున్న రోజుల్లో కుండపోత వర్షం కురిసే అవకాశం ఉన్నందున పెద్దఎత్తున ఆస్తినష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు.

## రెండు ఉక్రెయిన్ డ్రోన్‌లను కూల్చివేసిన రష్యా



రష్యా తన పొరుగు దేశమైన ఉక్రెయిన్‌పై ఫిబ్రవరి 2022లో తన మిలిటరీతో దాడి చేసింది. ప్రత్యేక సైనిక చర్య పేరుతో రష్యా చేస్తున్న ఈ దురాక్రమణకు ప్రతిగా అమెరికాతో సహా పలు పాశ్చాత్య దేశాల ఆర్థిక, సైనిక సాయంతో రష్యాను ఉక్రెయిన్ తీవ్రంగా ప్రతిఘటిస్తూ వస్తోంది. ఈ రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రస్తుతం 530 రోజుల పాటు కొనసాగుతోంది. రెండు వైపులా ఇళ్లు, భవనాలు దెబ్బతిన్నాయి, అనేక మంది అమాయక పౌరులు మరణించారు. రెండు దేశాలు ఇటీవలి నెలల్లో దాడుల్లో డ్రోన్‌లుగా పిలువబడే మానవరహిత వైమానిక వాహనాలను ఎక్కువగా ఉపయోగించాయి. ఈ సందర్భంలో, ఉక్రెయిన్ రష్యా రాజధాని మాస్కో వైపు రెండు డ్రోన్‌లను ప్రయోగించింది. రష్యా వైమానిక దళం వారిపై దాడి చేసి ధ్వంసం చేసింది. మాస్కోలోని దక్షిణ శివారులోని డొమోడెడోవో ప్రాంతంపై ప్రయోగించిన డ్రోన్‌ను రష్యా అడ్డుకుని కూల్చివేసింది. రాజధాని పశ్చిమాన మిన్స్క్ హైవేపై రష్యా మరో డ్రోన్‌ను అడ్డగించి కూల్చివేసింది. కూలిన డ్రోన్‌ల భాగాల నుండి గాయాలు లేదా మరణాల గురించి ఎటువంటి నివేదికలు లేవు.

## కొత్త కరోనా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది

ప్రపంచ వ్యాప్తంగా కరోనా వైరస్ కేసుల సంఖ్య క్రమంగా క్షీణిస్తున్న నేపథ్యంలో ఇప్పుడు కొత్త జాతి, ఈజీ.5, యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్‌లో వ్యాపిస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదించింది. ఈ విషయంలో, ప్రపంచ ఆరోగ్య సంస్థ అధిపతి టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ మాట్లాడుతూ, యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్‌లో కొత్త కరోనా స్ట్రెయిన్, ఈజీ.5 వ్యాప్తి చెందుతోందన్నారు. ఈ కొత్త జాతి ప్రమాదకరమైనది, అకస్మాత్తుగా అంటువ్యాధులు, మరణాల వ్యాప్తిని పెంచే అవకాశం పరిశోధించబడుతోంది. దీనికి సంబంధించి నేడు నివేదిక సమర్పించనున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో, ప్రపంచ దేశాలు తక్షణమే కరోనా వైరస్ ఇన్‌ఫెక్షన్ల సంఖ్య, జన్యు విశ్లేషణ వివరాలను ప్రపంచ ఆరోగ్య సంస్థకు పంపాలి. ముఖ్యంగా ప్రాణనష్టం జరిగితే దానికి సంబంధించిన వివరాలు, వైరస్ వల్ల కలిగే నష్టాలకు సంబంధించిన వివరాలను తెలియజేయాలి. అంతే కాదు టీకాలు వేసే కార్యక్రమాన్ని నిరంతరం అమలు చేయాలని అన్నారు.

# తూర్పు ఫ్రాన్స్ వికలాంగుల గృహంలో అగ్ని ప్రమాదం

**- 11 మంది మృతి**



ఫ్రాన్స్: తూర్పు ఫ్రాన్స్‌లోని వికలాంగుల గృహంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 10 మంది వృద్ధులు, మరో వ్యక్తి వికలాంగులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని చెప్పారు. ఫ్రాన్స్‌లోని వింట్‌జెన్‌హీమ్ పట్టణంలో బుధవారం ఉదయం సమయంలో వికలాంగుల వ్యక్తిగత గృహంలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు నాలుగు ఫైర్ ఇంజన్లు, 76 మంది సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదంలో గాయపడిన 17 మందిని రెస్క్యూ టీం ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. వికలాంగుల బృందం తూర్పు ఫ్రాన్స్‌లోని నాన్సీ పట్టణంలో ఉంది. వారు వింట్‌జెన్‌హీమ్‌లోని వికలాంగుల హాస్టల్‌కు సెలవు కోసం వచ్చారు. మృతుల్లో వికలాంగులైన వృద్ధులు కూడా ఉన్నారు. అగ్నిమాపక సిబ్బంది పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. బాధితులను ఆస్పత్రికి తరలించేందుకు ఘటనా స్థలంలో నాలుగు అంబులెన్స్‌లు, 40 మంది సభ్యులతో కూడిన పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశాం. ఈ ఘటనపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ స్పందిస్తూ.. 'ప్రమాదంలో మరణించిన వారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. విపత్కర పరిస్థితుల్లో రక్షించిన మా భద్రతా బలగాలకు ధన్యవాదాలు. మరోవైపు ప్రమాదం గురించి తెలుసుకున్న ఫ్రాన్స్ ప్రధాని ఎలిసబెత్ బోర్నీ.. ఈ ఘటన బాధాకరమన్నారు.

# ఇటలీలో నౌక ప్రమాదం..

**- 41 మంది వలసదారులు మృతి...**



రోమ్ : సెంట్రల్ మెడిటరేనియన్‌లో జరిగిన ఓడ ప్రమాదంలో 41 మంది వలసదారులు మరణించారు. ఓడ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద సమయంలో ముగ్గురు పిల్లలతో సహా 45 మంది పడవలో ఉన్నారని రెస్క్యూ సిబ్బంది చెప్పారు. వలసదారుల సంక్షోభానికి మారిన ట్యునీషియాలోని స్ఫాక్స్ నుండి గురువారం ఉదయం పడవ బయలుదేరిందని, ఆ తరువాత కొన్ని గంటలకే పడవబోల్తా పడి మునిగిపోయిందని బయటపడిన వలసదారులు చెప్పారు. బయటపడిన వారిలో.. ఐవరీ కోస్ట్, గినియాకు చెందిన ముగ్గురు పురుషులు, ఒక మహిళ ఉన్నారు. వారిని కార్గో షిప్ ద్వారా రక్షించి, అపై ఇటాలియన్ కోస్ట్ గార్డ్ నౌకలోకి తరలించామని చెప్పారు. దీనికి సంబంధించి కోస్ట్ గార్డ్‌ను వివరణ కోరగా వెంటనే స్పందించలేదన్నారు. కోస్ట్ గార్డు ఆదివారం నివేదించిన రెండు ఓడ ప్రమాదాలతో సంబంధం ఉందా అనేది అస్పష్టంగా ఉంది, కోస్ట్ గార్డ్ ఇచ్చిన సమాచారంలో సుమారు 30 మంది తప్పిపోయినట్లు చెప్పారు.

మునిగిపోయిన పడవలలో ఒకటి గురువారం స్ఫాక్స్ నుండి బయలుదేరిందని సమాచారం. కాగా, కోస్ట్ గార్డ్ కూడా 57 మంది ప్రాణాలు మృతి చెందారని.. రెండు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. మరోవైపు ట్యునీషియా అధికారులు సోమవారం నాడు స్ఫాక్స్ సమీపంలో ఓడ ప్రమాదం నుండి 11 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారని, 44 మంది వలసదారులు ఇంకా ప్రాణాలతో ఉన్నారని తెలిపారు.

# చైనాలో భారీ వర్షాల కారణంగా 33 మంది మృతి

**- 18 మంది గల్లంతు -**



బీజింగ్: చైనాలో రికార్డు స్థాయిలో కురుస్తున్న వర్షాల కారణంగా రాజధాని బీజింగ్ బాగా దెబ్బతిన్నది, మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి, నగరం యొక్క శివారు ప్రాంతాలు, పరిసర ప్రాంతాలు జలమయమయ్యాయి. బీజింగ్‌లో ఇటీవలి చెడు వాతావరణంలో 33 మంది మరణించారని, ప్రధానంగా వరదలు, భవనాలు కూలిపోవడం వల్ల గత మంగళవారం అధికారులు ఇచ్చిన సంఖ్య కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ అని అధికారులు బుధవారం తెలిపారు. "విధి నిర్వహణలో మరణించిన వారికి, దురదృష్టకర బాధితులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని అన్నారు. ఉత్తర చైనా అంతటా వరదల్లో స్కోర్‌లు చనిపోయాయి, గత నెలలో 147 మరణాలు లేదా అదృశ్యాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించాయని బీజింగ్ శుక్రవారం పేర్కొంది. వాటిలో 142 వరదలు లేదా భౌగోళిక విపత్తుల వల్ల సంభవించాయని చైనా అత్యవసర నిర్వహణ మంత్రిత్వ శాఖ తెలిపింది. పొరుగున ఉన్న బీజింగ్‌లోని హెబీ ప్రావిన్స్‌లో 15 మంది మరణించారని, 22 మంది తప్పిపోయినట్లు నివేదించబడింది. ఈశాన్య జిలిన్‌లో, 14 మంది మరణించారు. ఒక వ్యక్తి ఆదివారం తప్పిపోయినట్లు నివేదించబడింది. హీలాంగ్ జియాంగ్‌లో ఉత్తరాన, రాష్ట్ర మీడియా డజన్ల కొద్దీ నదులలో నీటి మట్టాలు ఇటీవలి రోజుల్లో "హెచ్చరిక గుర్తుల" కంటే పెరిగినట్లు నివేదించింది. "ఇటీవలి వరదలను గుర్తుచేసుకున్నప్పుడు నేను ఇప్పటికీ భయపడుతున్నాను" అని ప్రావిన్స్‌లోని జియాంగ్‌జీ గ్రామానికి చెందిన పోలీసు అధికారి జెంగ్ జియోకాంగ్ తెలిపారు. "నిరంతర కురుస్తున్న వర్షాలు, పెరుగుతున్న నదీజలాల నేపథ్యంలో, మేము గ్రామస్తులను సకాలంలో ఖాళీ చేయలేకపోయినట్లయితే, పరిణామాలు వినాశకరమైనవిగా ఉండేవి" అని జెంగ్ చెప్పారు. ఇటీవలి వారాల్లో ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన వాతావరణ సంఘటనలు, సుదీర్ఘమైన హీట్‌వేవ్‌ల వల్ల మిలియన్ల మంది ప్రజలు దెబ్బతిన్నారు, వాతావరణ మార్పుల వల్ల శాస్త్రవేత్తలు చెప్పే సంఘటనలు తీవ్రమవుతున్నాయి.

# అమెరికాను కుదిపేస్తున్నా తుఫాన్

న్యూయార్క్: అమెరికాను పెను తుపానులు కుదిపేస్తు న్నాయి. తూర్పు అమెరికాలో పరిస్థితి ఎమర్జెన్సీ వాతావరణని తలపిస్తోంది. భీకర గాలులు, ఉరుములతో కూడిన వర్షం, వడగళ్లు విరుచుకుపడ్డాయి. టెనసీ నుంచి న్యూయార్క్ వరకు 10 రాష్ట్రాల్లో కల్లోల వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయి. దాదాపు మూడు కోట్ల మంది టోర్నడోల ముప్పు ఎదుర్కొన్నారని 'జాతీయ వాతావరణ సేవల విభాగం' తెలిపింది. వాషింగ్టన్ డీసీలో ప్రభుత్వ కార్యాల యాలతో పాటు ఇతర సేవలను ముందుగానే మూసేశారు. న్యూయార్క్ వాషింగ్టన్, ఫిలడెల్ఫియా, అట్లాంటా, బాల్టిమోర్‌లలోని విమానాశ్రయాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ఫ్లైట్ ట్రాకింగ్ సైట్ 'ఫ్లైట్‌అవేర్' ప్రకారం.. వేలాది విమానాలు రద్దుకాగా.. మరికొన్ని ఆలస్యంగానడుస్తున్నాయి. మేరీల్యాండ్, అలబామా, జార్జియా, ఉత్తర, దక్షిణ కరోలినాలు, న్యూజెర్సీ, పెన్సిల్వేనియా, వర్జీనియా తదితర ప్రాంతాల్లో 11 లక్షల ఇళ్లు, దుకాణాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు సమాచారం. అటు.. ఐరోపాను సైతం భారీ, అతిభారీవర్షాలు వణికిస్తున్నాయి. కోపెన్‌హాగెన్, సియోల్: ఉత్తర ఐరోపాలో హాన్స్ తుపాను కారణంగా పలువురు ఇద్దరు వ్యక్తులు మరణించారు. దీంతో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలెవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని నార్వే అధికారులు హెచ్చరించారు. నార్వే, డెన్మార్క్, స్వీడన్, లిథువేనియా, ఫిన్లాండ్, ఎస్తోనియా, లాత్వియా దేశాల్లో తీవ్ర గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు...కొరియా ద్వీపకల్పం దిశగా ఉష్ణమండల తుపాను ఖానున్ దూసుకొస్తున్న నేపథ్యంలో దక్షిణ కొరియా నష్టనివారణ చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలో 156 దేశాల నుంచి తీరప్రాంత పట్నం బువాన్‌కు వచ్చిన 37 వేల మంది యువ వాలంటీర్లను సియోల్‌కు తరలించింది. వందలాది విమాన సర్వీసులు రద్దయ్యాయి. మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి.


జ-మో-రె బర్రెల స్విమ్మింగ్ పూల్ పథకం
అశ్వారావు పేట నుండి
భద్రాచలం వెళ్ళే
ప్రధాన రహదారి దుస్థితి ఇది
తెచ్చిన అప్పులన్నీ
ఏ బకాసురుడు
తినేస్తున్నాడో మరి?